- ✓ ఉపాధిహామీ పథకం కింద చెల్లించే వేతనాలను కేంద్ర ప్రభుత్వం సవరించింది. రాష్ట్రాలవారీగా 4 నుంచి 10 శాతం మేర ఇవి పెరిగాయి. సవరించిన లెక్కల ప్రకారం.. నైపుణ్యం లేని కార్మికులకు ఈ పథకం కింద చెల్లించే రోజువారీ వేతనం హరియాణాలో అత్యధికంగా రూ.374గా ఉంది. అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్ లలో అత్యల్పంగా రూ.234 ఉన్నట్లు నోటిఫికేషను పేర్కొంది. లోక్‌సభ ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఈసీ నుంచి అనుమతి వచ్చాక.. ఈ వేతనాల సవరణను కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ మార్చి 27న నోటిఫై చేసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉపాధిహామీ రోజువారీ వేతనం రూ.28 మేర పెరిగి రూ.300 కానుంది. తమిళనాడులో రూ.319 మేర ఇవ్వనున్నారు.

## రాష్ట్రపతిపై రిట్ పిటిషన్ దాఖలు చేసిన కేరళ ప్రభుత్వం

- ✓ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముపై కేరళ ప్రభుత్వం రిట్ పిటిషన్ దాఖలు చేసింది. శాసనసభ ఆమోదించిన 4 బిల్లులను ముర్ము ఆమోదించకుండా నిలుపుదల చేయడాన్ని అందులో సవాల్ చేసింది. అధికరణ 32 ప్రకారం వేసిన ఈ పిటిషన్‌లో రాష్ట్ర గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ చర్యలనూ తప్పుపట్టింది. బిల్లుల్లోని అంశాలు కేంద్ర–రాష్ట్ర సంబంధాలతో ముడిపడి లేకపోయినా వాటిని రాష్ట్రపతికి గవర్నర్ పంపడాన్ని ప్రశ్నించింది. రాష్ట్రపతి, గవర్నర్ చర్యలను రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటించాలని కోరింది. కేంద్రాన్ని, రాష్ట్రపతి కార్యదర్శిని, గవర్నర్‌ను, ఆయన అదనపు కార్యదర్శిని ప్రతివాదులుగా చేర్చింది. రాష్ట్ర విశ్వవిద్యాలయాలు, సహకార సంఘాల చట్టాల సవరణకు సంబంధించిన 7 బిల్లులను శాసనసభ ఆమోదించినా గవర్నర్ చాలా నెలలుగా తన దగ్గర పెండింగులో ఉంచుకున్నారని పిటిషన్‌లో ప్రభుత్వం పేర్కొంది. బిల్లులపై నెల తరబడి గవర్నర్ నిర్ణయం తీసుకోకపోవడంతో గతంలో రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. గతేడాది నవంబరు 20న సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేయడంతో 7 బిల్లులను రాష్ట్రపతికి గవర్నర్ పంపారు. అదే నెల 29న ప్రభుత్వ పిటిషన్‌ను విచారిస్తూ బిల్లులను గవర్నర్ తన దగ్గర ఉంచుకోవడాన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టింది.

## భారత ప్రజారోగ్య సంస్థకు అంతర్జాతీయ గుర్తింపు

- ✓ ప్రజారోగ్యంపై పరిశోధనలు చేస్తున్న భారత ప్రజారోగ్య సంస్థ (పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా–పీహెచ్ఎఫ్ఐ) కు అంతర్జాతీయంగా రెండో స్థానం లభించింది. ప్రపంచంలో అనేక దేశాల్లో ప్రజారోగ్య సంస్థలున్నాయి. అమెరికాలోనే 32కు పైగా ఉన్నాయి. వీటి పనితీరుపై ఇప్పటి వరకూ ఎవరూ ర్యాంకింగ్‌లు ఇవ్వలేదు. ప్రపంచ ఆరోగ్య సంస్థకు గతంలో డైరెక్టర్ జనరల్‌గా పనిచేసిన మార్గరెట్ చాన్ నేతృత్వంలో ఇటీవల తొలిసారిగా అంతర్జాతీయ పరిశోధకులు ఈ అంశంపై అధ్యయనం చేశారు. ప్రధానంగా ప్రజారోగ్య సంస్థలు నిర్వహిస్తున్న పరిశోధనలపై వీరు దృష్టిసారించారు. ఎటువంటి పబ్లికేషన్స్ ఉన్నాయి? ఎన్ని అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి? వీటిలో అంతర్జాతీయ అవగాహన, ఒప్పందాల ప్రాధాన్యం ఎంత? తదితర అంశాల ప్రాతిపదికన ర్యాంకులు కేటాయించారు. ఇందులో 150 సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రఖ్యాత సంస్థ 'లండన్ స్కూల్ ఆఫ్ హైజీన్ అండ్ ట్రాపికల్ మెడిసిన్(యూకే)'కు మొదటి ర్యాంకు లభించగా.. 2006లో స్థాపించిన భారత్‌కు చెందిన పీహెచ్ఎఫ్ఐకు ద్వితీయ ర్యాంకు లభించింది. విశ్వవిఖ్యాత హార్వర్డ్ (నాలుగు), జాన్స్ హాప్‌కిన్స్(ఐదు) వంటి పబ్లిక్ హెల్త్‌ను అధిగమించి పీహెచ్ఎఫ్ఐ అంతర్జాతీయంగా రెండో స్థానంలో నిలవడం విశేషం. 'ది పబ్లిక్ హెల్త్ అకాడమీ ర్యాంకింగ్' అంశంపై జరిపిన ఈ అధ్యయన పత్రం తాజాగా 'ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్'లో ప్రచురితమైంది.

## పలు ఉగ్రవాద సంస్థలపై కేంద్ర ప్రభుత్వం నిషేధం

- ✓ తీవ్రవాదం, వేర్పాటువాదాన్ని ప్రేరేపిస్తున్న పలు ఉగ్రవాద సంస్థలపై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించింది. ఉగ్రవాది మొహమ్మద్ యాసిన్ మాలిక్ నేతృత్వంలోని జమ్మూకశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్‌ను (జేకేఎల్ఎఫ్) ప్రభుత్వం మరో ఐదేళ్లపాటు నిషేధించినట్లు

హోంమంత్రి అమిత్ షా 'ఎక్స్' వేదికగా శనివారం ప్రకటించారు. జమ్మూకశ్మీర్ పీపుల్స్ ఫ్రీడమ్ లీగ్‌పై ఐదేళ్ల నిషేధం విధించారు. జేకేపీఎల్(ముక్తార్ అహ్మద్ వారూ), జేకేపీఎల్ (బషీర్ అహ్మద్ టోట), జేకేపీఎల్ (గులామ్ మొహమ్మద్ ఖాన్), జేకేపీఎల్ (అజీజ్ షేక్)లను కూడా నిషేధించినట్టు కేంద్ర హోం శాఖ పేర్కొంది.

## భారత 'నారీశక్తి'కి ఐరాస ప్రశంసలు

- ✓ గొప్ప పరివర్తనా పటిమ గల భారత 'నారీశక్తి' దేశ ప్రగతిదాయక పయనాన్ని చాటుతోందని ఐక్యరాజ్య సమితి ప్రతినిధులు ప్రశంసించింది. దేశవ్యాప్తంగా సుస్థిర వ్యవసాయం నుంచి సాంకేతికరంగాల దాకా మహిళల సారథ్యంలో విజయాలు సాధిస్తున్నారని అభినందించింది. 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' సందర్భంగా ఐరాసలో భారత శాశ్వత మిషన్ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. ఆంధ్రప్రదేశ్‌లోని అరకులోయలో గిరిజన తెగలు సాగుచేస్తున్న 'అరకు కాఫీ' ప్రస్థానంపై నిర్వాహకులు ప్రధానంగా దృష్టి సారించారు. 'సీడ్ టు కప్' పేరిట అరకు కాఫీ సాగులో మహిళల ప్రభావవంతమైన పాత్రను వివరించారు. అతివల సారథ్యంలో ప్రగతి సాధనపై భారత నిబద్ధత ప్రపంచ దేశాలకు స్ఫూర్తిదాయకమని ఐరాస జనరల్ అసెంబ్లీ 78వ సభ అధ్యక్షుడు డెన్నిస్ ఫ్రాన్సిస్ అన్నారు.

## 'సేలా' సొరంగ మార్గాన్ని ప్రారంభించిన మోదీ

- ✓ భారత్-చైనా సరిహద్దులో వ్యూహాత్మక ప్రాంతమైన తవాంగ్‌కు ఎలాంటి వాతావరణంలోనైనా సైనిక బలగాలను, సాయుధ సంపత్తిని తరలించేందుకుఉపయోగపడే 'సేలా' సొరంగ మార్గాన్ని ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్ విధానంలో ప్రారంభించి, జాతికి అంకితం చేశారు.



- ✓ సముద్ర మట్టానికి దాదాపు 13,000 అడుగుల ఎత్తున చేపట్టిన ఈ నిర్మాణం ప్రపంచంలోనే (ఆ ఎత్తులో) పొడవైన జంట మార్గాల సొరంగంగా నిలవనుంది. అస్సాంలోని తేజ్‌పూర్‌ను అరుణాచల్ ప్రదేశ్‌లోని కమెంగ్ జిల్లాతో కలిపేలా రూ.825 కోట్ల వ్యయంతో దీనిని నిర్మించారు. మంచు, కొండ చరియలు విరిగి పడటం వల్ల రాకపోకలకు అడ్డంకులు ఎదురయ్యే పరిస్థితులను ఈ మార్గంతో అధిగమించవచ్చు.
- ✓ అనేక సవాళ్లను, ప్రతికూల వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంటూ సరిహద్దు రహదారుల సంస్థ (బీఆర్వో) ఈ సొరంగాన్ని కేవలం అయిదేళ్ల వ్యవధిలో నిర్మించింది. 2019 ఫిబ్రవరి 9న మోదీ దీనికి శంకుస్థాపన చేశారు.
- ✓ నిజానికి ఇవి జంట సొరంగాలు. మొదటిది (టన్నెల్-1) 1,003 మీటర్ల పొడవుతో ఒకే మార్గంగా ఉంటుంది. రెండోది రెండు సొరంగ మార్గాలతో 1,595 మీటర్ల పొడవున ఉంటుంది. రెండింటిని కలిపే అనుసంధాన రహదారి పొడవు 1,300 మీటర్లు. రెండో సొరంగంలో ఒక మార్గాన్ని సాధారణ ట్రాఫిక్‌కు, రెండోది అత్యవసర సేవలకు కేటాయించారు.
- ✓ పర్వతాల మధ్య సేలా పాస్‌కు 400 మీటర్ల దిగువన ఈ నిర్మాణం చేపట్టారు. మైనస్ 20 డిగ్రీల సెల్సియస్ వరకు పడిపోయే ఉష్ణోగ్రతల వల్ల భారీగా మంచు కురిసే కాలంలోనూ ఈ సొరంగం ద్వారా నిరాటంకంగా రాకపోకలకు వీలుంటుంది.

**వంతెన నిర్మాణ విశేషాలు**

- ✓ సొరంగం నిర్మించడానికి 90 లక్షల 'పనిగంటలు' పట్టింది. రోజుకు సగటున 650 మంది కూలీలు అయిదేళ్లపాటు పనిచేశారు.
- ✓ 71వేల టన్నుల సిమెంటు, 5 వేల టన్నుల ఉక్కు దీనిలో వినియోగించారు. కొండలు పిండిచేయడానికి 800 టన్నుల పేలుడు పదార్థాలు వాడారు.
- ✓ తవాంగ్-దిరాంగ్ ప్రాంతాల మధ్య 12 కిలోమీటర్ల మేర దూరం తగ్గనుంది. 90 నిమిషాల ప్రయాణ సమయం ఆదా అవుతుంది. రోజుకు 3 వేల కార్లు, 2 వేల ట్రక్కులు తిరిగేందుకు సొరంగాలు సరిపోతాయి. ఎంత ఎత్తున్న సైనిక వాహనాలైనా దీనిలో వెళ్లవచ్చు.
- ✓ మెరుగైన భద్రత కోసం గాలి-వెలుతురు వచ్చే వ్యవస్థలు, అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేశారు. ప్రమాదాలు జరిగితే బయటపడేందుకు సమాంతర ఏర్పాట్లు ఉన్నాయి.
- ✓ చైనా సరిహద్దులు ఎత్తైన ప్రదేశాల్లో ఉండటంతో డ్రాగన్ బలగాలు సులభంగా మన దళాల కదలికలను కనిపెట్టగలవు. సేలా సొరంగం అందుబాటులోకి రావడంతో వారికి ఆ అవకాశం మూసుకుపోయింది.

## 'న్యాయ్ పత్ర' పేరుతో కాంగ్రెస్ మ్యానిఫెస్టో

- ✓ కాంగ్రెస్ పార్టీ సార్వత్రిక సమరం కోసం భారీ హామీలతో మ్యానిఫెస్టో విడుదల చేసింది. కేంద్ర మాజీ హోంమంత్రి పి.చిదంబరం ఛైర్మన్‌గా ఉన్న కమిటీ నేతృత్వంలో రూపొందించిన ఈ 45 పేజీల మ్యానిఫెస్టోను దిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో 'న్యాయ్ పత్ర' పేరుతో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీల సమక్షంలో విడుదల చేశారు. తాము భారత్ జోడో న్యాయ్ యాత్రలో హామీ ఇచ్చిన అయిదు న్యాయాలు, 25 గ్యారంటీలు ఇందులో ఉన్నాయని ఖర్గే అన్నారు. తమ మ్యానిఫెస్టో ప్రజావాణికి ప్రాతినిధ్యం వహిస్తోందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అధికారంలోకి వస్తే- ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు మరింత కోటా దక్కేలా వారి రిజర్వేషన్లపై ఇప్పుడున్న 50% పరిమితిని పెంచుతామని తెలిపింది. దేశవ్యాప్తంగా కులగణన



చేపడతామని, సైనిక నియామకాల కోసం ఎన్డీయే సర్కారు కొత్తగా తీసుకొచ్చిన అగ్నిపథ్ పథకాన్ని రద్దు చేస్తామని, పంటల కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)కు చట్టబద్ధత కల్పిస్తామని వాగ్దానం చేసింది. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కల్పిస్తామనీ హామీ ఇచ్చింది.

## అమల్లోకి పౌరసత్వ సవరణ చట్టం-2019

✓ వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ) మళ్లీ తెరపైకి వచ్చింది. సార్వత్రిక ఎన్నికలవేళ సీఏఏను మోదీ సర్కారు బ్రహ్మాస్త్రంలా బయటికి తీసింది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్ ల నుంచి భారత్‌కు శరణార్థులుగా వచ్చిన ముస్లిమేతరులకు మనదేశ పౌరసత్వాన్ని కల్పించడం లక్ష్యంగా నోటిఫికేషన్ జారీచేసింది. సీఏఏ చట్టం–2019లోనే పార్లమెంటు ఆమోదం పొందినా.. రాష్ట్రపతి సమ్మతి కూడా లభించినా.. విపక్షాల ఆందోళనలు, దేశవ్యాప్తంగా నిరసనల కారణంగా అమలులో జాప్యం జరిగింది. పూర్తిస్థాయి నిబంధనలపై సందిగ్ధం నెలకొనడంతో ఆ చట్టం కార్యరూపం దాల్చలేదు. సార్వత్రిక ఎన్నికలకు ముందే దీన్ని అమల్లోకి తీసుకొస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పలుమార్లు చెబుతూ వచ్చారు.

### పౌరసత్వ సవరణ చట్టం నేపథ్యం

✓ పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద తగిన పత్రాలు లేకపోయినా వారికి సత్వరం మన పౌరసత్వాన్ని ఇచ్చేందుకు ఈ నిబంధనల్ని కేంద్రం రూపొందించింది. 2014 డిసెంబరు 31 కంటే ముందు ఈ మూడు దేశాల నుంచి మన దేశానికి వచ్చిన హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలకు ఇవి వర్తిస్తాయి. ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లోనే ముగుస్తుంది. కేంద్ర నిర్ణయంపై విపక్షాలన్నీ భగ్గుమన్నాయి. కొందరి పట్ల వివక్ష చూపేలా ఉంటే దీనిని అమలుచేయబోమని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ, ఈ చట్టాన్ని తాము అమలు చేసేది లేదని కేరళ ముఖ్యమంత్రి విజయన్‌లు తెగేసిచెప్పారు.

## త్రిపురలో తెగల సమస్యల పరిష్కారానికి త్రైపాక్షిక ఒప్పందం

✓ త్రిపురలో వివిధ తెగల మధ్య ఉన్న విభేదాల పరిష్కారానికి టిప్రా మోథా, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వానికి మధ్య త్రైపాక్షిక ఒప్పందం కుదిరింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమక్షంలో ఇక్కడ ఈ కార్యక్రమం జరిగింది. తాజా ఒప్పందంపై సంతకం ద్వారా ప్రభుత్వం చరిత్రను గౌరవించిందని, గతంలో జరిగిన తప్పులను సరిదిద్దిందని, ప్రస్తుత వాస్తవాన్ని ఆమోదించిందని అమిత్ షా ఈ సందర్భంగా తెలిపారు. 'మీ హక్కుల కోసం మీరు ఎంతమాత్రం పోరాడాల్సిన అవసరం లేదు. కేంద్ర ప్రభుత్వం ఇందుకు అవసరమైన చర్యలను తీసుకుంటుంది' అని పేర్కొన్నారు. ఈ ఒప్పందం కింద స్థానిక తెగల మధ్య చరిత్ర, నేల, రాజకీయ హక్కులు, ఆర్థిక వృద్ధి, గుర్తింపు సంస్కృతి, భాషకు సంబంధించి నెలకొన్న అన్ని వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకునేందుకు అంగీకారం కుదిరింది. దీనిపై ఒక సంయుక్త కార్యాచరణ కమిటీ కూడా ఏర్పాటవుతుంది.

## మదర్సా ఎడ్యుకేషన్ యాక్ట్ రాజ్యాంగ విరుద్ధం

✓ అలహాబాద్ హైకోర్టు లక్నో బెంచ్ యుపి బోర్డ్ ఆఫ్ మదర్సా ఎడ్యుకేషన్ యాక్ట్ 2004 రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించింది. ఈ చట్టం సెక్యులరిజం సూత్రాన్ని ఉల్లంఘిస్తోందని, అలాగే రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 21, 21-ఎతో సహా పలు ఆర్టికల్స్ ను ఉల్లంఘించిందని కోర్టు పేర్కొంది. అదనంగా, ఈ చట్టం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చట్టం 1956లోని సెక్షన్ 22కి కూడా విరుద్ధమని కోర్టు గుర్తించింది.

✓ ఈ తీర్పును జస్టిస్ వివేక్ చౌదరి, జస్టిస్ సుభాష్ విద్యార్థిలతో కూడిన డివిజన్ బెంచ్ జారీ చేసింది.ఈ పిటిషన్‌ను న్యాయవాది అన్షుమాన్ సింగ్ రాథోడ్ దాఖలు చేశారు.

✓ మదర్సా (ఇస్లామిక్ సెమినరీలు)లో చేరిన విద్యార్థులకు రెగ్యులర్ పాఠశాల విద్యను అందించాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. ఈ విద్యార్థులకు రాష్ట్రంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యా బోర్డులలో వసతి కల్పించాలని తీర్పు పేర్కొంది.

## ఢిల్లీలో జరిగిన SCO స్టార్టప్ ఫోరమ్ నాల్గవ ఎడిషన్

✓ షాంఘై సహకార సంస్థ (SCO) స్టార్టప్ ఫోరమ్ యొక్క నాల్గవ ఎడిషన్ మార్చి 19, 2024న న్యూఢిల్లీలో జరిగింది. ఈ ఫోరమ్ SCO సభ్య దేశాల మధ్య స్టార్టప్‌ల మధ్య పరస్పర చర్యలను విస్తరించడం, ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణాన్ని పెంపొందించడం, ఉద్యోగ సృష్టిని ప్రోత్సహించడం మరియు యువ ప్రతిభను నూతన పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి ప్రేరేపించడం వంటి లక్ష్యాలను కలిగి ఉంది.

✓ ఈ సమావేశంలో SCO సభ్య దేశాల నుండి ప్రభుత్వ అధికారులు, దౌత్యవేత్తలు, స్టార్టప్ ప్రతినిధులు పాల్గొన్నారు. భారతదేశ స్టార్టప్ ప్రయాణం మరియు ప్రభుత్వ కార్యక్రమాలపై కీలక ప్రసంగం మరియు చర్చలు జరిగాయి. 15కి పైగా SCO స్టార్టప్‌లు తమ ఉత్పత్తులు మరియు సేవలను ప్రదర్శించాయి.

✓ సీడ్ ఫండింగ్‌పై వర్క్‌షాప్: "సీడ్ ఫండ్‌ను స్థాపించడం" అనే అంశంపై వర్క్‌షాప్ జరిగింది. ప్రారంభ దశలో ఉన్న స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడానికి వ్యూహాత్మక ప్రణాళిక మరియు నమూనాలపై అవగాహన కల్పించబడింది.

## జల్ శక్తి అభియాన్: క్యాచ్ ద రెయిన్ 2024 ప్రచార కార్యక్రమం ప్రారంభం

- జల్ శక్తి మంత్రిత్వ శాఖ "జల్ శక్తి అభియాన్: క్యాచ్ ది రెయిన్-2024" ప్రచారా కార్యక్రమం ఐదవ ఎడిషన్‌ను మార్చి 8న ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా వర్షాకాలంకు ముందు దేశవ్యాప్తంగా రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ మరియు స్థిరమైన నీటి నిర్వహణ పద్ధతులను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది.
- ఈ కార్యక్రమం ప్రధానంగా నీటి నిర్వహణ, పరిరక్షణ మరియు సుస్థిరతలో మహిళలను ప్రోత్సహించడమే కాకుండా వారు పోషించే కీలక పాత్రను గుర్తించి, ప్రశంసిస్తుంది. ఈ ప్రచార కార్యక్రమం నారీ శక్తి సే జల్ శక్తి అనే అంశం (థీమ్)పై ఈ ఏడాది నివహిస్తున్నారు. దీని ద్వారా నారీ శక్తి మరియు నీటి వనరుల స్థిరమైన నిర్వహణ అంటే జల్ శక్తి మధ్య శక్తివంతమైన సంబంధాన్ని ఏర్పరుస్తుంది.
- జల్ శక్తి అభియాన్: క్యాచ్ ది రెయిన్-2024 ప్రచారం 9 మార్చి, 2024 నుండి 30 నవంబర్, 2024 వరకు నిర్వహిస్తారు.
- ఈ కార్యక్రమం ప్రీ-మాన్‌సూన్ మరియు రుతుపవన కాలాన్ని కవర్ చేస్తూ నవంబర్ 30 వరకు కొనసాగుతుంది.
- దేశంలోని పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలను కలుపుతూ రుతుపవనాలకు ముందు, తర్వాత దేశ వ్యాప్తంగా ఈ కార్యక్రమం ద్వారా నీటి సంరక్షణపై అవగహన కల్పిస్తారు.
- ఇందులో భాగంగా దేశ వ్యాప్తంగా నీటి వనరులను లెక్కించడం, జియో-ట్యాగింగ్ చేయడం మరియు జాబితా చేయడం మరియు నీటి సంరక్షణ కోసం శాస్త్రీయ ప్రణాళికల తయారీ వంటివి నిర్వహిస్తారు.
- జల్ శక్తి అభియాన్: క్యాచ్ ది రెయిన్ ప్రచారాన్ని 2021లో మొదటిసారి నిర్వహించారు.

## ఛత్తీసగఢ్ లో మహతారి వందన యోజన ప్రారంభించిన ప్రధాని మోదీ

- ఛత్తీస్‌గఢ్‌లో మహతారి వందన్ యోజన అనే నూతన సంక్షేమ పథకాన్ని ప్రధాని మోడీ మార్చి 10న ప్రారంభించారు. ఈ పథకం ద్వారా ఆ రాష్ట్రంలోని అర్హులైన వివాహిత మహిళలకు నెలవారీ రూ. 1000 ఆర్థిక సహాయం అందజేస్తారు. మహిళల ఆర్థిక సాధికారత కల్పించడం, వారికి ఆర్థిక భద్రత కల్పించడం, లింగ సమానత్వాన్ని పెంపొందించడం మరియు కుటుంబంలో మహిళల నిర్ణయాత్మక పాత్రను బలోపేతం చేయడం ఈ పథకం లక్ష్యం. గర్భిణీ స్త్రీలకు ఉచిత టీకాలు మరియు రూ. 5,000 ఆర్థిక సహాయంతో సహ అనేక కీలక చర్యలను ప్రధాని ఈ వేదిక ద్వారా ప్రకటించారు.

## అస్సాంలో 125 అడుగుల లచిత్ బోర్ఫుకాన్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ప్రధాని మోదీ

- అస్సాంలోని జోర్హాట్‌లో 'అహోం జనరల్' లచిత్ బోర్ఫుకాన్ యొక్క 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని ప్రధాని నరేంద్ర మోదీ మార్చి 9న ఆవిష్కరించారు. టెయోక్ సమీపంలోని హోలోంగాపర్ వద్ద లచిత్ బర్ఫుకాన్ మైదామ్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్‌లో ఈ శౌర్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ కూడా పాల్గొన్నారు.



- ఈ విగ్రహాన్ని రామ్ వంజీ సుతార్ రూపొందించారు. ఈ విగ్రహం పొడవు 125 అడుగులు. ఈ విగ్రహానికి 2022 ఫిబ్రవరిలో మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ పునాది వేశారు. ఈ విగ్రహంకు ది స్టాచ్యూ ఆఫ్ వాలర్ అని పేరు పెట్టారు.
- లచిత్ బోర్ఫుకాన్ అహోం రాజ్యం యొక్క పురాణ సైనిక కమాండర్. లచిత్ బోర్ఫుకాన్ 1671 సరైఘాట్ యుద్ధంలో అతని నాయకత్వం కోసం గౌరవించబడ్డాడు. ఈ యుద్ధం అస్సామీ చరిత్రలో ఒక మలుపుగా పరిగణించబడుతుంది, ఇది మొఘల్ దండయాత్రను విజయవంతంగా అడ్డుకుంది.
- అస్సాంలో బీజేపీ పార్టీ పుంజుకున్నప్పటి నుండి, లచిత్ బోర్ఫుకాన్ ముస్లిం దండయాత్రకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడిగా కీర్తించబడుతున్నారు. లచిత్ బోర్ఫుకాన్ వారసత్వం అస్సామీ పరాక్రమం మరియు ప్రతిఘటనకు చిహ్నంగా ప్రస్తుతం కొనసాగుతోంది. ఆయన గౌరవార్థం తాజాగా విగ్రహాన్ని అస్సాం ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

## సాహిత్యోత్సవ్ పేరుతొ ఢిల్లీలో ప్రపంచ అతిపెద్ద సాహితీ ఉత్సవం

- సాహిత్య అకాడమీ ద్వారా సాహిత్యోత్సవ్ పేరుతొ ప్రపంచంలోనే అతిపెద్ద సాహిత్య ఉత్సవం మార్చి 11 నుండి 16 వరకు న్యూఢిల్లీలో నిర్వహించబడింది. ఈ ఉత్సవాన్ని మార్చి 11న న్యూఢిల్లీలోని రవీంద్ర భవన్‌లో సాంస్కృతిక శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ప్రారంభించారు. సాహిత్య అకాడమీ ఈ ఏడాదికి 70 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఈ వేడుక నిర్వహించింది.
- ఈ సాహిత్యోత్సవ్ వేడుకకు ప్రపంచ వ్యాప్తంగా 190కి దేశాల నుండి 1100 మందికి పైగా ప్రముఖ రచయితలు, పండితులు హాజరయ్యారు. ఈ సాహిత్య ఉత్సవంలో దేశంలోని 175 భాషలు ప్రాతినిధ్యం వహించాయి. మార్చి 12న కమానీ ఆడిటోరియంలో

సాహిత్య అకాడమీ అవార్డ్స్ 2023 ప్రదానోత్సవ వేడుక నిర్వహించారు. ఈ అవార్డుల ప్రదానోత్సవానికి ముఖ్య అతిథిగా ప్రముఖ ఒడియా రచయిత్రి ప్రతిభా రాయ్ హాజరయ్యారు.

## ఈశాన్య రాష్ట్రాలలో పారిశ్రామిక వృద్ధి కోసం 'ఉన్నతి 2024 పథకం'కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం

- ✓ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రివర్గం ఉత్తర్ పూర్వ ట్రాన్సఫార్మేటివ్ ఇండస్ట్రీలైజషన్ స్కీమ్ (ఉన్నతి)కు మార్చి 7న ఆమోదం తెలిపింది. ఈ పథకం భారతదేశంలోని ఈశాన్య రాష్ట్రాలలో పారిశ్రామిక వృద్ధిని మరియు ఉద్యోగ కల్పనను పెంపొందించడానికి ఉద్దేశించిన ఒక ప్రధాన కార్యక్రమం.
- ✓ ఉత్తర్ పూర్వ రూపాంతర పారిశ్రామికీకరణ పథకం వచ్చే పదేళ్ల కాలానికి అమలు చేయబడుతుంది. ఈ పథకం వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ పరిధిలో అమలు చేయబడుతుంది. ఈ పథకం అమలు కోసం వచ్చే 10 ఏళ్ళ కాలానికి 10,037 కోట్ల ప్రతిపాదిత బడ్జెట్‌ను ఆమోదించింది.
- ✓ కొత్త పరిశ్రమలు స్థాపించడానికి లేదా ఇప్పటికే ఉన్న పరిశ్రమల గణనీయమైన విస్తరణను చేపట్టడానికి ఈ పథకం ప్రోత్సాహకాలు అందిస్తుంది.ఇది పూర్తిస్థాయి సెంట్రల్ సెక్టార్ స్కీమ్.
- ✓ ఈ పథకాన్ని రెండు భాగాలుగా విభజించాలని ప్రతిపాదించారు. పార్ట్ A కింద అర్హత ఉన్న యూనిట్లకు రూ. 9737 కోట్లు ప్రోత్సాహకాలను అందిస్తుంది. అలానే పార్ట్ B కింద ఉన్న యూనిట్లకు రూ. 300 కోట్లు కేటాయించింది.
- ✓ వచ్చే పదేళ్ల వ్యవధిలో ఈ పథకం ద్వారా దాదాపు 83,000 మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తుంది.

## కోల్‌కతాలో అండర్ వాటర్ మెట్రోను ప్రారంభించిన ప్రధాని మోదీ

- ✓ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కోల్‌కతాలో భారతదేశపు మొట్టమొదటి అండర్ వాటర్ మెట్రోను మార్చి 6న ప్రారంభించారు. కోల్‌కతాలోని హుగ్లీ నది కింద ఈ మెట్రో టన్నెల్ నిర్మించబడింది. ఇది కోల్‌కతాలోని తూర్పు-పశ్చిమ మెట్రో కారిడార్ పరిధిలో హౌరా మైదాన్ మరియు ఎస్ప్లనేడ్ మధ్య 4.8 కి.మీ మార్గాన్ని కలుపుతుంది. ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం మోదీ పాఠశాల విద్యార్థులతో కలిసి ఎస్ప్లనేడ్ నుంచి హౌరా మైదాన్ వరకు మెట్రోలో ప్రయాణించారు.
- ✓ ఈ అండర్ వాటర్ టన్నెల్ 520-మీటర్ల విస్తీర్ణంలో నిర్మించబడింది.
- ✓ తూర్పు-పశ్చిమ మెట్రో యొక్క మొత్తం 16.6 కి.మీ పొడవులో, భూగర్భ కారిడార్ హౌరా మైదాన్ మరియు ఫూల్‌బగన్ మధ్య 10.8 కి.మీ ఉంటుంది.మిగిలిన భాగం ఎలివేటెడ్ కారిడారుగా హుగ్లీ నది క్రింద సొరంగంగా ఉంటుంది. ఈ సొరంగాన్ని మెట్రో రైలు కేవలం 45 సెకన్లలో క్రాస్ చేస్తుంది.

## ఎఐ సెంటర్ ఏర్పాటు కోసం వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ తో కర్ణాటక ఒప్పందం

- ✓ కర్ణాటక ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కేంద్రాన్ని స్థాపించడానికి వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యుఈఎఫ్)తో లెటర్ ఆఫ్ ఇంటెంట్ (ఎల్ఓఐ)పై సంతకం చేసింది. ఇది దేశంలో ఏఐకి సంబంధించి వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ ఏకైక కేంద్రం కానుంది. కర్ణాటకను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గ్లోబల్ హబ్‌గా ఉంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## కల్పక్కంలో ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ ప్రారంభం

- ✓ తమిళనాడులోని కల్పక్కంలో భారతదేశపు మొట్టమొదటి స్వదేశీ ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్‌లో కోర్ లోడింగును ప్రధాని మోడీ ప్రారంభించారు. 500 మెగావాట్ విద్యుత్ ఉత్పత్తి చేయగల ఈ రియాక్టర్ భారతదేశం యొక్క అణు విద్యుత్ కార్యక్రమం ద్వారా ఇంధన భద్రత మరియు స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 4 మార్చి 2024న దీని మొదటి కోర్ లోడింగ్ చూసేందుకు కల్పక్కంను సందర్శించారు.
- ✓ ఈ ఫాస్ట్ బ్రీడర్ న్యూక్లియర్ రియాక్టర్, తమిళనాడు రాష్ట్రంలోని కాంచీపురం జిల్లాలోని కల్పక్కం సమీపంలోని కొక్కిలమేడు వద్ద నిర్మించారు. ఈ రియాక్టర్ నిర్మాణంకు ఇందిరా గాంధీ సెంటర్ ఫర్ అటామిక్ రీసెర్చ్ బాధ్యత వహించింది.
- ✓ 2003 లో భారతీయ నభికియ విద్యుత్ నిగమ్ లిమిటెడ్ (భవినీ) దీని నిర్మాణ హక్కులను దక్కించుకుంది. 2024లో దీని నిర్మాణ కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయి.
- ✓ ఈ ఫాస్ట్ బ్రీడర్ న్యూక్లియర్ రియాక్టర్ ప్రారంభం ద్వారా రష్యా తర్వాత వాణిజ్య నిర్వహణ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్‌ను కలిగి ఉన్న రెండవ దేశంగా భారతదేశం అవతరించింది. ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యంత పొడవైన నిర్మాణంలో ఉన్న అణు రియాక్టర్ ప్రాజెక్ట్‌గా రికార్డును కలిగి ఉంది.
- ✓ భారతదేశం 10,000 సంవత్సరాలకు పైగా అణు శక్తిని అందించగల ప్రపంచంలోని అతిపెద్ద థోరియం నిల్వలు కలిగిన దేశంగా ఉంది.




## విద్యుత్ ఉత్పత్తిలో కేటీపీఎస్ జాతీయ రికార్డు

✓ విద్యుత్ ఉత్పత్తిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ (కేటీపీఎస్) సత్తా చాటింది. కర్మాగారానికి చెందిన 12వ యూనిట్ '2023-24' వార్షిక సంవత్సరంలో 85.54 శాతం ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్‌తో దేశంలోనే రెండో స్థానంలో నిలిచినట్లు నేషనల్ పవర్ ప్రాజెక్టు (ఎన్‌పీపీ) వెల్లడించింది. ఒడిశాకు చెందిన దార్లిపల్లి నేషనల్ థర్మల్ పవర్ స్టేషన్ 85.62 పీఎల్ఎఫ్‌తో స్వల్ప తేడాతో అగ్రస్థానంలో నిలిచింది. రాష్ట్రంలో 800 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం గల ఏకైక యూనిట్ కేటీపీఎస్. ఆర్థిక సంవత్సరం (మార్చి 31) ముగిసే నాటికి మొత్తం 6,011 మిలియన్ యూనిట్లను ఇది గ్రిడ్‌కు సరఫరా చేసింది. విద్యుత్ ఉత్పత్తికి గాను 30,45,889 మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వలను వినియోగించారు. ఉత్తమ విధానాలు, ఇంజినీర్ల సమష్టి కృషి, జెన్‌కో సహకారంతో ఈ ఘనత సాధించినట్లు కర్మాగారం ముఖ్య ఇంజినీరు పాలకుర్తి వెంకటేశ్వరరావు తెలిపారు.



## సింగరేణి సరికొత్త రికార్డు

✓ బొగ్గు ఉత్పత్తి, వార్షిక టర్నోవర్‌లో సింగరేణి సరికొత్త రికార్డులు సృష్టించింది. గత నెలతో ముగిసిన ఆర్థిక సంవత్సరం (2023-24)లో సంస్థ చరిత్రలోనే అత్యధికంగా 7.2 కోట్ల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసింది. వివిధ పరిశ్రమలకు 6.9 కోట్ల టన్నులు సరఫరా చేసింది. గతేడాది (2022-23)లో ఉత్పత్తి 6.71 కోట్ల టన్నులు, సరఫరా 6.66 కోట్ల టన్నులతో పోలిస్తే ఉత్పత్తిలో 4.3, సరఫరాలో 4.8 శాతం వృద్ధిరేటును సంస్థ నమోదు చేసింది. ఇక బొగ్గు, విద్యుత్ అమ్మకాలపై వార్షిక టర్నోవర్ రూ.37,420 కోట్లకు చేరింది. గతేడాది టర్నోవర్ రూ.33,065 కోట్లతో పోలిస్తే రూ.4,355 కోట్లు అదనంగా పెరిగి 13.2 శాతం రికార్డు వృద్ధిరేటును నమోదు చేసింది. లాభాలు రూ.2,500 కోట్లకు పైగా ఉండవచ్చని అంచనా. మంచిర్యాల జిల్లా జైపూర్‌లో 1200 మెగావాట్ల విద్యుత్కేంద్రంలో సైతం 90 శాతం వరకూ ఉత్పత్తిని సాధించినట్లు సమాచారం.



## టెలీ సేవల వినియోగంలో తెలంగాణది రెండో స్థానం

✓ దేశంలో టెలికం సేవల వినియోగంలో 120 శాతంతో కేరళ మొదటి స్థానంలో ఉండగా.. 108.19 శాతంతో తెలంగాణ రెండో స్థానంలో ఉందని సీఎస్ శాంతికుమారి తెలిపారు. టెలికం సేవలపై సచివాలయంలో నిర్వహించిన 6వ బ్రాడ్‌బ్యాండ్ కమిటీ సమీక్షలో ఆమె పాల్గొన్నారు. రాష్ట్రంలో కొత్త టెలికం మౌలిక సదుపాయాల విస్తరణ, కల్పనకు సంబంధించిన అంశాలపై చర్చించారు.

## ఉపాధి హామీలో వికారాబాద్ ప్రథమం

✓ 'మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం' అమలులో 2023-24 ఆర్థిక సంవత్సరానికి వికారాబాద్ జిల్లా రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించిందని కార్యక్రమ జిల్లా అధికారి శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో అత్యధిక కూలీలకు, కుటుంబాలకు 100 రోజుల పని కల్పించినట్లు చెప్పారు. ఇప్పటివరకు ఈ పథకం కింద కూలీలకు రూ.114.83 కోట్లు, మెటీరియల్‌కు రూ.75.93 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఈ ప్రగతి సాధించడంలో భాగస్వాములైన క్షేత్ర సహాయకులు, ఇతర సిబ్బందిని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అభినందించారని వివరించారు.

## టీహబ్‌లో ఫ్రాన్స్ కాన్సులేట్ కార్యాలయ శాఖ ప్రారంభం

✓ రాయదుర్గం టీ హబ్‌లో ఫ్రాన్స్ కాన్సులేట్ జనరల్ శాఖ (బ్యూరో డీ ఫ్రాన్స్) కార్యాలయాన్ని ఫ్రాన్స్ దేశ రాయబారి థియరీ మాథావు ప్రారంభించారు. బెంగళూరులోని ఫ్రాన్స్ కాన్సులేట్ జనరల్ కార్యాలయానికి అనుబంధ శాఖగా దీన్ని ఏర్పాటు చేశారు. ఆయన

మాట్లాడుతూ భారత్, ఫ్రాన్స్ మధ్య దృఢమైన దౌత్య సంబంధాలున్నాయని చెప్పారు. గతేడాది భారత ప్రధాని ఫ్రాన్స్ జాతీయ దినోత్సవానికి హాజరు కాగా ఈ ఏడాది భారత గణతంత్ర దినోత్సవాలకు ఫ్రాన్స్ అధ్యక్షుడు విచ్చేశారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పలు నిర్ణయాలు తీసుకున్నారని, అందులో భాగంగా నగరంలో శాఖ ఏర్పాటు చేశామని చెప్పారు.

- ✓ 2025లో ఫ్రాన్స్-ఇండియా ఇన్నోవేషన్ ఇయర్ (ఫ్రాన్స్-భారత ఆవిష్కరణల దినోత్సవం) నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యాలయం ద్వారా ఆవిష్కరణలు, అంకుర సంస్థలను ప్రోత్సహించడతోపాటు వాణిజ్యం, దౌత్య కార్యకలాపాలను నిర్వహిస్తామన్నారు. ఏటా తమ దేశంలో వివాటెక్ పేరుతో నిర్వహించే ఇన్నోవేషన్, స్టార్టప్ వేడుకలకు దేశవిదేశాలతోపాటు భారత్, తెలంగాణ నుంచీ పారిశ్రామికవేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొంటారన్నారు.

## తెలంగాణ హైకోర్టు నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన

- ✓ రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం బుద్వేలులో తెలంగాణ హైకోర్టు నూతన భవన నిర్మాణానికి సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ శంకుస్థాపన చేశారు.ఆయనతోపాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి.ఎస్.నరసింహ, జస్టిస్ పి.వి.సంజయ్‌కుమార్, జస్టిస్ ఎస్ .వి.భట్టి, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే భూమిపూజ నిర్వహించారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.



- ✓ ఇదే కార్యక్రమంలో 31 జిల్లాల్లోని 32 ఈ-సేవా కేంద్రాలను జస్టిస్ చంద్రచూడ్ ప్రారంభించారు. దేశవ్యాప్తంగా రూ.7,000 కోట్లతో చేపట్టిన ఈ-కోర్టుల మూడో దశలో భాగమే తెలంగాణలో ప్రారంభించిన 32 ఈ-సేవా కేంద్రాలు. ప్రస్తుతం న్యాయవాదులు, న్యాయమూర్తులతోపాటు ప్రజలకూ స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు అందుబాటులో ఉన్నాయి. యువ న్యాయవాదులు తక్షణ ఫలితం ఆశిస్తున్నారు. వివాదాలకు కోర్టుల్లో పరిష్కారం కంటే మధ్యవర్తిత్వం, ఆర్బిట్రేషన్ మార్గాలూ ఉన్నాయి.
- ✓ తెలంగాణ హైకోర్టు కొత్తగా ఏర్పాటైనప్పటికీ ఎంతో చరిత్ర ఉంది. 1919లో ఏడో నిజాం మీర్ అలీఖాన్ నిర్మించిన భవనం చారిత్రకచిహ్నంగా నిలవడమే కాకుండా మానవతామూర్తులను అందించింది. జస్టిస్ కోకా సుబ్బారావు, జస్టిస్ ఓ.చిన్నపరెడ్డి, జస్టిస్ బి.జీవన్‌రెడ్డిలతోపాటు ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో పనిచేసిన జస్టిస్ అల్లాడి కుప్పుస్వామి ఇక్కడి నుంచే వచ్చారని చంద్రచూడ్ అన్నారు.

## తెలంగాణ నూతన గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణ

- ✓ తెలంగాణ గవర్నర్, పుదుచ్చేరి ఇన్‌ఛార్జి లెఫ్టినెంట్ గవర్నర్ పదవులకు తమిళిసై సౌందరరాజన్ చేసిన రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదించారు. ఆ రెండు బాధ్యతలను ఝార్ఖండ్ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు అదనంగా అప్పగించారు. రెండు చోట్లా పూర్తిస్థాయి గవర్నర్లను నియమించేంత వరకూ ఈయనే బాధ్యతలు నిర్వర్తిస్తారని రాష్ట్రపతి కార్యాలయం ప్రకటనను విడుదల చేసింది.




- ✓ 1957 మే 4న జన్మించిన సీపీ రాధాకృష్ణన్ తమిళనాడులోని కోయంబత్తూరు లోక్‌సభ స్థానం నుంచి రెండు సార్లు భాజపా తరుపున ఎంపీగా ఎన్నికయ్యారు. తమిళనాడు భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగానూ పనిచేశారు.
- ✓ 2016 నుంచి 2019 వరకు ఆల్ ఇండియా కాయర్ బోర్డ్ ఛైర్మన్ గా సేవలందించారు. తమిళనాడు భాజపా సీనియర్ నాయకుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు.
- ✓ 2023 ఫిబ్రవరి 18 నుంచి ఝార్ఖండ్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ వస్తున్నారు.
- ✓ ఇప్పటి వరకు తెలంగాణ గవర్నర్లుగా పనిచేసిన ఈఎస్ఎల్ నరసింహన్, తమిళిసై సౌందరరాజన్‌తోపాటు ప్రస్తుతం ఇన్‌ఛార్జి బాధ్యతలు చేపట్టబోతున్న సీపీ రాధాకృష్ణన్.. ముగ్గురూ తమిళనాడు వారే కావడం గమనార్హం.

## స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం కేస్ స్టడీగా హైదరాబాద్ మెట్రోరైలు ప్రాజెక్టు

- ✓ మెట్రో ప్రాజెక్ట్ (హైదరాబాద్) విజయగాథను ప్రపంచ ప్రఖ్యాత స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం మేనేజ్ మెంట్ విద్యార్థులకు, ప్రాక్టీషనర్లకు ఒక కేస్ స్టడీగా ఆ సంస్థ ప్రచురించే సోషల్ ఇన్నోవేషన్ రివ్యూ (ఎస్ఎస్ ఐఆర్) తాజా సంచికలో ప్రచురించింది. ఇది ఒక భారతీయ మౌలిక వసతుల ప్రాజెక్టుకు దక్కిన అరుదైన గౌరవంగా ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్ బీ) అభివర్ణించింది. ప్రపంచంలో చేపట్టిన పలు భారీ ప్రాజెక్టుల అమలులో ఎదురయ్యే అనేక సమస్యలు, వాటిని అధిగమించడానికి కావాల్సిన నాయకత్వ లక్షణాలు తదితర అంశాలపై తగిన సూచనలు, పరిష్కార మార్గాలను ఈ త్రైమాసిక జర్నల్ ప్రచురిస్తుంది.






## ద్రవ్యలోటు రూ.15 లక్షల కోట్లు

- ✓ ఫిబ్రవరి చివరి నాటికి ప్రభుత్వ ద్రవ్యలోటు రూ.15 లక్షల కోట్లుగా నమోదైంది. బడ్జెట్‌లో సవరించిన వార్షిక లక్ష్యం రూ.17.35 లక్షల కోట్లలో ఇది 86.5 శాతమని అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. ఏడాదిక్రితం ఇదే సమయంలో ద్రవ్యలోటు అప్పటి బడ్జెట్ లక్ష్యంలో 82.8 శాతంగా ఉంది. ప్రభుత్వ ఆదాయాలు, వ్యయాల వ్యత్యాసాన్ని ద్రవ్యలోటుగా వ్యవహరిస్తారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటు జీడీపీలో 5.8 శాతం (రూ.17.35 లక్షల కోట్లు)గా ఉండొచ్చని కేంద్ర ప్రభుత్వం అంచనా వేసింది. కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్ (సీజీఏ) విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2024 ఫిబ్రవరి వరకు ప్రభుత్వానికి ఆదాయాల రూపంలో రూ.22.45 లక్షల కోట్లు వచ్చాయి. ఇది బడ్జెట్ అంచనాలో 81.5 శాతం. ఇందులో పన్నుల ఆదాయం రూ.18.49 లక్షల కోట్లు కాగా. పన్నేతర ఆదాయం రూ.3.6 లక్షల కోట్లుగా ఉంది. నాన్‌డెట్ కేపిటల్ రిసీట్స్ కింద రూ.36,140 కోట్లు వచ్చాయి. మొత్తం వ్యయాలు రూ.37.47 లక్షల కోట్లు కాగా.. బడ్జెట్ అంచనాలో ఈ విలువ 83.5 శాతం. ఇందులో రెవెన్యూ వ్యయాలు రూ.29.41 లక్షల కోట్లు, మూలధన వ్యయాలు రూ.8.06 లక్షల కోట్లు. రెవెన్యూ వ్యయాల్లో వడ్డీ చెల్లింపులు రూ.8.8 లక్షల కోట్లు కాగా... ప్రధాన సబ్సిడీల కింద రూ.3.6 లక్షల కోట్లను ప్రభుత్వం వెచ్చించింది.

## గ్రిడ్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (GRID-ఇండియా) కి మినిరత్న హోదా

- ✓ గ్రిడ్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (GRID-ఇండియా)కి 20 మార్చి 2024న మినిరత్న కేటగిరీ-I సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజ్ (CPSE) హోదా లభించింది. భారత ప్రభుత్వ విద్యుత్ మంత్రిత్వ శాఖ ద్వారా గ్రిడ్ ఇండియా ఈ గుర్తింపు పొందింది.
- ✓ గ్రిడ్-ఇండియాను గతంలో 'పవర్ సిస్టమ్ ఆపరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్' (పోసోకో) అని పిలిచేవారు. వీటిని 2009లో స్థాపించారు. తదనంతరం 2022లో గ్రిడ్- ఇండియాగా పేరు మార్చారు.

## సింగపూర్‌లో యూపీఐ సేవలు ప్రారంభించిన ఫోన్‌పే

- ✓ యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్(యూపీఐ) ద్వారా సింగపూర్‌లో తమ వినియోగదారులు ఆర్థిక లావాదేవీలు నిర్వహించవచ్చని ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ ఫోన్‌పే తాజాగా తెలియజేసింది.




- ✓ ఈ మేరకు సింగపూర్ టూరిజమ్ బోర్డు (ఎస్‌టీబీ)తో ఒప్పందంపై సంతకాలు చేసినట్లు సంస్థ తెలిపింది. భారత్, సింగపూర్‌ల మధ్య ఇప్పటికే ఉన్న యూపీఐ అనుసంధానతపై ఈ ఒప్పందం కుదిరిందని, ఖాతాదార్లు తమ ప్రస్తుత భారతీయ బ్యాంక్ ఖాతాల నుంచి నేరుగా రెండు దేశాల మధ్య విదేశీ లావాదేవీలను (క్రాస్-బోర్డర్ ట్రాన్సాక్షన్స్) తక్షణమే అనుమతిస్తున్నట్లు సంస్థ పేర్కొంది.
- ✓ కొవిడ్ పరిణామాలు, పెద్దనోట్ల రద్దు వంటి నిర్ణయాల తర్వాత దేశంలో యూపీఐ వాడకం పెరిగింది. డిజిటల్ లావాదేవీల్లో కీలక పాత్ర పోషిస్తున్న యూపీఐ లావాదేవీలు గతేడాదిలోనే వెయ్యి కోట్ల మార్కును అధిగమించాయి. 2023 అక్టోబరులో యూపీఐ లావాదేవీల సంఖ్య 1,141 కోట్లకు చేరింది. దీంతో వాటి విలువ రూ.17.16 లక్షల కోట్లుగా నమోదైనట్లు ఎన్‌పీసీఐ అధికారిక ప్రకటలో తెలిపింది.

## అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పీఎం - సూరజ్ పోర్టల్ ప్రారంభం

- ✓ సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ సమాజంలోని అట్టడుగు వర్గాలకు ఆర్థిక మద్దతును అందించే లక్ష్యంతో దేశవ్యాప్తంగా ఒక నూతన కార్యక్రమాన్ని

ప్రారంభించింది. ప్రధాన్ మంత్రి సామాజిక్ ఉత్థాన్ ఏవం రోజ్‌గార్ అధరిత్ జనకళ్యాణ్ (పీఎం – సూరజ్) పేరుతో ప్రారంభించిన ఈ కార్యక్రమం వెనుకబడిన వర్గాల నుండి వచ్చిన లక్ష మంది పారిశ్రామికవేత్తలకు ఆర్థిక సహాయం అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.




- ✓ ఈ కార్యక్రమానికి సంబంధించి పీఎం – సూరజ్ పోర్టల్ కూడా మార్చి 13న ప్రధాని మోడీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా షెడ్యూల్డ్ కులాలు, వెనుకబడిన తరగతులు, సఫాయి మిత్రలు మరియు సమాజంలోని ఇతర అట్టడుగు వర్గాలకు చెందిన వ్యాపారులకు పూచీకత్తు లేకుండా లక్ష వరకు వ్యక్తిగత రుణం మరియు 15 లక్షల వ్యాపార రుణాలు అందిస్తుంది. ఈ ఆర్థిక సహాయం లబ్ధిదారులకు నేరుగా అందించడం ద్వారా మధ్యవర్తులు మరియు అవినీతికి తోవ లేకుండా చేస్తుంది.
- ✓ పీఎం – సూరజ్ అనేది అట్టడుగు వర్గాలకు వ్యాపార సాధికారత కల్పించేందుకు భారత ప్రభుత్వం ప్రారంభించిన జాతీయ కార్యక్రమం. ఈ పథకం సమాజంలోని వెనుకబడిన వర్గాల వారికి వ్యాపారాలను ప్రారంభించడంలో లేదా విస్తరించడంలో సహాయపడటానికి వారికి రుణాలను అందిస్తుంది. షెడ్యూల్డ్ కులాలు, వెనుకబడిన తరగతులు (బీసీ), సఫాయి మిత్రలు మరియు సమాజంలోని ఇతర అట్టడుగు వర్గాల వ్యాపార ఔత్సాహికులు అర్హులు.

## ముడి జూట్‌కు కనీస మద్దతు ధర (MSP)ను ఆమోదించిన కేంద్ర క్యాబినెట్

- ✓ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ, 2024-25 సీజన్ కోసం ముడి జూట్‌కు కనీస మద్దతు ధరలకు ఆమోదం తెలిపింది. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ముడి జనపనార కనీస మద్దతు ధరను క్వింటాకు రూ. 285 పెంచి మొత్తం ధరను రూ. 5,335గా ప్రకటించింది.



- ✓ ఈ నిర్ణయం దేశంలోని 4.0 మిలియన్ల జనపనార రైతులు మరియు వారి కుటుంబాలు మరియు జూట్ మిల్లులతో సంబంధం ఉన్న 500,000 మంది కార్మికులకు ప్రయోజనం చేకూర్చుతుందని ప్రభుత్వం అంచనా వేస్తుంది. 2024-25 సీజన్‌కు ముడి జూట్ ఎమ్ఎస్‌పి 2018-19 బడ్జెట్‌లో ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం భారతదేశం యొక్క మొత్తం సగటు ఉత్పత్తి వ్యయం కంటే కనీసం 1.5 రెట్లు కనీస మద్దతు ధరను నిర్ణయించే సూత్రానికి అనుగుణంగా నిర్ణయించినట్లు పేర్కొంది.
- ✓ 2014-15లో ముడి జూట్ ఎమ్ఎస్‌పి క్వింటాల్‌కు రూ.2,400 ఉండగా, ప్రస్తుతం ముడి జూట్ ఎమ్ఎస్‌పి రూ.5,335/-కి చేరినట్లు ప్రభుత్వం ప్రకటించింది, గత పదేళ్లలో ఇది 122 శాతం వృద్ధిని నమోదు చేసినట్లు పేర్కొంది.

## లోకల్ కరెన్సీ ప్రోత్సహించడానికి బ్యాంక్ ఇండోనేషియాతో ఆర్‌బిఐ అవగాహన ఒప్పందం

- ✓ భారత్, ఇండోనేషియా మధ్య ద్వైపాక్షిక లావాదేవీల కోసం స్థానిక కరెన్సీల వినియోగాన్ని ప్రోత్సహించడానికి ఆర్‌బిఐ మరియు బ్యాంక్ ఇండోనేషియాలు ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేశాయి. మార్చి 7న ముంబైలో జరిగిన ఈ ఒప్పందం ప్రకారం స్థానిక కరెన్సీలు అంటే భారతీయ రూపాయి (ఐఎన్ఆర్) మరియు ఇండోనేషియా రూపాయిల (ఐడిఆర్) వినియోగాన్ని ప్రోత్సహించడానికి ఒక ఫ్రేమ్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తాయి.
- ✓ ఈ ఎంఓయుపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శ్రీ శక్తికాంత దాస్ మరియు బ్యాంక్ ఇండోనేషియా గవర్నర్ పెర్రీ వార్జియో సంతకం చేశారు. ఈ ఒప్పందం ద్వైపాక్షికంగా ఇరుదేశాల స్థానిక కరెన్సీ వినియోగాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఎమ్ఒయు రెండు దేశాలు అంగీకరించిన విధంగా అన్ని కరెంట్ ఖాతా లావాదేవీలు, అనుమతించదగిన మూలధన ఖాతా లావాదేవీలు మరియు ఏదైనా ఇతర ఆర్థిక మరియు వాణిజ్య లావాదేవీలను కవర్ చేస్తుంది.
- ✓ ఇది జూలై 2022లో ఆర్‌బిఐ ప్రవేశపెట్టిన ఐఎన్ఆర్ ట్రేడ్ సెటిల్ మెంట్ మెకానిజం అమలులో ఒక భాగం. ఈ ఫ్రేమ్‌వర్క్ ఎగుమతిదారులు మరియు దిగుమతిదారులకు వారి సంబంధిత దేశీయ కరెన్సీలలో ఇన్‌వాయిస్ చెల్లింపులు జరపడానికి వీలు కల్పిస్తుంది. ఇది ద్వైపాక్షిక సెటిల్‌మెంట్ల కోసం యూఎస్ డాలర్లపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది.

## భారత్ - నేపాల్ మధ్య యుపిఐ సేవలు ప్రారంభం

- ✓ నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) యొక్క అంతర్జాతీయ విభాగమైన ఇంటర్నేషనల్ పేమెంట్స్ లిమిటెడ్ (ఎన్ఐపిఎల్) మరియు నేపాల్ అతిపెద్ద చెల్లింపు నెట్‌వర్క్ అయిన ఫోన్‌పే పేమెంట్ సర్వీస్ లిమిటెడ్ (Fonepay) ఇరుదేశాల సరిహద్దు లావాదేవీల కోసం భాగస్వామ్యం ప్రకటించాయి.



- ✓ ఈ భాగస్వామ్యం ఇప్పుడు నేపాల్‌ను సందర్శించే భారతీయులు తమ స్మార్ట్‌ఫోన్‌లలోని యూపీఐ యాప్‌లతో క్యూఆర్-కోడ్

ఆధారిత చెల్లింపులకు అనుమతి ఇస్తుంది. గత సెప్టెంబర్‌లో భారతదేశంలో జరిగిన గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2023లో ఇరు సంస్థలు ఈ సహకారాన్ని ప్రకటించారు.

- ✓ ప్రస్తుతం భారత యూపీఐ సేవలు సింగపూర్, కెనడా, ఒమన్, సౌదీ అరేబియా మరియు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి పలు దేశాల్లో అందుబాటులోకి వచ్చాయి. యూపీఐ అంతర్జాతీయ విస్తరణ కోసం ఎన్‌పిసిఐ ఏకంగా ఇంటర్నేషనల్ పేమెంట్స్ లిమిటెడ్ పేరుతో ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేసింది.

## ఉజ్వల పథకం కింద రూ. 300 ఎల్పీజీ సబ్సిడీ మరో ఏడాది పొడిగింపు

- ✓ ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం కింద లబ్ధిదారులకు సిలిండర్‌కు రూ. 300 ఎల్‌పిజి సబ్సిడీని కేంద్ర మంత్రివర్గం మరో ఏడాది పొడిగించింది. ఈ పొడిగింపు ఏప్రిల్ 1, 2024న ప్రారంభమై తదుపరి ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ వరకు వర్తిస్తుంది. అలానే మహిళా దినోత్సవం 2024 సందర్భంగా రెగ్యులర్ ఎల్‌పిజి సిలెండర్ ధరను మరో వంద రూపాయలు తగ్గిస్తున్నట్లు ప్రకటించింది.




- ✓ మార్చి 7న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఏడాది మార్చి 1 నాటికి ఉజ్వల యోజన పథకం కింద దాదాపు 102.7 మిలియన్ల మంది లబ్ధిదారులు ఈ సబ్సిడీని పొందుతున్నారు, ఇది నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయబడుతుంది.
- ✓ ఏప్రిల్-మేలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు ముందు కేంద్ర ప్రభుత్వం ఈ ప్రజా ఆకర్షణ నిర్ణయాలు తీసుకున్నట్లు కనిపిస్తుంది. గత ఏడాది అక్టోబర్ నెలలో ఐదు రాష్ట్రాల ఎన్నికల ముందు రెగ్యులర్ ఎల్‌పిజి సిలెండర్ ధరను రూ. 200 తగ్గించడంతో పాటుగా రెండు వందలు ఉన్న ఉజ్వల యోజన సబ్సిడీని మూడు వందలకు పెంచింది.
- ✓ ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం 2016లో ప్రారంభించబడింది. ఈ పథకం నిరుపేద మహిళలకు ఎల్‌పిజి కనెక్షన్‌లను అందిస్తుంది. ఈ పథకం ప్రారంభించిన మూడు సంవత్సరాలలో 7.5 మిలియన్ ఉచిత వంట గ్యాస్ కనెక్షన్‌లను ప్రభుత్వం అందించింది. దీని కోసం రూ. 1,650 కోట్ల వ్యయం ఖర్చు చేసింది.
- ✓ ఈ పథకం అమలు తర్వాత భారతదేశంలో గ్యాస్ సిలిండర్ వ్యాప్తి మే 2016లో 62 శాతం నుండి 1 ఏప్రిల్ 2021 నాటికి 99.8 శాతానికి మెరుగుపడింది.

## ఆసియాలోనే అతిపెద్దద ఓపెన్ కాస్ట్ బొగ్గు గనిగా గెవ్రా మైన్

- ✓ ఛత్తీస్‌గఢ్‌కు చెందిన కోల్ ఇండియా అనుబంధ సంస్థ సౌత్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్‌కు చెందిన గెవ్రా గని ఆసియాలోనే అతిపెద్ద బొగ్గు గనిగా అవతరించింది. ప్రస్తుతం 52.5 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగిన ఈ కోల్ మైన్, ఈ ఏడాది నుండి 70 మిలియన్ టన్నులకు విస్తరించేందుకు పర్యావరణ అనుమతి పొందింది.



- ✓ గెవ్రా కోల్ మైన్ సౌత్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ మెగాప్రాజెక్ట్‌లలో ఒకటి. ఇది 2022-23 ఆర్థిక సంవత్సరంలో 52.5 మిలియన్ టన్నుల వార్షిక ఉత్పత్తితో దేశంలోనే అతిపెద్ద బొగ్గు గనిగా అవతరించింది.
- ✓ గెవ్రా కోల్ మైన్ దాదాపు 40 సంవత్సరాలకు పైగా దేశ ఇంధన భద్రతకు దోహదపడుతుంది. గెవ్రా కోల్ మైన్ దాదాపు 10 కి.మీ స్ట్రైక్ పొడవు మరియు 4 కి.మీ వెడల్పు విస్తీర్ణంలో ఉంది.

## భారతదేశపు మొదటి యూపీఐ-లీడ్ క్యూఆర్ బ్రాండ్ లాంచ్ చేసిన రేజర్‌పే

- ✓ ప్రముఖ దేశీయ చెల్లింపుల సంస్థ రేజర్‌పే భారతదేశపు మొదటి యూపీఐ-లెడ్ క్యూఆర్ స్టాక్‌ను ప్రారంభించింది. ఇది క్యూఆర్-ఆధారిత చెల్లింపులు మరియు కాంటాక్ట్‌లెస్ ట్యాప్ కార్డ్‌కు మద్దతు ఇచ్చే ఒక ఆల్-ఇన్-వన్ పరికరం. దీనిని చెల్లింపు గేట్‌వే 3.0 పేరుతో మార్కెట్లోకి విడుదల చేసింది.
- ✓ ఇది కార్డ్-ఫస్ట్ అనే ఒకనాటి పరికరాల వలె కాకుండా, కార్డ్‌లు మరియు క్యూఆర్ ఆధారిత చెల్లింపులకు అనుమతిస్తుంది. రెడీ డైనమిక్ క్యూఆర్ (డిక్యూఆర్) స్టాక్ ఏకీకృత డ్యాష్‌బోర్డ్‌ను అందిస్తుంది. ఇది ఏఐ సాంకేతికతతో రిమోట్ డయాగ్నస్టిక్ మరియు కస్టమర్ ఎంగేజ్‌మెంట్‌ను పెంచే డిజిటల్ బిల్లులతో రిటైలర్‌లకు సాధికారతను అందిస్తుంది.

## 2025 ఆర్థిక సంవత్సరంలో భారత్ జీడీపీ 6.8 శాతం: క్రిసిల్ అంచనా

- ✓ దేశీయ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ అయిన క్రిసిల్ నివేదిక ప్రకారం, 2025 ఆర్థిక సంవత్సరంలో భారత వాస్తవ జీడీపీ వృద్ధి 6.8 శాతానికి మధ్యస్థంగా వృద్ధి చెందుతుందని అంచనా వేయబడింది. ఇది ప్రస్తుత ఆర్థిక

CRISIL
An S&P Global Company

సంవత్సరానికి (2024) అంచనా వేసిన 7.6% వృద్ధి కంటే కొంచెం తక్కువగా ఉంది. 2031 నాటికి దేశ ఆర్థిక వ్యవస్థ $7 ట్రిలియన్‌కు చేరుకొని ప్రపంచ మూడవ ఎగువ మధ్య-ఆదాయ దేశంగా మారుతుందని క్రిసిల్ ఇండియా ఔట్‌లుక్ నివేదిక పేర్కొంది.

- ✓ భారతదేశం ప్రస్తుతం $3.7 ట్రిలియన్ల జీడీపీ పరిమాణంతో, యూఎస్, చైనా, జపాన్ మరియు జర్మనీ తర్వాత ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది.
- ✓ 2031 ఆర్థిక సంవత్సరం నాటికి దేశ ఆర్థిక వ్యవస్థ $ 6.7 ట్రిలియన్‌కు విస్తరిస్తుందని క్రిసిల్ అంచనా వేస్తోంది.
- ✓ తద్వారా దేశంలో తలసరి ఆదాయం $4,500కి పెరిగి భారత్ ఎగువ-మధ్య-ఆదాయ దేశాల క్లబ్‌లో చేరుతుందని అంచనా వేస్తుంది.
- ✓ ప్రపంచ బ్యాంక్ నిర్వచనం ప్రకారం, $1,000-4,000 తలసరి ఆదాయం ఉన్న దేశాలు దిగువ-మధ్య ఆదాయ దేశాలుగా మరియు $4,000-12,000 మధ్య తలసరి ఆదాయం ఉన్న దేశాలు ఎగువ మధ్యతరగతి ఆదాయ దేశాలుగా భావించబడతాయి.
- ✓ అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) కూడా 2027-28 నాటికి భారత ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ డాలర్లతో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని అంచనా వేసింది.
- ✓ అయితే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2024-25కి వాస్తవ జీడీపీ వృద్ధిని 7 శాతంగా అంచనా వేసింది.
- ✓ అలానే నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ నివేదిక 2023-24లో దేశ ఆర్థిక వ్యవస్థ 7.6 శాతం వృద్ధి చెందుతుందని వెల్లడించింది.

## రాబోయే ఆరేళ్లలో నేచురల్ గ్యాస్ సెక్టార్‌లో భారత్ 67 బిలియన్ల పెట్టుబడులు

- ✓ సహజవాయువు రంగంలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు భారత ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. వచ్చే ఆరేళ్లలో సహజవాయువు రంగంలో కేంద్ర ప్రభుత్వం 67 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ పూరి తెలిపారు. న్యూఢిల్లీలో నిర్వహించిన పెట్రోలియం అండ్ నేచురల్ గ్యాస్ రెగ్యులేటరీ బోర్డ్ 12వ సిజిడి బిడ్డింగ్ రౌండ్ ముగింపు వేడుకలో ఆయన ఈ ప్రకటన చేసారు.



- ✓ సహజవాయువు రంగంలో కేంద్రం చేపడుతున్న ప్రస్తుత చర్యల వల్ల 2030 నాటికి సహజవాయువు వినియోగం మూడు రెట్లు పెరుగుతుందని హర్‌దీప్ పూరి తెలియజేసారు. సహజ వాయువు రంగంలో పెట్టుబడులు పెట్టడం ద్వారా దేశం గ్యాస్ ఆధారిత ఆర్థిక వ్యవస్థగా మారేందుకు దోహదపడుతుందని ఆయన అన్నారు.
- ✓ భారతదేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఇంధనం, చమురు మరియు ఎల్పీజీ వినియోగదారుగా ఉందని, భారత్ నాల్గవ అతిపెద్ద ఎల్ఎన్జీ దిగుమతిదారునిగా ఉందని, భారత్ నాల్గవ అతిపెద్ద ఆటోమొబైల్ మార్కెట్ వ్యవస్థను కలిగి ఉన్నట్లు ఆయన వెల్లడించారు. భారత దేశం యొక్క ఇంధన డిమాండ్ 2045 నాటికి రెట్టింపు అవుతుందని ఆయన అంచనా వేశారు.

## నాగాలాండ్‌లో సార్వత్రిక జీవిత బీమా పథకం

- ✓ నాగాలాండ్ ప్రభుత్వం 2024-25 బడ్జెట్‌లో పూర్తి నిధులతో కూడిన సార్వత్రిక జీవిత బీమా (Universal life insurance) పథకాన్ని ప్రకటించింది. కుటుంబ పెద్ద అకాల మరణం కారణంగా ఆర్థిక ఇబ్బందులకు లోనవకుండా సహాయం అందించేందుకు ప్రభుత్వం ఈ పథకం రూపొందించింది. ఈ పథకంకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి నిధులను అందిస్తుంది.
- ✓ ఈ పథకం కింద బ్రెడ్ విన్నర్‌కు 2 లక్షల జీవిత బీమా కవరేజీ ఇవ్వబడుతుంది.అదనంగా, బ్రెడ్ విన్నర్ మరియు మరో ముగ్గురు కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి 2 లక్షల ప్రమాద బీమా కవర్ అందించబడుతుంది.
- ✓ ఇది ప్రమాదం కారణంగా మరణం మరియు వైకల్యం రెండింటినీ కవర్ చేస్తుంది.ఈ పథకం నాగాలాండ్‌లోని ప్రతి ఇంటికి అమలు చేస్తున్నారు.నివాసితులు బీమా కోసం ఎలాంటి ప్రీమియంలు చెల్లించాల్సిన అవసరం లేదు.

## రూ. 10372 కోట్లతో ఇండియా AI మిషన్‌కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం

- ✓ దేశంలో ఏఐ అభివృద్ధిని ప్రోత్సహించేందుకు ఇండియా ఏఐ మిషన్ కు కేబినెట్ ఆమోదం తెలిపిందని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. దీని కోసం వచ్చే ఐదేళ్లకు రూ. 10,371.92 కేటాయించింది. హై-ఎండ్ స్కేలబుల్ AI పర్యావరణ వ్యవస్థను నిర్మించడం ఈ మిషన్ ప్రధానలక్ష్యం.ఈ మిషన్ కింద ఇండియా AI ఇన్నోవేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నారు. దేశంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంప్యూటింగ్ సామర్థ్యాన్ని ఏర్పాటు చేయాలని చూస్తున్న ప్రైవేట్ కంపెనీలకు ఈ ఫండ్ ద్వారా సబ్సిడీ ఇవ్వనుంది. అలాగే ఏఐ స్టార్టప్ లకు సీడ్ ఫండింగ్ కూడా ఇస్తుంది.



- ప్రధాని మోదీ గతేడాది ఏఐ మిషన్ ను ప్రకటించారు. ఈ మిషన్ దేశంలోని స్టార్టప్ లు మరియూ ఇన్నోవేటర్లకు మెరుగైన సౌకర్యాలను అందిస్తుందని పేర్కొన్నారు. ఈ మిషన్ ద్వారా వ్యవసాయం, ఆరోగ్యం, విద్యా రంగాలలో రూపొందించే ఏఐ అప్లికేషన్లను కేంద్రం ప్రోత్సహిస్తుంది.
- ఏఐ మిషన్ ద్వారా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ పరిశోధనలను కవర్ చేసే నాలుగు కీలక రంగాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారిస్తుంది. ఏఐ వినియోగం కోసం బెస్పోక్ చిప్ ల రూపకల్పనలో పని చేస్తున్న స్టార్టప్ లకు నిధులు సమకూర్చడం, ఏఐ వినియోగం కోసం భారతదేశంలో డేటా సెంటర్‌లను ఏర్పాటు చేయాలని చూస్తున్న ప్రైవేట్ కంపెనీలకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (VGF) అందించడం, అలాగే ప్రభుత్వంలో కంప్యూటింగ్ సామర్థ్యాన్ని పెంపొందించడం ఈ మిషన్ ప్రధాన ఉద్దేశం.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 4% డీఏ

- సార్వత్రిక ఎన్నికల ముంగిట మోదీ సర్కారు వివిధ వర్గాల ప్రజలకు ఊరటనిచ్చేలా పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనుదారులకు 4% డీఏ/డీఆర్‌ని పెంచింది. పెంచిన డీఏ/డీఆర్‌ని ఈ ఏడాది జనవరి నుంచే వర్తింపజేయనుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన మంత్రి మండలి సమావేశం ఇందుకు ఆమోదముద్ర వేసింది.




- తాజా నిర్ణయం వల్ల సుమారు 49.18 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 68 లక్షల మంది పింఛనుదారులకు ఏడాదిలో రూ.12,869 కోట్ల అదనపు ప్రయోజనం కలుగనుంది. ఇప్పటివరకు మూల వేతనంలో 46%గా ఉన్న డీఏ ప్రస్తుత 4% పెంపుతో 50శాతానికి చేరుతుంది. అందువల్ల ఉద్యోగుల ఇంటి అద్దె భత్యాన్నీ ప్రస్తుతం ఉన్న 27%, 18% 9% నుంచి వరుసగా 30%, 20%, 10%కి పెంచుతున్నట్లు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు.
- గ్రాట్యుటీ పరిమితిని రూ.20 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచారు. ఉద్యోగులకు లభించే వివిధ ప్రయోజనాలూ 25%మేర అదనంగా పెరగనున్నాయి. దీనివల్ల 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉద్యోగులు/పింఛనుదారులకు మొత్తం రూ.15వేల కోట్లు, అలవెన్సుల పెంపు కారణంగా మరో రూ.9,400 కోట్ల అదనపు లబ్ధి కలుగుతుందని కేంద్ర మంత్రి చెప్పారు.

## ఆసియాలో మొట్టమొదటి సర్టిఫైడ్ గ్రీన్ మున్సిపల్ బాండ్‌ను జారీ చేసిన వడోదర మున్సిపల్ కార్పొరేషన్

- ద్రవ మురుగునీటి నిర్వహణను మెరుగుపరచడానికి పారిస్ ఒప్పందంతో అనుసంధానించబడిన స్థిరమైన పట్టణాభివృద్ధిని ప్రోత్సహించే లక్ష్యంతో రూ. 100 కోట్ల విలువైన స్థిరమైన నీటి మౌలిక సదుపాయాల కోసం గుజరాత్ లోని వడోదర మున్సిపల్ కార్పొరేషన్ (VMC) ఆసియాలో మొట్టమొదటి సర్టిఫైడ్ గ్రీన్ మున్సిపల్ బాండ్‌ను జారీ చేసింది.
- అమృత్ 2.0 పథకం కింద ఆమోదించబడిన రూ. 1220.53 కోట్ల విలువైన 47 ప్రాజెక్టులకు రూ. 620.6 కోట్ల సహకారంతో రూ. 100 కోట్లను సమీకరించాలని VMC నిర్ణయించింది. షెర్ఖి మరియు అండర్‌లో 121 MLD మురుగునీటి శుద్ధి కర్మాగారాలు మరియు బిల్ వద్ద ఒక సహాయక పంపింగ్ స్టేషన్‌ను నిర్మించడానికి ఈ ఆదాయాన్ని వినియోగిస్తారు.
- ఈ ప్రాజెక్టులు గాలి మరియు నీటి నాణ్యతలో మెరుగుదలకు దోహదం చేస్తాయి, మురుగు నీటిని సేకరించడం, శుద్ధి చేయడం మరియు విడుదల చేయడం నీటిని పరిశ్రమ అవసరాలకు తిరిగి ఉపయోగించడం వలన మంచినీటిని ఆదా చేయడంలో సహాయపడుతుంది.గ్రీన్ మున్సిపల్ బాండ్ ద్వారా డబ్బును సేకరించడంలో విజయవంతమైతే, VMC కేంద్ర ప్రభుత్వం నుండి రూ. 10 కోట్ల నుండి రూ. 13 కోట్ల మధ్య ప్రోత్సాహకానికి కూడా అర్హత పొందుతుంది.

## భారతదేశం అప్పు రూ.160.69 లక్షల కోట్లు

- భారతదేశం యొక్క కేంద్ర ప్రభుత్వ అప్పులు 2023 డిసెంబర్ నాటికి రూ.160.69 లక్షల కోట్లకు చేరుకున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడించింది.గత సెప్టెంబర్ నాటికి రూ. 157.84 లక్షల కోట్లు ఉన్న అప్పులు డిసెంబర్ నాటికి మరింత పెరిగాయి. ఈ భారీ రుణభారంలో 25.9 శాతాన్ని రాబోయే ఐదేళ్లలో తీర్చాల్సి ఉంటుంది.2023 డిసెంబర్ నాటికి కేంద్ర ప్రభుత్వం యొక్క మొత్తం రుణభారం స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో 56.7 శాతానికి సమానం.
- రానున్న ఐదేళ్లలో (2024-29) రూ.41.24 లక్షల కోట్ల రుణాన్ని తిరిగి చెల్లించాల్సి ఉంటుంది.2023-24 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం రూ.7.12 లక్షల కోట్ల రుణం తీసుకోవాలని యోచిస్తోంది. 2023-24లో కేంద్ర ప్రభుత్వం రూ.6.71 లక్షల కోట్ల వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది.




## అగ్ని ప్రైమ్ ప్రయోగ పరీక్ష విజయవంతం!

✓ వ్యూహాత్మక రక్షణ సామర్థ్యాలను మరింత బలోపేతం చేసేలా కొత్త తరం బాలిస్టిక్ క్షిపణి 'అగ్ని ప్రైమ్' ను రాత్రి సమయంలో భారత్ విజయవంతంగా పరీక్షించింది. ఒడిశా తీరంలోని అబ్దుల్ కలాం దీవి నుంచి నింగిలోకి దూసుకెళ్లిన ఈ అణ్వస్త్ర సామర్థ్య క్షిపణి.. ప్రయోగ లక్ష్యాలన్నింటినీ అందుకొని సత్తా చాటింది.



అగ్ని ప్రైమ్ 1,000–2,000 కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగలదు. ఈ క్షిపణిని రాత్రివేళ విజయవంతంగా పరీక్షించినందుకుగాను వ్యూహాత్మక బలగాల కమాండ్ (ఎస్ఎఫ్ సీ), రక్షణ పరిశోధన–అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో)లతోపాటు సాయుధ బలగాలను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు.2023 జూన్‌లో కూడా భారత్ 'అగ్ని ప్రైమ్' ను రాత్రి సమయంలో విజయవంతంగా పరీక్షించింది.

## క్యాన్సర్‌పై పోరుకు స్వదేశీ సీఏఆర్ టీ-సెల్ థెరపీ

✓ క్యాన్సర్ చికిత్సకు తొలిసారి దేశీయంగా అభివృద్ధి చేసిన సీఏఆర్ టీ–సెల్ థెరపీని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రారంభించారు. ఐఐటీ బాంబేలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. "మానవాళికి ఈ చికిత్సా విధానం కొత్త ఆశలు కల్పించింది. మేక్ ఇన్ ఇండియాలో భాగంగా అతి తక్కువ ఖర్చుతో క్యాన్సర్‌ను ఎదుర్కొనేలా సీఏఆర్ టీ–సెల్ థెరపీని రూపొందించారు' అని రాష్ట్రపతి అన్నారు. ఈ జన్యు ఆధారిత చికిత్సా విధానాన్ని ఐఐటీ బాంబే, టాటా మెమోరియల్ సెంటర్ సంయుక్తంగా అభివృద్ధి చేశాయి. ఇందులో రోగి టీ–సెల్‌లను (రోగ నిరోధక వ్యవస్థలోని ఒక రకమైన కణాలు) సేకరించి.. క్యాన్సర్ కణాలపై దాడి చేసి, నాశనం చేసేలా ప్రయోగశాలలో వాటిని తీర్చిదిద్దుతారు. 'నెక్స్ సీఏఆర్19 సీఏఆర్ టీ–సెల్ థెరపీ' గా పిలిచే ఈ విధానం సాయంతో అనేక రకాల క్యాన్సర్‌లకు తక్కువ ధరల్లో సమర్థ చికిత్స అందించవచ్చు.

## తేజస్ ఎంకే1ఏ తొలి విహారం విజయవంతం

✓ తేజస్ ఎంకే1ఏ శ్రేణిలో రూపొందిన యుద్ధ విమానం ఎల్ఏ–5003 తన తొలి ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేసింది. పూర్తిస్థాయి స్వదేశీ పరిజ్ఞానంతో హిందుస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) ఈ యుద్ధ విమానాన్ని రూపొందించింది. బెంగళూరులోని ఆ సంస్థ ప్రాంగణం నుంచి టేకాఫ్ అయిన ఎల్ఏ–5003.. 18 నిమిషాల పాటు గాల్లో విహరించి సురక్షితంగా ల్యాండ్ అయింది. పైలట్ గ్రూప్ (విశ్రాంత) అధికారి కెప్టెన్ కె.కె.వేణుగోపాల్ ఈ విమానాన్ని నడిపారు. హెచ్ఏఎల్ ప్రయాణంలో ఇదో మైలురాయి అని ఆ సంస్థ సీఎండీ సి.బి.అనంతకృష్ణన్ అభివర్ణించారు. విమానం తయారీకి సహకరించిన రక్షణ శాఖ, వైమానికదళం, డీఆర్‌డీఓ సంస్థలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.



## స్కైరూట్ ఏరోస్పేస్ రాకెట్ స్టేజ్-2 పరీక్ష విజయవంతం

✓ హైదరాబాద్‌కు చెందిన స్టార్టప్ సంస్థ స్కైరూట్ ఏరోస్పేస్ నిర్వహించిన రాకెట్ స్టేజ్–2 పరీక్ష విజయవంతమైంది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్(షార్)లోని ప్రొపల్షన్ టెస్ట్‌బెడ్ వద్ద ఈ ప్రయోగం నిర్వహించినట్లు ఆ సంస్థ ప్రకటించింది. 85 సెకన్ల పాటు నిర్వహించిన ఈ పరీక్షలో రాకెట్ ఇంజిన్ 186 కిలోన్యూటన్‌ల థ్రస్ట్‌ను విడుదల చేసినట్లు పేర్కొంది. కలాం–250గా వ్యవహరించే ఈ ఇంజిన్ రాకెట్‌ను భూ వాతావరణం నుంచి అంతరిక్షంలోకి పంపించడంలో కీలకంగా వ్యవహరించనుందని ప్రకటనలో వెల్లడించింది.

## ఇస్రో జీరో ఆర్బిటల్ డెబ్రీ మిషన్ విజయవంతం

✓ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు చెందిన పీఎస్ఎల్వీ రాకెట్ మరో మైలురాయిని సాధించింది. ప్రయోగానంతరం భూకక్ష్యలో ఎలాంటి శకలాలకు తావులేని 'జీరో ఆర్బిటల్ డెబ్రీ మిషన్' ను విజయవంతంగా చేపట్టింది. పీఎస్ఎల్వీ ఆర్బిటల్

ఎక్స్‌పెరిమెంటల్ మాడ్యూల్–3 (పోయెమ్–3) మార్చి 21న భూ వాతావరణంలోకి ప్రవేశించి మండిపోయింది. ఫలితంగా ఆ రాకెట్ ప్రయోగం వల్ల కక్ష్యలో ఎలాంటి శకలాలు ఉత్పన్నం కాలేదని ఇస్రో పేర్కొంది. పీఎస్ఎల్వీ–సి58 రాకెట్‌ను ఈ ఏడాది జనవరి 1న ప్రయోగించారు. అది తనతోపాటు పంపిన ఉపగ్రహాలన్నింటినీ నిర్దేశిత కక్ష్యల్లోకి ప్రవేశపెట్టింది. అనంతరం ఆ రాకెట్‌లోని తుది దశ.. 'పోయెమ్–3' వేదికగా రూపాంతరం చెందింది. అందులోని సాధనాలన్నీ నెల రోజుల్లో ప్రయోగాలు పూర్తిచేశాయి. భూ వాతావరణ ప్రభావంతో అది క్రమంగా కిందకి దిగడం మొదలైంది. మార్చి 21న ఉత్తర పసిఫిక్ మహాసముద్రానికి ఎగువన వాతావరణంలోకి ప్రవేశించి మండిపోయింది.

## ఇస్రో 'పుష్పక' ప్రయోగం విజయవంతం

- ✓ అంతరిక్షంలో ప్రయోగించిన ఉపగ్రహాల్లోని విడిభాగాలు, వాటిని మోసుకెళ్లే వాహకనౌకల పునరుద్ధరణ దిశగా భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం (ఇస్రో) చేపడుతున్న ప్రయోగం మరోసారి విజయవంతమైంది. అంతరిక్ష యాత్రల ఖర్చును భారీగా తగ్గించుకోవడమే లక్ష్యంగా పునర్వినియోగ వాహకనౌకల (రీయూజబుల్ లాంచ్ వెహికిల్ ల్యాండింగ్ ఎక్స్‌పెరిమెంట్– ఆర్ ఎల్వీ ఎల్ఈఎక్స్) పనితీరును గతేడాది ఏప్రిల్‌లో పరిశీలించింది. ఇదే వాహనాన్ని ఆధునికీకరించి రూపొందించిన ఆర్ఎల్వీ ఎల్ ఈఎక్స్–02ను పరీక్షించారు. కర్ణాటకలోని చిత్రదుర్గ జిల్లా ఏరోనాటికల్ టెస్ట్‌రేంజ్ (ఆర్‌టీఆర్)లో చేపట్టిన ల్యాండింగ్ ప్రయోగం విజయవంతమైనట్లు ఇస్రో ప్రకటించింది.
- ✓ 'పుష్పక్' పేరుతో పిలిచే ఈ రెక్కల వాహనాన్ని భారతీయ నౌకాదళానికి చెందిన చినూక్ హెలికాప్టర్ ద్వారా తీసుకెళ్లి రన్‌వేకి నాలుగు కిలోమీటర్ల దూరం, 4.5 కిలోమీటర్ల ఎత్తులో జారవిడిచారు. అక్కడి నుంచి నిర్దేశిత మార్గంలో ఎలాంటి అవరోధాలు లేకుండా పుష్పక్ స్వతంత్రంగా రన్‌వేలో దిగింది. ఇందులో అమర్చిన బ్రేక్ ప్యారాచూట్, ల్యాండింగ్ గేర్ బ్రేక్స్, నోస్ వీల్ స్టీరింగ్ వ్యవస్థలను సమర్థంగా వినియోగించుకుంటూ సురక్షితంగా కిందకు దిగినట్లు ఇస్రో వెల్లడించింది.

### స్వదేశీ సాంకేతికతలో మైలురాయి

- ✓ అంతరిక్షం నుంచి తిరుగు ప్రయాణానికి కీలకమైన అతివేగ నియంత్రణ వ్యవస్థలను ఈ ప్రయోగం ద్వారా పరీక్షించారు. నేవిగేషన్, ల్యాండింగ్ గేర్, నియంత్రణ వ్యవస్థలను స్వదేశీ సాంకేతికతతో రూపొందించారు. ఆర్ఎల్వీ–ఎల్ఈఎక్స్–01లోవినియోగించిన హార్డ్‌వేర్ వ్యవస్థలన్నీ తాజా వాహనంలోనూ అమర్చగా, ఎయిర్‌ఫ్రేమ్ నిర్మాణం, ల్యాండ్ గేర్‌లను బరువులను మోయగలిగిన స్థాయిలో మెరుగుపరిచారు. కక్ష్యలోని ఉపగ్రహాలకు ఇంధనాన్ని అమర్చడం, వాటి వ్యవస్థల మరమ్మతులకు ఆర్ఎల్వీ ఎంతో ఉపయుక్తం కాగలదని ఇస్రో ప్రకటించింది. ఉపగ్రహాలు, వాహకనౌకల్లో వినియోగించే ఎలక్ట్రానిక్స్ ఉపకరణాల వ్యయాన్ని తగ్గించడంలో ఆర్ఎల్వీ కీలకపాత్ర వహిస్తుందని ఇస్రో అధిపతి డాక్టర్ ఎస్.సోమనాథ్ బెంగళూరులో వెల్లడించారు.

## ప్రప్రథమ 1500 హార్స్‌పవర్ ఇంజిన్ విజయవంతం

- ✓ భారత రక్షణ సామర్థ్యాలు మరింత బలోపేతమయ్యే దిశగా కీలక ముందడుగు పడింది. ప్రధాన యుద్ధట్యాంకుల కోసం దేశీయంగా అభివృద్ధి చేసిన ప్రప్రథమ 1500 హార్స్‌పవర్ ఇంజిన్‌ను తొలిసారిగా మైసూరులో విజయవంతంగా పరీక్షించినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది. దేశ సాంకేతిక సత్తాకు, రక్షణ సాంకేతికతల రంగంలో స్వావలంబన సాధనపై నిబద్ధతకు ఈ పరీక్ష నిదర్శనంగా నిలిచిందని తెలిపింది. దేశ రక్షణ సామర్థ్యాల్లో ఒక కొత్త యుగానికి ఇది నాంది పలికిందని పేర్కొంది.

## ప్రపంచంలోనే మొట్టమొదటి ఏఐ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్

- ✓ తాజాగా కృత్రిమ మేధతో రూపొందించిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్(ఏఐ చాట్‌బాట్) కూడా వచ్చేసింది. అమెరికాకు చెందిన టెక్ కంపెనీ కాగ్నిషన్ కృత్రిమ మేధ ఆధారిత సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ 'డెవిన్' ను రూపొందించింది. ఇది ప్రపంచంలోనే మొట్టమొదటి ఏఐ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. 'డెవిన్' ప్రముఖ ఏఐ కంపెనీలు నిర్వహించిన ప్రాక్టికల్ ఇంజినీరింగ్ ఇంటర్వ్యూలను విజయవంతంగా పూర్తి చేసిందని ఆ సంస్థ తెలిపింది. "ఒక ప్రాంప్ట్ ఇస్తే చాలు అలవోకగా కోడ్ రాసేస్తుంది. వెబ్‌సైట్లను క్రియేట్ చేస్తుంది. సాఫ్ట్‌వేర్‌ను సృష్టిస్తుంది అని డెవిన్ గురించి కంపెనీ పేర్కొంది. కష్టతరమైన ఇంజినీరింగ్ ప్రాజెక్టులకు సంబంధించిన ప్రణాళికలను అమలుచేయగల సామర్థ్యం 'డెవిన్' కు ఉందని వెల్లడించింది.

## జపాన్ చేపట్టిన తొలి ప్రైవేటు రాకెట్ ప్రయోగం విఫలం

- ✓ జపాన్ చేపట్టిన తొలి ప్రైవేటు రాకెట్ ప్రయోగం మధ్య జపాన్‌లోని వకయామా పర్వత ప్రాంతంలో కూలిపోయింది. టోక్యోకు చెందిన స్పేస్ వన్ సంస్థ నిర్మించిన కైరోస్ అనే రాకెట్ ప్రభుత్వ ఉపగ్రహాన్ని తీసుకొని నింగిలోకి ఎగసింది. ఆ వెంటనే కొద్ది క్షణాల్లోనే పేలుడుకు గురై అగ్నిగోళంలా మారింది. దీని శకలాలు పడిన వెంటనే అక్కడున్న నీటి స్ప్రింక్లర్లు పని చేయడంతో ప్రమాదం జరగలేదు. ఈ ప్రయోగం విజయవంతమైతే ఆ దేశంలో శాటిలైట్‌ను కక్ష్యలోకి ప్రవేశపెట్టిన తొలి ప్రైవేటు సంస్థగా ఇది రికార్డు సృష్టించేది. ప్రపంచ వ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న ఉపగ్రహ ప్రయోగ మార్కెట్లోకి అడుగుపెట్టాలని భావించిన జపాన్ తాజా వైఫల్యంతో కొంత నిరాశ చెందింది. ప్రస్తుతం కక్ష్యలో ఉన్న నిఘా ఉపగ్రహాల్లో సమస్యలు తలెత్తితే వెంటనే మరో దానిని నింగిలోకి పంపే ప్రక్రియను ఈ ప్రయోగంలో విశ్లేషించాలనుకుంది.




## ఇండియా - యుఎస్ మారిటైమ్ సెక్యూరిటీ ఎక్సర్‌సైజ్ 'సీ డిఫెండర్స్-2024'

- ✓ ఇండియన్ కోస్ట్ గార్డ్ మరియు యునైటెడ్ స్టేట్స్ కోస్ట్ గార్డ్ మధ్య సమగ్ర సముద్ర భద్రతా వ్యాయామం ' సీ డిఫెండర్స్ – 2024 మార్చి 7 నుండి 9 మధ్య పోర్ట్ బ్లెయిర్‌లో నిర్వహించబడింది. ఈ వ్యాయామం ఈ దేశాల కోస్ట్ గార్డ్ దళాల మధ్య సముద్ర సహకారం మరియు భద్రత చర్యను పెంపొందించే లక్ష్యంతో జరిగింది.
- ✓ ఈ వ్యాయామంలో కాలుష్య ప్రతిస్పందన ప్రదర్శనలతో సహా అనేక రకాల ఇతర ప్రదర్శనలను కూడా నిర్వహించారు. భారతీయ కోస్ట్ గార్డ్ నౌకలు మరియు విమానాలు సముద్రంలో చమురు చిందటం మరియు ఇతర పర్యావరణ ప్రమాదాలకు ప్రతిస్పందించడంలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాయి. అలానే చట్టవిరుద్ధ కార్యకలాపాలకు సంబంధించిన అనుమానిత నౌకలను తనిఖీ చేయడానికి విజిట్ బోర్డ్ సెర్చ్ అండ్ సీజర్ ఆపరేషన్ కూడా నిర్వహించారు.

## ఢిల్లీలో నేవల్ కమాండర్స్ కాన్ఫరెన్స్ 2024

- ✓ నేవల్ కమాండర్స్ కాన్ఫరెన్స్ 2024 మార్చి 05 నుండి 08 వరకు ఢిల్లీలో నిర్వహించబడింది. ఈ కాన్ఫరెన్స్ భారత సముద్ర భద్రతకు సంబంధించిన వ్యూహాత్మక, కార్యాచరణ మరియు పరిపాలనా విషయాలపై నావికాదళ కమాండర్‌లకు ఒక వేదిక అందిస్తుంది. ఈ కాన్ఫరెన్స్ ప్రారంభ సెషన్ **విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రమాదిత్యలో** జరిగింది. దీని ఫాలో-ఆన్ ప్రొసీడింగ్స్ 2024 మార్చి 07 మరియు 08 తేదీలలో న్యూ ఢిల్లీలో హైబ్రిడ్ ఫార్మాట్‌లో జరిగాయి. ఈ ప్రారంభ సెషన్‌కు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహించగా చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, డిఫెన్స్ సెక్రటరీ మరియు ఇతర సీనియర్లు మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ అధికారులు మరియు నౌకాదళ కమాండర్లు హాజరయ్యారు.
- ✓ నేవల్ కమాండర్ల సదస్సును ఈసారి హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహించారు.
- ✓ ఈ కాన్ఫరెన్స్‌లో భాగంగా, 08 మార్చి 2024న సాగర్ మంథన్ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నావికాదళ కమాండర్లు వివిధ థింక్ ట్యాంక్‌లతో ఇంటరాక్ట్ అయ్యారు. ఆత్మనిర్భర్త కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లడానికి మరియు రక్షణ ఉత్పత్తిలో స్వావలంబనను పెంపొందించడానికి ఎంఎస్ఎంఈలు, మరియు విద్యాసంస్థలతో ఇంటరాక్ట్ అయ్యారు

## 'ఆపరేషన్ సంకల్ప్'ను చేపట్టిన నౌకాదళం

- ✓ అరేబియా సముద్రంలో సాహసోపేతంగా వ్యవహరించి, సోమాలియా సముద్రపు దొంగల ఆటకట్టించిన భారత నౌకాదళం.. అక్కడి నుంచి 35 మంది ముష్కరులను ముంబయికి తీసుకువచ్చింది. 'ఆపరేషన్ సంకల్ప్' ను చేపట్టిన నౌకాదళం.. ఐఎన్ఎస్ కోల్‌కతా యుద్ధనౌకలో వీరిని తీసుకువచ్చి పోలీసులకు అప్పగించింది. పైరసీ నిరోధక చట్టం-2022 కింద ఈ దొంగలపై చర్యలు చేపట్టనున్నారు. వాణిజ్య నౌకలపై దాడుల్ని, సిబ్బంది అపహరణను అడ్డుకునేందుకు అరేబియా సముద్రంలో మోహరించిన ఐఎన్ఎస్ కోల్‌కతా నౌక మార్చి 15న ఎం.వి.రుయెన్ నౌకను రక్షించింది.

## భారత నౌకాదళంలోకి రెండు అత్యాధునిక యుద్ధనౌకలు

- ✓ భారత నౌకాదళం అమ్ములపొదిలోకి యాంటీ సబ్‌మెరైన్ వార్ఫేర్‌లో ఉపయోగించే రెండు అత్యాధునిక యుద్ధనౌకలు చేరాయి. వీటికి ఐఎన్ఎస్ అగ్రే, ఐఎన్ఎస్ అక్షయ్ అని పేర్లు పెట్టారు. ఈ కార్యక్రమంలో భారత వాయుసేన అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ వి.ఆర్.చౌధరి సతీసమేతంగా పాల్గొన్నారు. 77.6 మీటర్ల పొడవు, 10.5 మీటర్ల వెడల్పు ఉండే ఈ నౌకలు.. 25 నాట్స్ గరిష్ఠవేగంతో ప్రయాణిస్తాయి. తీర ప్రాంతాల్లో యాంటీ సబ్‌మెరైన్ ఆపరేషన్లలో పాల్గొనడంతో పాటు, మందుపాతరలు కనిపెట్టడం, నిఘా తదితర కార్యక్రమాలు నిర్వహిస్తాయి. దేశీయంగా 8 సబ్‌మెరైన్ వార్ఫేర్ షేలో వాటర్ క్రాఫ్ట్ (ఏఎస్‌డబ్ల్యూ ఎస్‌డబ్ల్యూసీ) నౌకలను భారత్ నిర్మిస్తోంది. ఈ ప్రాజెక్టులో భాగంగానే ఈ యుద్ధనౌకలు.. నౌకాదళంలోకి చేరాయి.

## భారత్-యూఎస్ సైనిక విన్యాసాలు 'టైగర్ ట్రయంఫ్ 2024'

✓ భారత్, యూఎస్ మధ్య రక్షణ బంధం మరింత బలోపేతం కోసం రెండు దేశాల మధ్య నిర్వహించే టైగర్ ట్రయంఫ్ యుద్ధ విన్యాసాలకు ఈ ఏడాది విశాఖపట్నం వేదికగా నిలిచింది.



తూర్పు నౌకాదళ ప్రధాన కేంద్రం విశాఖపట్నంలో జరిగిన టైగర్ ట్రయంఫ్'2024 యుద్ధ విన్యాసాల్లో ఇరు దేశాలకు చెందిన త్రివిధ దళాలు పాల్గొనున్నాయి. ఈ మేరకు యూఎస్‌కు చెందిన యూఎస్ ఎస్ సోమర్‌సెట్ యుద్ధ నౌకతో పాటు ల్యాండిరగ్ ఎయిర్ క్రాఫ్ట్‌లు, హెలికాప్టర్లు యూఎస్ మైరెన్ కార్ప్స్, ఎమ్మార్కెడ్ దళాలు ఈ విన్యాసాల్లో పాల్గొన్నాయి. ర్యాపిడ్ యాక్షన్ మెడికల్ టీమ్ (ఆర్ ఏఎంటీ) కూడా ఈ విన్యాసాల్లో పాల్గొంది.

✓ మార్చి 18 నుండి 25వ తేదీ వరకు హార్బర్ ఫేజ్ విన్యాసాలు జరిగాయి. ఇందులో రెండు దేశాల త్రివిధ దళాల శిక్షణ సందర్శనలు, క్రీడాపోటీలు, వివిధ అంశాలపై చర్చలు జరిగాయి. ఆ తర్వాత 26 నుంచి 31 వ తేదీ వరకు సీ ఫేజ్ విన్యాసాలు జరిగాయి. ఇందులో హ్యూమానిటేరియన్ అసిస్టెన్స్ అండ్ డిజాస్టర్ రిలీఫ్ (హార్డ్), యుద్ధ విన్యాసాలను విశాఖ సముద్ర తీరానికి 40 మైళ్ల దూరంలో నిర్వహించారు.

## భారతదేశం, మొజాంబిక్ మరియు టాంజానియా త్రైపాక్షిక వ్యాయామం IMT TRILAT-2024

✓ ఇండియా మొజాంబిక్ టాంజానియా (IMT) ట్రై లేటరల్ (TRILAT) వ్యాయామం రెండవ ఎడిషన్, 21-29 మార్చి 2024 వరకు టాంజానియాలోని జాంజిబార్ మరియు మొజాంబిక్ లోని మపుటో ఓడరేవులలో నిర్వహించారు.




✓ ఈ వ్యాయామంలో భారతదేశం నుండి INS Tir మరియు INS సుజాత ప్రాతినిధ్యం వహించాయి.

✓ IMT TRILAT వ్యాయామం మొదటి ఎడిషన్ అక్టోబర్ 2022లో టాంజానియాలోని దార్ ఎస్ సలామ్‌లో జరిగింది. ఈ ఏడాది జరిగింది రెండవ ఎడిషన్.

✓ ఈ వ్యాయామం రెండు దశల్లో నిర్వహించారు. మొదటిది హార్బర్ ఫేజ్, రెండవది సీ ఫేజ్

## న్యూఢిల్లీలో 'నౌసేనా భవన్' ను ప్రారంభించిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

✓ ఆధునిక సౌకర్యాలు మరియు అత్యాధునిక సాంకేతికతలతో కూడిన ఢిల్లీ కంటోన్మెంట్‌లో భారత నావికాదళానికి చెందిన అత్యాధునిక ప్రధాన కార్యాలయమైన 'నౌసేనా భవన్'ను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. సిడిఎస్ జనరల్ అనిల్ చౌహాన్, చీఫ్ ఆఫ్ నేవీ స్టాఫ్ అడ్మిరల్ ఆర్ హరి కుమార్, డిఆర్‌డిఓ ఛైర్మన్ డాక్టర్ సమీర్ వి కామత్ మరియు ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కొత్తగా నిర్మించిన నౌసేనా భవన్ ఢిల్లీ కంటోన్మెంట్ ఏరియాలో ఉంది.



✓ ఇంతకుముందు, నేవీ 13 వేర్వేరు ప్రదేశాల నుండి పనిచేసింది, దీనికి 'నౌసేనా భవన్' వంటి ఏకీకృత మరియు ఉద్దేశ్య-నిర్మిత సదుపాయం అవసరం అని రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.

## ఎన్‌సీసీలోకి 3 లక్షల క్యాడెట్లకు ఆమోదం

✓ నేషనల్ క్యాడెట్ కోర్ (ఎన్‌సీసీ)లోకి మరో మూడు లక్షల మంది క్యాడెట్లను తీసుకొనే విస్తరణ ప్రతిపాదనకు రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఆమోదం తెలిపారు. దేశవ్యాప్తంగా విద్యా సంస్థల నుంచి ఎన్‌సీసీ కోసం వస్తున్న డిమాండ్ ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నామని రక్షణ మంత్రిత్వశాఖ వర్గాలు తెలిపాయి. 1948లో కేవలం 20 వేల మంది క్యాడెట్లతో ప్రారంభమైన ఎన్‌సీసీలో ప్రస్తుతం 20 లక్షల మంది ఉన్నారు. ప్రస్తుత ప్రతిపాదన అమలైతే మరో మూడు లక్షలమంది అదనంగా చేరతారు. సైన్యం నుంచి పదవీ విరమణ చేసిన వారిని ఎన్‌సీసీ ఇన్‌స్ట్రక్టర్లుగా తీసుకొనే ప్రతిపాదన కూడా ఈ ప్రణాళికలో ఉందని మంత్రిత్వశాఖ వర్గాలు పేర్కొన్నాయి.

## 4 IAF యూనిట్లకు "ప్రెసిడెంట్ స్టాండర్డ్ & కలర్స్"ని అందజేసిన రాష్ట్రపతి

✓ హిందాన్‌లోని IAF స్టేషన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రతిష్ఠాత్మక ప్రెసిడెంట్ స్టాండర్డ్‌ను నెం. 45 స్క్వాడ్రన్ మరియు నం. 221 స్క్వాడ్రన్‌లకు మరియు 11 బేస్ రిపేర్ డిపో (BRD) మరియు 509 సిగ్నల్ యూనిట్ (SU)కి ప్రెసిడెంట్స్ కలర్స్‌ను ప్రదానం చేశారు.

✓ ప్రెసిడెంట్స్ స్టాండర్డ్ మరియు కలర్స్ అనేది ఏదైనా సైనిక విభాగానికి ఇచ్చే అత్యున్నత గౌరవం. IAF చరిత్రలో ఒకే వేడుకలో నాలుగు యూనిట్లు కలిసి ప్రదానం చేయడం ఇదే తొలిసారి.




## బోపన్న జంటకు మియామి ఓపెన్ డబుల్స్ టైటిల్

✓ భారత టెన్నిస్ వెటరన్ స్టార్ బోపన్న మియామి ఓపెన్ టైటిల్‌నూ సొంతం చేసుకున్నాడు. మాథ్యూ ఎబ్డెన్ (ఆస్ట్రేలియా)తో కలిసి అతను విజేతగా నిలిచాడు. పెద్ద వయసులో ఏటీపీ మాస్టర్స్ 1000 ఛాంపియన్‌గా నిలిచిన ఆటగాడిగా తన రికార్డు (నిరుడు ఇండియన్ వెల్స్ టైటిల్)ను 44 ఏళ్ల బోపన్న మెరుగుపరుచుకున్నాడు. ఈ విజయంతో ఏటీపీ డబుల్స్ ర్యాంకింగ్స్‌లో తిరిగి నంబర్‌వన్ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఫైనల్లో టాప్‌సీడ్ బోపన్న- ఎబ్డెన్ జంట 6-7 (3-7), 6-3, 10-6 తేడాతో రెండో సీడ్ డోడిగ్ (క్రొయేషియా)- ఆస్టిన్ (అమెరికా)పై గెలిచింది.



## అయిదోసారి ఐసీసీ ఎలైట్ ప్యానల్‌లో భారత అంపైర్ నితిన్ మేనన్

✓ భారత అంపైర్ నితిన్ మేనన్ అయిదోసారి ఐసీసీ ఎలైట్ ప్యానల్‌లో చోటు దక్కించుకున్నాడు. ఇండోర్‌కు చెందిన నితిన్ 2020లో తొలిసారి ప్యానల్‌లోకి వచ్చాడు. అప్పటి నుంచి భారత్ తరఫున కొనసాగుతున్న ఏకైక అంపైర్ గా నిలిచాడు. ఎస్ .వెంకట్రాఘవన్, ఎస్.రవి తర్వాత ఎలైట్ ప్యానల్‌లో చోటు దక్కించుకున్న ఘనత నితిన్‌దే. ఇప్పటిదాకా అతడు 23 టెస్టులు, 58 వన్డేలు, 41 టీ20లకు బాధ్యతలు నిర్వర్తించాడు. గతేడాది యాషెస్ సిరీస్‌కూ అంపైరింగ్ చేశాడు. మరోవైపు షర్‌ఫుద్దౌలా షాహిద్ (బంగ్లాదేశ్) కూడా ఎలైట్ ప్యానల్‌లోకి వచ్చాడు. బంగ్లా నుంచి ప్యానల్‌లో స్థానం సంపాదించిన తొలి అంపైర్ అతడే. ఇటీవల రిటైర్ అయిన మారిస్ ఎరాస్మస్ స్థానంలో అతడికి ఈ అవకాశం వచ్చింది. ఐసీసీ ఎలైట్ మ్యాచ్ రిఫరీ ప్యానల్ నుంచి క్రిస్ బ్రాడ్ చోటు కోల్పోయాడు. 2003 నుంచి రిఫరీగా ఉన్న బ్రాడ్ 123 టెస్టులు, 361 వన్డేలు, 135 టీ20లకు బాధ్యతలు చేపట్టాడు.



## ఎఫ్ఐహెచ్ అథ్లెట్ల కమిటీలో శ్రీజేష్

✓ అంతర్జాతీయ హాకీ సమాఖ్య నూతన ఎఫ్ఐహెచ్ అథ్లెట్ల కమిటీ సహ అధ్యక్షుడిగా భారత హాకీ వెటరన్ గోల్‌కీపర్ శ్రీజేష్ నియమితుడయ్యాడు. మరోవైపు చిలీ మహిళల హాకీ జట్టు క్రీడాకారిణి కమిలా కూడా సహ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టనుంది. ''అథ్లెట్ల ముందు' ' అనే విధానం కోసం ఈ ఇద్దరూ పని చేయనున్నారు. ఎఫ్ఐహెచ్ ఎగ్జిక్యూటివ్ బోర్డు, ఎఫ్ ఐహెచ్ కమిటీ, సలహా ప్యానెల్ తదితర వాటికి ఈ అథ్లెట్ల కమిటీ సలహాలిస్తుంది. అథ్లెట్ల ఆరోగ్యం, సంక్షేమం, డోపింగ్‌ను అరికట్టడం, కొత్త అభిమానులను ఆకర్షించడంలో కీలక పాత్ర పోషించడంతో పాటు అథ్లెట్ల తరఫున తగిన సూచనలను ఈ కమిటీ అందిస్తుంది.

## శ్రీజకు డబ్ల్యూటీటీ టైటిల్

✓ డబ్ల్యూటీటీ ఫీడర్ బీరుట్ టేబుల్ టెన్నిస్ (టీటీ) టోర్నీలో తెలుగమ్మాయి ఆకుల శ్రీజ గెలుపొందింది. లెబనాన్‌లోని బీరుట్‌లో జరుగుతున్న ఈ టోర్నీలో మహిళల సింగిల్స్‌లో శ్రీజ విజేతగా నిలిచింది. ఫైనల్లో శ్రీజ 6-11, 12-10, 11-5, 11-9తో సారా డి నట్టె (లగ్జెంబర్గ్)పై నెగ్గింది. శ్రీజ కెరీర్‌లో ఇది రెండో డబ్ల్యూటీటీ సింగిల్స్ టైటిల్. మహిళల డబుల్స్ ఫైనల్లో శ్రీజ- దియా చితాలె జోడీ 11-4, 9-11, 7-11, 6-11తో కెమ్- చెంగ్‌జు (హాంకాంగ్) జంట చేతిలో ఓడి రన్నరప్‌గా నిలిచింది.



## ఆస్ట్రేలియన్ గ్రాండ్‌ప్రి సైంజ్ సొంతం

✓ ఆస్ట్రేలియన్ గ్రాండ్‌ప్రి ఫార్ములావన్ టైటిల్‌ను ఫెరారీ డ్రైవర్ కార్లోస్ సైంజ్ కైవసం చేసుకున్నాడు. ఫైనల్ రేసులో సైంజ్ (25 పాయింట్లు) అగ్రస్థానంలో నిలిచాడు. లీక్లెర్క్ (ఫెరారీ, 19 పాయింట్లు), నోరిస్ (మెక్‌లారెన్, 15 పాయింట్లు), రెండు, మూడో స్థానాలు దక్కించుకున్నారు. పోల్ పొజిషన్‌లో మొదలుపెట్టిన వెర్‌స్టాపెన్ (రెడ్‌బుల్) కారు ఇంజిన్‌లో



మంటలు రేగడంతో రేసు మధ్యలో వైదొలిగాడు. దీన్ని అనుకూలంగా మార్చుకున్న సైంజ్ విజేతగా నిలిచాడు. సైంజ్‌కు కెరీర్‌లో ఇది మూడో గ్రాండ్‌ప్రి టైటిల్. మాజీ ప్రపంచ ఛాంపియన్ లూయిస్ హామిల్టన్ (మెర్సిడెజ్) కూడా కారులో సాంకేతిక ఇబ్బందితో రేసు నుంచి తప్పుకున్నాడు.

## సత్యన్ రికార్డు విజయం

✓ భారత స్టార్ టేబుల్ టెన్నిస్ ఆటగాడు సత్యన్ జ్ఞానశేఖరన్ రికార్డు విజయాన్ని అందుకున్నాడు. డబ్ల్యూటీటీ ఫీడర్ సిరీస్ టోర్నీలో విజేతగా నిలిచాడు. ఈ ఘనత సాధించిన భారత తొలి ఆటగాడిగా రికార్డు నెలకొల్పాడు. లెబనాన్‌లోని బీరూట్‌లో జరిగిన ఈ టోర్నీలో పురుషుల సింగిల్స్ ఫైనల్లో సత్యన్ 6-11, 11-7, 11-7, 11-4తో తోటి ఆటగాడు మానవ్ ఠక్కర్‌ను ఓడించాడు. పురుషుల డబుల్స్ ఫైనల్లో మానవ్- మానుష్ ఉత్పల్‌భాయ్ షా జోడీ 11-5, 7-11, 11-13, 12-14తో ఆండీ పెరీరా- జోర్గ్ కాంపోస్ (క్యూబా) జంట చేతిలో ఓడి రన్నరప్‌గా నిలిచింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో దియా చితాలె- మానుష్ షా జోడీ 11-6, 10-12, 11-6, 11-6తో మానవ్- అర్చన జంటపై నెగ్గి టైటిల్ సొంతం చేసుకుంది.



## పారిస్ ఒలింపిక్స్‌లో భారత పతాకధారిగా శరత్ కమల్

✓ పారిస్ ఒలింపిక్స్‌లో ఆచంట శరత్ కమల్ భారత పతాకధారిగా వ్యవహరించనున్నాడు. కామన్వెల్త్ క్రీడల ఛాంపియన్ శరత్‌ను ఈ ఏడాది జరిగే ఒలింపిక్స్‌కు పతాకధారిగా ఎంపిక చేసినట్లు భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) ప్రకటించింది. దిగ్గజ బాక్సర్ మేరీ కోమ్‌ను చెఫ్ డి మిషన్‌గా నియమించింది. "ఒలింపిక్ వేదికపై పోటీపడే భారత బృందం ఐక్యత, స్ఫూర్తికి ప్రతీక'' అని ఐఓఏ పేర్కొంది. ఇటీవలే భారత పురుషులు, మహిళల టీటీ జట్లు ర్యాంకింగ్ ఆధారంగా ఒలింపిక్స్‌కు అర్హత సాధించాయి. టీమ్ విభాగంలో విశ్వ క్రీడలకు క్వాలిఫై కావడం ఇదే తొలిసారి.



## ప్రపంచ బిలియర్డ్స్ హాల్ ఆఫ్ ఫేమ్ మ్యూజియంలో పంకజ్ అడ్వాణీకి చోటు

✓ భారత దిగ్గజ బిలియర్డ్స్ ఆటగాడు పంకజ్ అడ్వాణీకి అరుదైన గౌరవం దక్కింది. చైనాలోని షాంగ్రావో నగరంలో ఉన్న ప్రపంచ బిలియర్డ్స్ హాల్ ఆఫ్ ఫేమ్ మ్యూజియంలో పంకజ్ చోటు దక్కించుకున్నాడు. ఇటీవల బిలియర్డ్స్ లాంగ్‌ఫార్మాట్ టోర్నీలో సహచరుడు సౌరభ్ కొఠారిని ఓడించి అడ్వాణీ 26వ ప్రపంచ టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. "ప్రపంచ బిలియర్డ్స్ హాల్ ఆఫ్ ఫేమ్ మ్యూజియంలో చోటు దక్కించుకోవడం గొప్ప గౌరవంగా భావిస్తున్నా. కెరీర్ ఆసాంతం మద్దతు ఇచ్చిన అందరికి ఎంతో కృతజ్ఞతలు'' అని పంకజ్ చెప్పాడు. పంకజ్ ఖాతాలో 18 బిలియర్డ్స్, 8 స్నూకర్ ప్రపంచ టైటిళ్లు ఉన్నాయి.



## రెజ్లింగ్ అడ్‌హక్ కమిటీ రద్దు

✓ భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ)ను నడిపించేందుకు నియమించిన అడ్‌హక్ కమిటీని భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) రద్దు చేసింది. డబ్ల్యూఎఫ్ఐ సస్పెన్షన్ తొలగిన నేపథ్యంలో ఇక కమిటీతో అవసరం లేదని ఐఓఏ పేర్కొంది. దీంతో దేశంలో రెజ్లింగ్ క్రీడ నియంత్రణ డబ్ల్యూఎఫ్ఐ పరిధిలోకి రానుంది. వచ్చే నెలలో జరిగే ఒలింపిక్ క్వాలిఫయింగ్ ఈవెంట్ల కోసం సెలక్షన్ ట్రయల్స్ విజయవంతంగా నిర్వహించడం కూడా తమ నిర్ణయానికి కారణమని ఐఓఏ చెప్పింది. నిరుడు డబ్ల్యూఎఫ్ఐని క్రీడల మంత్రిత్వ శాఖ సస్పెండ్ చేసిన అనంతరం అడ్‌హక్ కమిటీని ఏర్పాటు చేశారు. మరోవైపు డబ్ల్యూఎఫ్ఐపై తాను విధించిన సస్పెన్షన్‌ను ప్రపంచ రెజ్లింగ్ సమాఖ్య (యూడబ్ల్యూడబ్ల్యూ) ఫిబ్రవరిలోనే ఎత్తివేసింది. డబ్ల్యూఎఫ్ఐ మాజీ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్‌కు సన్నిహితుడైన సంజయ్ సింగ్ అధ్యక్షుడుగా ఉండడాన్ని బజరంగ్ పునియా, వినేశ్ ఫొగాట్ సహా కొందరు రెజ్లర్లు వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. అయితే డబ్ల్యూఎఫ్ఐపై విధించిన సస్పెన్షన్‌ను క్రీడా మంత్రిత్వ శాఖ ఇప్పటివరకు తొలగించలేదు.

## డబ్ల్యూపీఎల్ విజేత ఆర్సీబీ

✓ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) టైటిల్‌ను సొంతం చేసుకుంది. అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా జరిగిన ఫైనల్లో ఢిల్లీ క్యాపిటల్స్‌ను 8 వికెట్ల తేడాతో ఓడించిన ఆర్సీబీ.. తొలిసారి ట్రోఫీని ముద్దాడింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్.. ఆర్సీబీ బౌలర్ల జోరుకు 113 పరుగులకే కుప్పకూలింది.




✓ ఆర్సీబీ బౌలర్లలో శ్రేయాంక పాటిల్ 4 వికెట్లతో అదరగొట్టగా.. మోలినెక్స్ 3, ఆశ శోభన 2 రెండో వికెట్లు పడగొట్టారు. అనంతరం 114 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కేవలం రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది.

**ఆరెంజ్ క్యాప్ విజేత పెర్రీ**

✓ ఈ సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆర్సీబీ ఆల్‌రౌండర్ ఎల్లీస్ పెర్రీ ఆరెంజ్ క్యాప్ హోల్డర్‌గా నిలిచింది. దీంతో ఆమెకు రూ. 5 లక్షల ప్రైజ్ మనీ లభించింది. ఓవరాల్‌గా ఈ సీజన్‌లో 9 మ్యాచ్‌లు ఆడిన పెర్రీ.. 347 పరుగులు చేసింది.

**పర్పుల్ క్యాప్ విజేత శ్రేయంక**

✓ అదేవిధంగా అత్యధిక ఈ ఏడాది సీజన్‌లో వికెట్లు తీసిన ఆర్సీబీ స్పిన్నర్ శ్రేయంక పాటిల్ పర్పుల్ క్యాప్ హోల్డర్‌గా నిలిచింది. దీంతో ఆమెకు రూ. 5 లక్షల ప్రైజ్ మనీ లభించింది. ఓవరాల్‌గా ఈ సీజన్‌లో 9 మ్యాచ్‌లు ఆడిన శ్రేయంక.. 13 వికెట్లు పడగొట్టింది.

| మిగితా అవార్డులు |
|---|
| ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్–దీప్తి శర్మ |
| ఎమర్జింగ్ ప్లేయర్ – శ్రేయాంక పాటిల్ (బెంగళూరు) |
| మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్ – దీప్తి శర్మ (యూపీ) |
| బెస్ట్ క్యాచ్ ఆఫ్ ద టోర్నీ – సజన సజీవన్ (ముంబై) |
| ఫెయిర్ ప్లే టీమ్ – రాయల్ చాలెంజర్స్ బెంగళూరు |

## రంజీ ట్రోఫీ విజేత ముంబయి

✓ వాంఖడే స్టేడియంలో జరిగిన రంజీ ట్రోఫీ ఫైనల్లో ముంబయి 90 ఏళ్ల రంజీ చరిత్రలో 48వ సారి ఫైనల్ ఆడి ట్రోఫీని సొంతం చేసుకుంది. విదర్భకు పరాజయం తప్పలేదు. 38 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో ఓవర్‌నైట్ స్కోరు 248/5తో అయిదో రోజు బ్యాటింగ్ కొనసాగించిన విదర్భ 368 పరుగులకు ఆలౌటైంది. హర్ష్ దూబె (ఓవర్‌నైట్ 11)తో కలిసి ఇన్నింగ్స్‌ను కొనసాగించిన అక్షయ్ వాద్కర్ (ఓవర్‌నైట్ 56) తొలి సెషనంతా ముంబయికి వికెట్ దక్కనివ్వలేదు.



✓ హర్ష్ దూబె (65; 128 బంతుల్లో 5×4, 2×6) రాణించాడు. ముంబయి బౌలర్లలో తనుష్ కొటియాన్ నాలుగు వికెట్లు పడగొట్టగా.. ముషీర్, తుషార్ దేశ్‌పాండే చెరో రెండు వికెట్లు చేజిక్కించుకున్నారు. తొలి ఇన్నింగ్స్‌లో ముంబయి 224 పరుగులు చేయగా.. విదర్భ 105 పరుగులకే కుప్పకూలింది. ముంబయి రెండో ఇన్నింగ్స్‌లో 418 పరుగులు చేసింది.

✓ ముషీర్ ఖాన్‌కు 'ప్లేయర్ ద మ్యాచ్' అవార్డు లభించింది. తనుష్ కొటియాన్ 'ప్లేయర్ ఆఫ్ ద టోర్నీ' అవార్డును అందుకున్నాడు. రంజీ ట్రోఫీ టైటిల్ గెలిచిన ముంబయి జట్టుకు ముంబయి క్రికెట్ సంఘం (ఎంసీఏ) రూ.5 కోట్లు నగదు బహుమతి ప్రకటించింది.

✓ ముంబయి వెటరన్ ఫాస్ట్‌బౌలర్ ధవళ్ కులకర్ణి ఇన్నింగ్స్ ముగిసింది. విదర్భతో రంజీ ఫైనలే కెరీర్‌లో అతడికి చివరి ఫస్ట్‌క్లాస్ మ్యాచ్. విదర్భ చివరి వికెట్ అతడికే దక్కడం విశేషం. 35 ఏళ్ల కులకర్ణి భారత జట్టు తరఫున 12 వన్డేలు, రెండు టీ20 మ్యాచ్‌లు ఆడాడు.

## ఐసీసీ టెస్టు బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో నం.1 అశ్విన్

✓ ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌లో సత్తాచాటిన భారత ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ నంబర్‌వన్ ర్యాంకు సొంతం చేసుకున్నాడు. ఐసీసీ ప్రకటించిన టెస్టు బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో తోటి బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రాను వెనక్కి నెట్టి అశ్విన్ అగ్రస్థానం సాధించాడు. బుమ్రా రెండు, రవీంద్ర జడేజా ఏడో స్థానాల్లో నిలిచారు. ధర్మశాల టెస్టులో సెంచరీతో అదరగొట్టిన కెప్టెన్ రోహిత్‌శర్మ బ్యాటింగ్ జాబితాలో అయిదు స్థానాలు మెరుగై ఆరో ర్యాంకు సాధించాడు. రెండు ర్యాంకులు మెరుగైన ఓపెనర్ యశస్వి జైస్వాల్ ఎనిమిదో స్థానంలో నిలిచాడు. విరాట్ కోహ్లి తొమ్మిదో ర్యాంకులో ఉన్నాడు. ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో జడేజా, అశ్విర్ వరుసగా తొలి రెండు స్థానాల్లో కొనసాగుతున్నారు.



## ఫ్రెంచ్ ఓపెన్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నీ భారత్ సొంతం

✓ భారత అగ్రశ్రేణి డబుల్స్ క్రీడాకారులు సాత్విక్ సాయిరాజు–చిరాగ్ శెట్టి ఫ్రెంచ్ ఓపెన్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నీ కైవసం చేసుకున్నారు.




✓ ఈ జోడీ రెండోసారి టైటిల్ నెగ్గింది. టోర్నీలో ఫైనల్ చేరిన భారత ద్వయం.. తుది పోరులో 21–11, 21–17తో లీ జె హుయ్ – యాంగ్ పొ సువాన్ (చైనీస్ తైపీ) జంటను ఓడించింది. ప్రపంచ నంబర్‌వన్ సాత్విక్–చిరాగ్ జోడీ 2022లోనూ ఈ టోర్నీలో విజేతగా నిలిచింది. ఒక సూపర్ సిరీస్ టోర్నీలో రెండుసార్లు ఈ జంట విజేతగా నిలవడం ఇదే తొలిసారి. సాత్విక్–చిరాగ్‌లకు ఇది ఎనిమిదో సూపర్ సిరీస్ టైటిల్.

## చరిత్ర సృష్టించిన భారత టీటీ జట్లు

✓ `భారత పురుషుల, మహిళల టేబుల్ టెన్నిస్ జట్లు చరిత్ర సృష్టించాయి. తొలిసారి ఒలింపిక్స్‌కు అర్హత సాధించాయి. ప్రపంచ టీమ్ ఛాంపియన్‌షిప్స్ పారిస్ ఒలింపిక్స్‌కు చివరి అర్హత ఈవెంట్. ఆ తర్వాత ఏడు స్థానాలు మిగిలాయి. దీంతో ప్రపంచ ర్యాంకింగ్స్ ఆధారంగా జట్లకు ఒలింపిక్ అర్హత కల్పించారు. మహిళల ఈవెంట్లో భారత్ (13వ ర్యాంకు)తో పాటు పోలెండ్ (12), స్వీడన్ (15), థాయ్‌లాండ్ పారిస్ క్రీడలకు అర్హత సాధించాయి.

పురుషుల విభాగంలో క్రొయేషియా (12), భారత్ (15), స్లొవేనియా (11) బెర్తులు సొంతం చేసుకున్నాయి. ''ఎట్టకేలకు భారత్ టీమ్ విభాగంలో ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది.

## ఖేలో ఇండియా యూనివర్శిటీ గేమ్స్ 2023: 71 పతకాలతో అగ్రస్థానంలో చండీగఢ్ విశ్వవిద్యాలయం

- ✓ దేశంలోని ఏడు ఈశాన్య రాష్ట్రాలలో జరిగిన ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్ 2024 ఫిబ్రవరి 29న ముగిశాయి.
- ✓ చండీగఢ్ విశ్వవిద్యాలయం మొత్తం 71 పతకాలతో 32 బంగారు, 18 రజతాలు, 21 కాంస్యాలు) అగ్రస్థానంలో నిలిచింది.
- ✓ మొదటి ఐదు స్థానాలలో నిలిచిన విశ్వ విద్యాలయాలు

| విశ్వవిద్యాలయం | స్వర్ణం | రజతం | కాంస్యం | మొత్తం |
|---|---|---|---|---|
| 1.చండీగఢ్ విశ్వవిద్యాలయం | 32 | 18 | 21 | 71 |
| 2.లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ, | 20 | 14 | 8 | 42 |
| 3.గురునానక్ దేవ్ యూనివర్సిటీ | 12 | 20 | 19 | 51 |
| 4.పంజాబ్ విశ్వవిద్యాలయం | 12 | 12 | 16 | 40 |
| 5.జైన్ యూనివర్సిటీ, కర్ణాటక | 12 | 7 | 6 | 25 |

## సర్ రిచర్డ్ హ్యాడ్లీ మెడల్ అందుకున్న అత్యంత పిన్న వయస్కుడుగా రచిన్ రవీంద్ర

- ✓ 24 ఏళ్ళ న్యూజీలాండ్ యువ బ్యాట్స్‌మెన్ రచిన్ రవీంద్ర, సర్ రిచర్డ్ హ్యాడ్లీ పతకాన్ని గెలుచుకున్న అతి పిన్న వయస్కుడిగా నిలిచారు. గత ఏడాది మార్చిలో జట్టులోకి ప్రవేశించిన తర్వాత, రవీంద్ర భారతదేశంలో జరిగిన వన్డే ప్రపంచ కప్‌లో మూడు సెంచరీలు మరియు రెండు అర్ధ సెంచరీలతో సహా 64 సగటుతో 578 పరుగులు చేశాడు.



- ✓ రవీంద్ర 2023 సంవత్సరానికి ఐసీసీ ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికయ్యాడు.
- ✓ సర్ రిచర్డ్ హ్యాడ్లీ మెడల్ అనేది న్యూజిలాండ్ అత్యుత్తమ ఆటగాడికి అందించే వార్షిక అవార్డు. ఈ అవార్డు 2011 నుండి ఏటా అందిస్తున్నారు. న్యూజీలాండ్ ఉత్తమ మహిళా క్రికెటర్ కోసం 2023 నుండి డెబ్బీ హాక్లీ మెడల్ అందిస్తున్నారు.

## ఖేలో ఇండియా రైజింగ్ టాలెంట్ ఐడెంటిఫికేషన్ (కీర్తి) కార్యక్రమం ప్రారంభం

- ✓ కేంద్ర క్రీడా మంత్రిత్వశాఖ కొత్తగా ఖేలో ఇండియా రైజింగ్ టాలెంట్ ఐడెంటిఫికేషన్ (కీర్తి) కార్యక్రమాన్ని మార్చి 12న ప్రారంభించింది. 9 మరియు 18 సంవత్సరాల మధ్య ఉన్న పాఠశాల పిల్లలను లక్ష్యంగా చేసుకుని, దేశ వ్యాప్తంగా ఈ పథకం అమలు చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని చండీగఢ్‌లోని సెక్టార్ 7 స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో కేంద్రమంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ ప్రారంభించారు.

## 700 వికెట్లు తీసిన తొలి పేసర్‌గా జేమ్స్ అండర్సన్

- ✓ ఇంగ్లండ్ పేసర్ జేమ్స్ అండర్సన్ టెస్ట్ క్రికెట్ చరిత్రలో 700 వికెట్లు తీసిన మొదటి బౌలరుగా నిలిచాడు. అలానే స్పిన్నర్లు ముత్తయ్య మురళీధరన్ మరియు షేన్ వార్న్‌లతో కలిసి ప్రపంచ క్రికెట్‌లో 700 టెస్ట్ వికెట్లు తీసిన మూడవ బౌలర్‌గా అవతరించాడు.




- ✓ ఇటీవలే మార్చి 9న ధర్మశాలలో భారత్ జట్టుతో జరిగిన ఐదవ మరియు ఆఖరి టెస్టులో 3వ రోజు సందర్భంగా కుల్దీప్ యాదవ్‌ను అవుట్ చేయడం ద్వారా ఈ 700 టెస్ట్ వికెట్ల మైలురాయిని సాధించాడు. అండర్సన్ ఈ ఘనతను తన 187వ టెస్టులో సాధించాడు.

## జాతీయ మహిళల హాకీ విజేత హరియాణా

- ✓ జాతీయ సీనియర్ మహిళల హాకీ చాంపియన్‌షిప్‌ను హరియాణా సొంతం చేసుకుంది. మార్చి 23వ తేదీ జరిగిన ఫైనల్లో షూటౌట్ ద్వారా హరియాణా 3–0తో ఆతిథ్య మహారాష్ట్రను ఓడించింది. నిర్ణీత సమయంలో ఇరు జట్లు 1–1 గోల్స్‌తో సమంగా నిలిచాయి. హరియాణా తరఫున దీపిక పెనాల్టీ కార్నర్ ద్వారా గోల్ సాధించగా...మహారాష్ట్ర తరఫున అక్షత గోల్‌తో స్కోరు సమం చేసింది. షూటౌట్‌లో హరియాణా ప్లేయర్లలో నవనీత్ కౌర్, ఉష, సోనిక స్కోర్ చేయగా... మహారాష్ట్ర ప్లేయర్లలో ప్రియాంక, ఆకాంక్ష, రుతుజ గోల్ చేయడంలో విఫలమయ్యారు.

## ఇండియన్ వెల్స్ మాస్టర్స్ సిరీస్ టోర్నీ (టెన్నిస్) చాంపియన్స్ అల్‌కరాజ్, స్వియాటెక్

- ✓ ప్రతిష్టాత్మక ఇండియన్ వెల్స్ ఓపెన్ మాస్టర్స్ సిరీస్-1000 టోర్నీలో పురుషుల సింగిల్స్‌లో డిఫెండింగ్ చాంపియన్ కార్లోస్ అల్ కరాజ్ (స్పెయిన్) టైటిల్ నిలబెట్టుకోగా... మహిళల సింగిల్స్‌లో ప్రపంచ నంబర్‌వన్ ఇగా స్వియాటెక్ (పోలాండ్) రెండోసారి విజేతగా నిలిచింది. కాలిఫోర్నియాలో జరిగిన ఫైనల్స్‌లో ప్రపంచ రెండో ర్యాంకర్ అల్‌కరాజ్ 7–6 (7/5), 6–1తో ప్రపంచ నాలుగో ర్యాంకర్ డానిల్ మెద్వెదెవ్ (రష్యా)ను ఓడించగా... స్వియాటెక్ 6–4, 6–0తో మరియా సాకరి (గ్రీస్)పై గెలిచింది.
- ✓ 2016లో జొకోవిచ్ తర్వాత ఇండియన్ వెల్స్ టోర్నీని వరుసగా రెండేళ్లు సాధించిన ప్లేయర్‌గా అల్‌కరాజ్ నిలిచాడు. అల్‌కరాజ్ కెరీర్‌లో ఇది ఐదో మాస్టర్స్ సిరీస్ టైటిల్.




## 17 మందికి మహిళా పురస్కారాలు

- ✓ మహిళా దినోత్సవం సందర్భంగా 2024 ఏడాదికి రాష్ట్ర ప్రభుత్వం వివిధ రంగాల్లోని 17 మంది మహిళలకు అవార్డులు ప్రకటించింది. వివరాలను మహిళాశిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ తెలిపారు.ఈ అవార్డు కింద రూ.లక్ష నగదు బహుమతి ఇస్తారు. అవార్డులు అందించేందుకు ఆ శాఖ సంచాలకులు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. టీమ్ పురస్కారాలకు లుక్మా కమ్యూనిటీ కిచెన్, మహిళా భద్రత కింద దక్షిణ మధ్య రైల్వే మహిళా రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్‌లోని శక్తిటీమ్ ఎంపికయ్యాయి.

అవార్డులకు ఎంపికైనవారు

| కేటగిరీ | అవార్డు గ్రహీతలు |
|---|---|
| సేంద్రీయ | ఏకచక్రపురం రైతు ఉత్పత్తిదారుల సంస్థ |
| వ్యవసాయం | డైరెక్టర్ సీహెచ్ పుష్ప |
| క్రీడలు | టి.చికిత, కుడుముల లోకేశ్వరి |
| సాహిత్యం | డాక్టర్ ముక్తేవి భారతి, దేవనపల్లి వీణావాణి, సురయా జబీన్ |
| విద్య | డాక్టర్ సరోజన బండ |
| హస్తకళలు | బినా కేశవరావు |
| సామాజికరంగం | గుర్రాల సరోజ, జమీలా నిషత్ |
| ప్రత్యేక కేటగిరీ | అరిపిన జయలక్ష్మి |
| నృత్యం | భాగ్యలక్ష్మి, ప్రొఫెసర్ అరుణ భిక్షు |
| పేరిణి నాట్యం | సునీల |
| బోనాల కోలాటం | బండి రాములమ్మ, జి.నీల |
| డప్పు ఆర్టిస్ట్ | మట్టాడి సరవ్వ |

## దాజీకి గ్లోబల్ అంబాసిడర్ అవార్డు



- ✓ రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం కన్హా శాంతివనంలోని ధ్యాన మందిరంలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన ప్రపంచ ఆధ్యాత్మిక మహోత్సవంలో పాల్గొన్న ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ 'గ్లోబల్ అంబాసిడర్ ఆఫ్ పీస్ బిల్డింగ్ అండ్ ఫెయిత్ ఇన్ ది కామన్వెల్త్' అవార్డును దాజీకి అందించారు. 160 దేశాల్లో సహజమార్గ ధ్యానాన్ని ప్రవేశపెట్టి 50 లక్షల మందికి పైగా అభ్యాసకుల జీవితాలను ప్రభావితం చేసినందుకుగాను దాజీకి ఈ అవార్డు లభించింది. ఈ సందర్భంగా మాట్లాడిన ఉపరాష్ట్రపతి దాజీ నిబద్ధత, మానవీయ హృదయం, లోతైన అవగాహనతో కూడిన సేవ వారసత్వాన్ని సృష్టిస్తుందని అన్నారు.

## 24 మంది రచయితలకు సాహిత్య అకాడమీ పురస్కారాలు ప్రధానం

- ✓ తెలుగు రచయిత టి.పతంజలి శాస్త్రి సహా 24 మంది దిల్లీలో సాహిత్య అకాడమీ పురస్కారాలు స్వీకరించారు. 2023 సంవత్సరానికి గానూ కవిత్వంలో 9 మంది, నవలారచనలో ఆరుగురు, చిన్నకథల విభాగంలో అయిదుగురు వీటిని పొందారు. ఆంగ్ల రచయిత నీలమ్ శరణ్ గౌర్, హిందీ నవలా రచయిత సంజీవ్ కూడా పురస్కారాలను స్వీకరించారు. ఈ సందర్భంగా జ్ఞానపీఠ్ గ్రహీత, ఒడియా రచయిత్రి ప్రతిభా రే మాట్లాడుతూ– భాష అభివృద్ధి చెందనిదే ఏ సంస్కృతి కూడా దీర్ఘకాలం మనజాలదన్నారు. పురస్కారం కింద ఒక్కొక్కరికి తామ్ర పత్రంతో పాటు రూ.లక్ష చొప్పున బహుమతి అందజేశారు.

## భారత్‌కు మీజిల్స్, రుబెల్లా ఛాంపియన్ అవార్డు

- ✓ భారత్‌కు ప్రతిష్ఠాత్మక మీజిల్స్, రుబెల్లా ఛాంపియన్ అవార్డు లభించింది. తట్టు (మీజిల్స్), రుబెల్లా వంటి అంటువ్యాధులను రూపుమాపడంలో భారత్ చేసిన కృషికిగాను ఈ అవార్డు లభించినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ ఓ ప్రకటనలో తెలిపింది. అమెరికా వాషింగ్టన్‌లోని రెడ్‌క్రాస్ సంస్థ ప్రధాన కార్యాలయంలో భారత రాయబారి సుప్రియా రంగనాథన్ ఈ అవార్డును అందుకున్నారు. ఈ అంటువ్యాధుల మరణాలను అరికట్టేందుకు ప్రయత్నిస్తున్న ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ), అమెరికన్ రెడ్ క్రాస్ సంస్థలతో పాటు వివిధ సంస్థలు సంయుక్తంగా ఈ అవార్డును అందిస్తున్నాయి.

- ''తట్టు, రుబెల్లాను నియంత్రించడంలో భారత్ అద్భుతమైన ప్రగతిని సాధించింది. ప్రజారోగ్యం పట్ల భారత్‌కు ఉన్న నిబద్ధతను, చిన్నారుల్లో అంటువ్యాధుల వ్యాప్తిని అరికట్టడంలో భారత నాయకత్వాన్ని ఈ అవార్డు కొనియాడుతుంది' అని ఆరోగ్యశాఖ పేర్కొంది. దేశంలో ఈ అంటువ్యాధులను నియంత్రించే దిశగా చేసిన ప్రయత్నాల ఫలితంగా గత ఏడాదిలో 50 జిల్లాల్లో ఒక్క తట్టు కేసు, 226 జిల్లాల్లో ఒక్క రుబెల్లా కేసు కూడా బయటపడలేదని ప్రకటనలో వివరించింది.

## బాలీవుడ్ దర్శకురాలు జోయా అఖ్తర్ కు భారత్-బ్రిటన్ అచీవర్స్ అవార్డు

- ప్రముఖ బాలీవుడ్ దర్శకురాలు జోయా అఖ్తర్, బ్రిటిష్ ఇండియన్ చెఫ్ అస్మాఖాన్‌లు ప్రతిష్ఠాత్మక ఇండియా–బ్రిటన్ అచీవర్స్ అవార్డును కైవసం చేసుకున్నారు. ''ది ఫ్యూచర్ ఆఫ్ ఎడ్యుకేషన్' ' పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో 2024గానూ సాహిత్యం, సామాజిక అంశాల్లో జోయా అఖ్తర్, కళలు, సంస్కృతి, వినోద రంగానికి సంబంధించి అస్మాఖాన్‌లకు ఈ పురస్కారం ప్రదానం చేశారు. ద్వైపాక్షిక విద్యా సంబంధాల బలోపేతమే లక్ష్యంగా గతేడాది నుంచి నేషనల్ ఇండియన్ స్టూడెంట్స్ అండ్ అలమ్నయ్ యూనియన్(ఎన్ఐఎస్ఏయూ), భారత్–బ్రిటిష్ కౌన్సిల్, బ్రిటన్ వ్యాపార వాణిజ్య విభాగం సంయుక్తంగా అవార్డును అందజేస్తున్నాయి.




## మిచెల్ తలగ్రాండ్‌కు 2024 అబెల్ ప్రైజ్

- నార్వేజియన్ అకాడమీ ఆఫ్ సైన్స్ అండ్ లెటర్స్ 2024 అబెల్ బహుమతిని ఫ్రెంచ్ నేషనల్ సెంటర్ ఫర్ సైంటిఫిక్ రీసెర్చ్ (CNRS), పారిస్, ఫ్రాన్స్‌కు చెందిన మిచెల్ తలగ్రాండ్‌కు ప్రదానం చేసింది. తలగ్రాండ్ 'గణిత భౌతిక శాస్త్రం, గణాంకాలలో అత్యుత్తమ అనువర్తనాలతో సంభావ్యత సిద్ధాంతం, క్రియాత్మక విశ్లేషణలకు అతని అద్భుతమైన సహకారానికి' ఈ ప్రతిష్ఠాత్మక బహుమతిని అందుకున్నాడు.



**అబెల్ బహుమతి వివరాలు**

- గణిత శాస్త్రంలో అత్యుత్తమ సాధనకు ప్రదానం చేయబడిన అత్యంత ప్రతిష్ఠాత్మక బహుమతులలో ఒకటి. ఇది1902లో ప్రారంభించబడింది.నార్వేజియన్ గణిత శాస్త్రవేత్త నీల్స్ హెన్రిక్ అబెల్ పేరు మీద ఈ ప్రతిష్ఠాత్మక బహుమతి నామకరణం చేయబడింది.

## ప్రతిష్ఠాత్మక ఐఏఏ గోల్డెన్ కంపాస్ అవార్డును అందుకున్న తొలి భారతీయుడు శ్రీనివాసన్ కె.స్వామి

- ఆర్‌కె స్వామి హన్సా గ్రూపు ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ శ్రీనివాసన్ కె.స్వామి (సుందర్ స్వామి) ప్రపంచ ప్రతిష్ఠాత్మక ఐఏఏ గోల్డెన్ కంపాస్ అవార్డును అందుకున్నారు. మలేషియాలోని పెనాంగ్‌లో జరిగిన 45వ ఐఏఏ వరల్డ్ కాంగ్రెస్‌లో పెనాంగ్ గవర్నర్ తున్ అహ్మద్ ఫుజి అబ్దుల్ రజాక్ చేతులమీదుగా ఈ అవార్డు తీసుకున్నారు.



- మార్కెటింగ్, ప్రకటనలు, మీడియా పరిశ్రమలో ప్రపంచ స్థాయిలో గణనీయమైన కృషి చేసిన వారికి ఈ అవార్డు అందజేస్తారు. అయితే ఒక భారతీయుడుకి ఈ అవార్డు దక్కడం ఇదే తొలిసారి. ఇంతకుముందు ఈ అవార్డును అందుకున్న వారిలో షెల్లీ లాజరస్ (ఛైర్మన్ ఎమెరిటస్, ఓగిల్వీ అండ్ మాథర్), పాల్ పోల్‌మన్ (సీఈఓ, యూనిలీవర్), పాల్ రోస్సీ (ప్రెసిడెంట్, ఎకనామిస్ట్ గ్రూప్), మార్క్ ప్రిచర్డ్ (చీఫ్ బ్రాండ్ ఆఫీసర్, ప్రొక్టర్ & గాంబుల్), ఆండ్రూ రాబర్ట్‌సన్ (ప్రెసిడెంట్ & సీఈఓ, బీబీడీఓ) ఉన్నారు.
- శ్రీనివాసన్ కె.స్వామి ఆర్‌కె స్వామి లిమిటెడ్ కంపెనీ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. ఆయన 2023–24 ఆర్థిక సంవత్సరానికి ఆడిట్ బ్యూరో ఆఫ్ సర్క్యులేషన్(ఏబీసీ) ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంకు ఉత్తమ ఎయిర్‌పోర్ట్ అవార్డు

- బెంగళూరులోని కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం వరుసగా రెండో ఏడాది కూడా ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమ విమానాశ్రయంగా అవార్డు పొందింది. ఎయిర్‌పోర్ట్స్ కౌన్సిల్ ఇంటర్నేషనల్ (ఏసీఐ) అందించే ఈ ఎయిర్‌పోర్ట్ సర్వీస్ క్వాలిటీ అవార్డును 2023 సంవత్సరానికి గాను ప్రపంచ వ్యాప్తంగా 'బెస్ట్ ఎయిర్‌పోర్ట్ ఎట్ అరైవల్స్' కేటగిరిలో దక్కించుకుంది.
- ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు ప్రయాణీకులకు ఆనందదాయకమైన రాకపోకలను అందించడంలో బెంగళూరు విమానాశ్రయం తిరుగులేని నిబద్ధతకు నిదర్శనం. సమర్థవంతమైన ఇమ్మిగ్రేషన్, కస్టమ్స్ క్లియరెన్స్, బ్యాగేజ్ క్లెయిమ్ వంటి అంశాలలో సులభతరమైన యాక్సెస్ ఆధారంగా ఈ అవార్డు దక్కించుకుంది.
- కెంపేగౌడ విమానాశ్రయంతో పాటుగా తిరువనంతపురం అంతర్జాతీయ విమానాశ్రయం, అబుదాబిలోని జాయెద్

ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ కూడా ఈ అవార్డులను దక్కించుకున్నాయి. వీటిలో పాటుగా మరో నాలుగు భారతీయ విమానాశ్రయాలు కూడా వివిధ విభాగాల్లో ఈ అవార్డులు అందుకున్నాయి. వీటిలో ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఢిల్లీ), ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయం (ముంబై), రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (హైదరాబాద్) మరియు చండీగర్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ఉన్నాయి.

- ✓ ఎయిర్‌పోర్ట్ సర్వీస్ క్వాలిటీ (ASQ) ప్రోగ్రామ్ అనేది ఎయిర్‌పోర్ట్స్ కౌన్సిల్ ఇంటర్నేషనల్ యొక్క వార్షిక సర్వే. మొత్తం 31 విమానాశ్రయాలలో ఈ సర్వే నిర్వహించగా వీటిలో ఆసియా-పసిఫిక్ నుండి 27 మరియు మధ్యప్రాచ్యం నుండి 4 విమానాశ్రయాలు ఉన్నాయి.

## తొలి నేషనల్ క్రియేటర్స్ అవార్డులను అందజేసిన ప్రధాని

- ✓ ప్రధాని నరేంద్ర మోదీ తొలి నేషనల్ క్రియేటర్స్ అవార్డులను విజేతలకు అందజేశారు. ఈ అవార్డుల వేడుక న్యూఢిల్లీలోని భారత్ మండపంలో మార్చి 8న నిర్వహించబడింది.
- ✓ తొలి నేషనల్ క్రియేటర్స్ అవార్డుల కోసం ప్రభుత్వం దరఖాస్తు కోరగా 20 విభిన్న కేటగిరీలలో 1.5 లక్షలకు పైగా నామినేషన్లు వచ్చాయి. వీరిలో పబ్లిక్ వోటింగ్ ఆధారంగా ముగ్గురు అంతర్జాతీయ సృష్టికర్తలతో సహా 23 మంది విజేతలను నిర్ణయించారు. ఉత్తమ కథకుడి అవార్డుతో సహా ఇరవై విభాగాలలో ఈ అవార్డు అందించబడింది.

| |
|---|
| బెస్ట్ ఇంటర్నేషనల్ క్రియేటర్ అవార్డు : కిరీ పాల్ (టాంజానియా), డ్రూ హిక్స్ (అమెరికా), కాసాండ్రా మే స్పిట్‌మన్ (జర్మనీ) |
| న్యూ ఇండియా ఛాంపియన్ అవార్డు : అభి మరియు న్యూ |
| ఉత్తమ కథకురాలి అవార్డు : కీర్తికా గోవిందసామి |
| డిస్రప్టర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు : రణవీర్ అల్లాబాడియా |
| గ్రీన్ ఛాంపియన్ అవార్డు : పంక్తి పాండే (మిషన్ లైఫ్ సందేశం కోసం) |
| ఉత్తమ సృజనాత్మక అవార్డు : జయ కిషోరి (సామాజిక మార్పు కోసం) |
| అత్యంత ప్రభావవంతమైన అగ్రి సృష్టికర్త : లక్ష్య దాబాస్ |
| కల్చరల్ అంబాసిడర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు : మైథిలీ ఠాకూర్ |
| ఉత్తమ ప్రయాణ సృష్టికర్త అవార్డు : కమియా జానీ (కర్లీ టేల్స్) |
| టెక్ క్రియేటర్ అవార్డు : గౌరవ్ చౌదరి (టెక్నికల్ గురూజీ) |
| స్వచ్ఛతా అంబాసిడర్ అవార్డు : మల్హర్ కలాంబే (క్లీన్ అప్ డ్రైవ్‌ల కోసం) |
| హెరిటేజ్ ఫ్యాషన్ ఐకాన్ అవార్డు : జాన్వీ సింగ్ |
| బెస్ట్ క్రియేటివ్ క్రియేటర్- ఫిమేల్ అవార్డు : శ్రద్ధా |
| బెస్ట్ క్రియేటివ్ క్రియేటర్- మేల్ : ఆర్జే రౌనక్ |
| ఫుడ్ కేటగిరీలో ఉత్తమ సృష్టికర్త అవార్డును కబితాస్ కిచెన్ గెలుచుకుంది. |
| విద్యా విభాగంలో ఉత్తమ సృష్టికర్త అవార్డును నమన్ దేశ్‌ముఖ్ అందుకున్నారు. |
| ఉత్తమ ఆరోగ్యం మరియు ఫిట్‌నెస్ సృష్టికర్త అవార్డును అంకిత్ బైయన్ పురియా అందించారు. |
| గేమింగ్ క్రియేటర్ అవార్డును నిశ్చయ్ (ట్రిగ్గర్డ్ ఇన్సాన్) అందుకున్నారు. |
| ఉత్తమ మైక్రో క్రియేటర్ అవార్డును అరిడామన్ అందుకున్నారు. |
| ఉత్తరాఖండ్‌కు చెందిన పియూష్ పురోహిత్ ఉత్తమ నానో సృష్టికర్త అవార్డు అందుకున్నారు. |
| బోట్ వ్యవస్థాపకుడు మరియు సీఈఓ అయిన అమన్ గుప్తాకు బెస్ట్ సెలబ్రిటీ క్రియేటర్ అవార్డు లభించింది. |

## రికెన్ యమమోటోకు 2024 ప్రిట్జ్‌కర్ ఆర్కిటెక్చర్ ప్రైజ్

- ✓ ప్రముఖ జపనీస్ ఆర్కిటెక్ట్ రికెన్ యమమోటో 2024 ఏడాదికి గాను ప్రిట్జ్‌కర్ ఆర్కిటెక్చర్ ప్రైజ్ గెలుచుకున్నారు. ప్రిట్జ్‌కర్ ఆర్కిటెక్చర్ ప్రైజ్ ఆర్కిటెక్చర్ రంగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డుగా పరిగణించబడుతుంది. రికెన్ యమమోటో ఈ అరుదైన గౌరవాన్ని అందుకున్న 9వ జపనీస్ ఆర్కిటెక్ట్‌గా నిలిచాడు. ఈ అవార్డు యోకోసుకా మ్యూజియం ఆఫ్ ఆర్ట్ నిర్మాణం కోసం ఆయన అందుకున్నారు. ఇది ప్రపంచంలోని ప్రముఖ నిర్మాణ పురస్కారాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. దీనిని తరచుగా ఆర్కిటెక్చర్ నోబెల్ బహుమతి అని పిలుస్తారు. ఈ అవార్డు గ్రహీతకు $100,000 యూఎస్ డాలర్ల ప్రైజ్ మనీ, సైటేషన్ సర్టిఫికేట్ మరియు ఒక కాంస్య పతకం అందిస్తారు.




## నేషనల్ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్ విజేతగా యతిన్ భాస్కర్

- ✓ హర్యానాకు చెందిన యతిన్ భాస్కర్ దుగ్గల్ నేషనల్ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్ 2024 లో ప్రథమ బహుమతి సాధించాడు. ఇదే పోటీలో తమిళనాడుకు చెందిన వైష్ణ పిచ్చై రెండవ బహుమతిని గెలుచుకోగా, రాజస్థాన్‌కు చెందిన కనిష్క శర్మ మూడవ బహుమతిని గెలుచుకున్నారు.
- ✓ మార్చి 6న న్యూఢిల్లీలోని పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో జరిగిన నేషనల్ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్ 2024 ముగింపు వేడుకలలో ఈ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మరియు కేంద్ర క్రీడలు మరియు యువజన వ్యవహారాల మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ పాల్గొన్నారు.




## కాంగో తొలి మహిళా ప్రధానిగా జుడిత్

✓ ఆఫ్రికా దేశమైన కాంగోలో తొలిసారిగా మహిళా ప్రధానమంత్రిగా జుడిత్ సుమిన్వ నియమితులయ్యారు. గతంలో ఆమె ప్రణాళికా శాఖ మంత్రిగా పనిచేశారు. ఈ మేరకు ఆ దేశ అధ్యక్షుడు ఫెలిక్స్ షిసెకెడి నిర్ణయం తీసుకున్నారు. రువాండా దేశంతో సరిహద్దును పంచుకుంటున్న కాంగో తూర్పు ప్రాంతంలో ఖనిజ సంపద అధికం. దీనికోసం గతకొన్నేళ్లుగా రెండు దేశాల్లో హింస చెలరేగుతూనే ఉంది. ఈ హింస కారణంగా ఇప్పటివరకు 70లక్షల మంది నిరాశ్రయులయ్యారని, ప్రపంచంలోనే తీవ్ర మానవతా సంక్షోభంగా ఇది నిలిచిందని ఐక్యరాజ్య సమితి నివేదిక తెలిపింది. ఈ సమయంలో ప్రధానిగా మహిళా నాయకురాలు బాధ్యతలు చేపట్టడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.



## ఐరాస సెక్రటరీ జనరల్ ప్రత్యేక ప్రతినిధిగా కమల్ కిశోర్


✓ జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ(ఎన్‌డీఎంఏ) ఉన్నతాధికారి కమల్ కిశోర్ (55).. ఐక్యరాజ్యసమితి(ఐరాస) సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ ప్రత్యేక ప్రతినిధిగా నియమితులయ్యారు. విపత్తు ముప్పు తగ్గించే విషయాల్లో ఆయన సెక్రటరీ జనరల్‌కు సలహాలివ్వనున్నారు.

## ఇండోనేసియా అధ్యక్షుడిగా ఆ దేశ రక్షణమంత్రి ప్రబోవో సుబియాంతో

✓ ఇండోనేసియాలో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ఆ దేశ రక్షణమంత్రి ప్రబోవో సుబియాంతో గెలుపొందినట్లు వెలువడిన ఫలితాలు నిర్ధారించాయి. ఆయనతో పోటీ పడిన ఇద్దరు మాజీ గవర్నర్లు ఫలితాలను కోర్టులో సవాలు చేయనున్నట్లు ప్రకటించారు. ఎన్నికల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయన్నది వారి ఆరోపణ. ఇండోనేసియా పూర్వ నియంతృత్వ పాలకులతో సంబంధం గల సుబియాంతో 58.6 శాతం ఓట్లను సాధించారు. జకార్తా మాజీ గవర్నర్ అనీస్ బస్వేదన్ 24.9 శాతం, మధ్య జావా మాజీ గవర్నర్ గంజర్ ప్రణోవో 16.5 శాతం ఓట్లను సాధించినట్లు జనరల్ ఎలక్షన్ కమిషన్ ప్రకటించింది.

## పాలస్తీనా ప్రధానిగా ముస్తఫా

✓ పాలస్తీనా అథారిటీకి కొత్త ప్రధాని నియమితులయ్యారు. తన వద్ద సుదీర్ఘ కాలంగా సలహాదారుగా ఉన్న మొహమ్మద్ ముస్తఫాను కొత్త ప్రధానిగా నియమిస్తూ అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్ నిర్ణయం తీసుకున్నారు. పాలస్తీనా అథారిటీలో సంస్కరణల కోసం ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో ఈ నియామకాన్ని చేపట్టారు. ఆర్థికవేత్త అయిన ముస్తఫా అమెరికాలోని వాషింగ్టన్ యూనివర్సిటీలో చదువుకున్నారు. పాలస్తీనా విమోచన సంస్థ (పీఎల్‌వో)లో సభ్యుడిగా ఉన్నారు. ప్రపంచ బ్యాంకులో పలు హోదాల్లో పనిచేశారు. ఇజ్రాయెల్‌పై దాడి అనంతరం ప్రధానిగా ఉన్న మొహమ్మద్ తన పదవికి రాజీనామా చేశారు.



## రెండోసారి పాక్ అధ్యక్షుడిగా జర్దారీ

✓ పాకిస్థాన్ 14వ అధ్యక్షుడిగా పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పీపీపీ) సహ ఛైర్మన్ ఆసిఫ్ అలీ జర్దారీ ఎన్నికయ్యారు. అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలో 68 ఏళ్ల జర్దారీ విపక్ష సున్నీ ఇత్తెహాద్ కౌన్సిల్ (ఎస్ఐసీ) సమర్థించిన మహమ్మద్ ఖాన్ అచక్‌జాయ్ (75)పై విజయం సాధించారు. అధికార పాకిస్థాన్ ముస్లింలీగ్-నవాజ్ (పీఎంఎల్-ఎన్), పీపీపీ కూటమి అభ్యర్థిగా బరిలో దిగిన జర్దారీకి జాతీయ అసెంబ్లీ, ప్రావిన్సుల్లో 229 ఓట్లు రాగా, ప్రత్యర్థికి 109 ఓట్లు వచ్చాయి. 2008-13 మధ్య కాలంలోనూ ఈ బాధ్యతలు నిర్వహించారు. అంతేకాదు రెండు సార్లు అధ్యక్ష పదవిని నిర్వహించనున్న తొలి పౌర అధ్యక్షుడు కూడా.



## అరుణాచల్ సీఎం పెమా ఖండూ ఏకగ్రీవం

✓ అరుణాచల్‌ప్రదేశ్‌లో ముఖ్యమంత్రి పెమా ఖండూ, ఉప ముఖ్యమంత్రి చౌనా మే సహా 10 మంది భాజపా అభ్యర్థులు శాసనసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నామినేషన్ల ఉపసంహరణకు గడువు ముగియడంతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పవన్‌కుమార్ సైన్ విలేకరుల సమావేశంలో ఈ విషయం వెల్లడించారు. తవాంగ్ జిల్లా ముక్తో నియోజకవర్గం నుంచి ఖండూ ఒక్కరే నామినేషన్ వేశారు. ఆరు చోట్ల ఇలా ఒక్కొక్క నామినేషన్ రాగా, నాలుగుచోట్ల ప్రత్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో 10 మంది ఎలాంటి పోటీ లేకుండా విజేతలయ్యారు. ఖండూ అసెంబ్లీకి ఎన్నిక కావడం ఇది నాలుగోసారి.



## ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ జాతీయ అధ్యక్షురాలిగా జోయ్‌శ్రీ దాస్ వర్మ

✓ ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఎల్ఓ) 41వ జాతీయ అధ్యక్షురాలిగా జోయ్‌శ్రీ దాస్ వర్మ బాధ్యతలు స్వీకరించారు. 2024-25 ఏడాదికి ఆమె ఈ హోదాలో కొనసాగుతారు. ఈశాన్య భారతానికి గౌరవ కాన్సుల్‌గా వర్మను ఇజ్రాయెల్ నియమించుకుంది. కాప్రో మేనేజ్ మెంట్ సొల్యూషన్స్‌కు డైరెక్టర్‌గా వర్మ వ్యవహరిస్తున్నారు.

## హరియాణా నూతన సీఎంగా నాయబ్ సింగ్ సైనీ

✓ హరియాణా నూతన ముఖ్యమంత్రిగా భాజపా ఎంపీ (కురుక్షేత్ర), పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నాయబ్ సింగ్ సైనీ (54) ప్రమాణస్వీకారం చేశారు. ఆయనతోపాటు మరో అయిదుగురు మంత్రులుగా ప్రమాణం చేశారు. వారిలో భాజపా నేతలు కన్వర్ పాల్, మూల్ చంద్ శర్మ, జై ప్రకాశ్ దలాల్, బన్వరీలాల్, స్వతంత్ర ఎమ్మెల్యే రంజిత్ సింగ్ చౌతాలా ఉన్నారు. రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో వీరందరి చేత హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రమాణం చేయించారు. అంతకుముందు ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తన పదవికి రాజీనామా చేయడంతో ఈ పరిణామం చోటుచేసుకుంది.




**సైనీ రాజకీయ ప్రస్థానం**

✓ సైనీ 1996లో భాజపాలో తన ప్రస్థానాన్ని మొదలుపెట్టారు. పార్టీలో పలు పదవులు చేపట్టారు. 2014లో నారాయణ్‌గఢ్ నుంచి ఎన్నికై అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2016లో రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కురుక్షేత్ర స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిపై ఏకంగా 3.83లక్షల మెజార్టీతో విజయం సాధించారు. గతేడాది అక్టోబరులో భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులయ్యారు. హరియాణా ఓబీసీల్లో సైనీల జనాభా దాదాపు 8 శాతం. కురుక్షేత్ర, హిస్సార్, అంబాలా, రేవాడీ జిల్లాల్లో వీరి ప్రాబల్యం ఎక్కువ.

✓ 90 స్థానాలున్న హరియాణా అసెంబ్లీలో భాజపాకు 41 మంది ఎమ్మెల్యేలుండగా.. జననాయక్ జనతా పార్టీ (జేజేపీ)కి 10 మంది సభ్యులున్నారు. కాంగ్రెస్‌కు 30, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ లోక్ దళ్, హరియాణా లోక్‌హిత్ పార్టీకి చెరొక సభ్యుడు ఉన్నారు. ఏడుగురు స్వతంత్ర ఎమ్మెల్యేల్లో ఆరుగురు భాజపాకు మద్దతు ఇస్తున్నారు.

## రాజ్యసభకు సుధామూర్తి

✓ ప్రముఖ విద్యావేత్త, 'ఇన్ఫోసిస్' సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి సతీమణి సుధామూర్తి రాజ్యసభకు నామినేట్ అయ్యారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమెను ఎగువసభకు నామినేట్ చేసినట్లు ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. మహిళా దినోత్సవం రోజున ఈ ప్రకటన వెలువడటం విశేషం. పలు రంగాల్లో సుధామూర్తి విశేష కృషిని ఈ సందర్భంగా ప్రధాని కొనియాడారు. "సామాజిక సేవ, దాతృత్వం, విద్యతోపాటు విభిన్న రంగాల్లో సుధామూర్తి చేసిన కృషి అపారం, స్ఫూర్తిదాయకం. ఆమె రాజ్యసభకు రావడం 'నారీశక్తి' కి బలమైన నిదర్శనం' అని మోదీ ఆకాంక్షించారు.



✓ 73 ఏళ్ల సుధామూర్తి ప్రస్తుతం 'మూర్తి ట్రస్ట్' కు ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. పలు పుస్తకాల రచయిత్రిగా, విద్యావేత్తగా, వితరణశీలిగా దేశవ్యాప్తంగా సుపరిచితురాలు. ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్‌లో వృత్తి జీవితాన్ని ప్రారంభించిన ఆమె.. పలు అనాథాశ్రమాలను నెలకొల్పారు. గ్రామీణాభివృద్ధికి, విద్యావ్యాప్తికి కృషి చేస్తున్నారు. కర్ణాటకలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్లు, గ్రంథాలయ వసతులు కల్పించారు. సుధామూర్తి సేవలకు గుర్తింపుగా 2006లో పద్మశ్రీ, 2023లో పద్మభూషణ్ పురస్కారాలతో కేంద్ర ప్రభుత్వం సత్కరించింది.

## అసోచామ్ అధ్యక్షుడిగా సంజయ్ నాయర్

✓ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2024-25) అసోచామ్ అధ్యక్షుడిగా సంజయ్ నాయర్ బాధ్యతలు చేపట్టారు. సోరిన్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్‌కు ఛైర్మన్ ఈయన. అసోచామ్ అధ్యక్షుడిగా స్పైస్ జెట్ ఛైర్మన్, ఎండీ అజయ్ సింగ్ పదవీ కాలం ముగియడంతో.. ఆయన స్థానంలోకి సంజయ్ నాయర్ వచ్చారు. 'సిటీ గ్రూపులో 25 ఏళ్ల,



కేకేఆర్‌లో 14 ఏళ్లు సహా అంతర్జాతీయ ఆర్థిక, కేపిటల్ మార్కెట్లలో నాలుగు దశాబ్దాల పని అనుభవం నాయర్‌కు ఉంది. ఆయన భార్య ఫల్గుణి నాయర్‌తో కలిపి స్థాపించిన నైకాలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టరుగా కూడా నాయర్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

## మైక్రోసాఫ్ట్ విండోస్ అధిపతిగా పవన్ దావులూరి

- ✓ మైక్రోసాఫ్ట్ విండోస్, సర్ఫేస్‌కు కొత్త అధిపతిగా ఐఐటీ మద్రాస్ పూర్వ విద్యార్థి పవన్ దావులూరి నియమితులయ్యారు. ఈ బాధ్యతల్లో ఉన్న పనోస్ పనయ్ గతేడాది అమెజాన్‌కు వెళ్లడంతో తాజా నియామకం చోటు చేసుకుంది. అంతక్రితం విండోస్, సర్ఫేస్ గ్రూప్‌లను విడదీసి, వాటికి వేర్వేరు అధిపతులను మైక్రోసాఫ్ట్ నియమించింది. సర్ఫేస్‌కు దావులూరి, విండోస్ విభాగానికి మైఖేల్ పరాఖిన్ నేతృత్వం వహించేవారు. అయితే పరాఖిన్ 'కొత్త అవకాశాల' వైపు వెళ్లాలని భావిస్తున్న నేపథ్యంలో విండోస్, సర్ఫేస్.. రెండు విభాగాల బాధ్యతలనూ దావులూరికే అప్పగించారు. ఇప్పుడు కార్పొరేట్ ప్రోడక్ట్ చీఫ్‌గా ఆయన వ్యవహరిస్తారు. 23 ఏళ్లుగా మైక్రోసాఫ్ట్‌లోనే ఈయన పనిచేస్తున్నారు.



- ✓ సత్యనాదెళ్ల, పిచాయ్ సరసన: అమెరికా టెక్ దిగ్గజాలకు నాయకత్వ హోదాలో పనిచేస్తున్న భారతీయ సంతతి వ్యక్తులైన సుందర్ పిచాయ్, సత్య నాదెళ్ల తదితరుల సరసన దావులూరి కూడా చేరినట్లయింది. నేరుగా మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్లకే దావులూరి రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. యూనివర్సిటీ ఆఫ్ మేరీలాండ్‌లో గ్రాడ్యుయేషన్ అనంతరం మైక్రోసాఫ్ట్‌లో రిలయబిలిటీ కాంపోనెంట్ మేనేజర్‌గా పవన్ చేరారు.

## సీఐఐ దక్షిణ ప్రాంత ఛైర్‌పర్సన్‌గా డాక్టర్ ఆర్.నందిని

- ✓ భారతీయ పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) దక్షిణ ప్రాంత ఛైర్‌పర్సన్‌గా డాక్టర్ ఆర్.నందిని బాధ్యతలు చేపట్టారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఆమె ఈ హోదాలో పనిచేస్తారు. చంద్ర టెక్స్‌టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థకు ఆమె ఎండీగా ఉన్నారు. సీఐఐలో ఎంతో కాలంగా ఆమె క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం కాగ్నిజెంట్ ఫౌండేషన్ బోర్డు డైరెక్టర్‌గా, టిడ్కోలో స్వతంత్ర డైరెక్టర్ గా పనిచేస్తున్నారు. గతంలో ఎన్ఐటీ-తిరుచ్చి బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ లో సభ్యురాలిగా ఉన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సీఐఐ సదరన్ రీజియన్ డిప్యూటీ ఛైర్మన్‌గా థామస్ జాన్ ముత్తూట్ నియమితులయ్యారు. ఆయన ప్రస్తుతం ముత్తూట్ ఫిన్‌కార్ప్ సీఎండీగా పనిచేస్తున్నారు.



## ఐబీఏ ఛైర్మన్‌గా ఎంవీ రావు

- ✓ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎండీ, సీఈఓగా ఉన్న ఎంవీ రావును ది ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఏబీఏ) ఛైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఐబీఏ మేనేజింగ్ కమిటీ సమావేశమై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ దినేశ్ కుమార్, ఇండియన్ బ్యాంక్ ఎండీ, సీఈఓ ఎస్ఎల్ జైన్, సిటీ యూనియన్ బ్యాంక్ ఎండీ, సీఈఓ ఎన్.కమకోడిలను వైస్ ఛైర్మన్లుగా ఎన్నుకుంది. బ్యాంక్ ఆఫ్ బహ్రెయిన్ అండ్ కువైట్ కంట్రీ హెడ్, సీఈఓ మాధవ్ నాయర్‌ను గౌరవ కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు ఐబీఏ ఒక ప్రకటనలో తెలిపింది.



## కేంద్ర ప్రభుత్వ కొత్త అధికార ప్రతినిధిగా షెఫాలీ బి.శరణ్

- ✓ కేంద్రప్రభుత్వ కొత్త అధికార ప్రతినిధిగా ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ (ఐఎస్ఎస్) సీనియర్ అధికారి షెఫాలీ బి.శరణ్ నియమితులయ్యారు. ఈ మేరకు సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ ఉత్తర్వులు జారీచేసింది. 1990 ఐఎస్ఎస్ బ్యాచ్‌కు చెందిన షెఫాలీ.. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ)కి ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్‌గా సేవలు అందించనున్నారు. ప్రస్తుతం ఈ స్థానంలో ఉన్న మనీశ్ దేశాయ్ ఈనెల 31న పదవీ విరమణ పొందనున్నారు. షెఫాలీ గతంలో ఎన్నికల సంఘానికి, ఆర్థిక శాఖకు అధికార ప్రతినిధిగా పనిచేశారు. మరోవైపు ఆల్ ఇండియా రేడియో (ఏఐఆర్) డైరెక్టర్ జనరల్‌గా సీనియర్ ఐఎస్ఎస్ అధికారి మౌషామి చక్రవర్తి నియమితులయ్యారు.



## ప్రసార భారతి ఛైర్మన్‌గా నవనీత్ కుమార్

- ✓ ప్రసార భారతి ఛైర్మన్‌గా విశ్రాంత ఐఏఎస్ అధికారి నవనీత్ కుమార్ సెహగల్ నియమితులయ్యారు. ఛైర్మన్‌గా ఉన్న సూర్యప్రకాశ్ పదవి కాలం 2020లో ముగియడంతో అప్పటినుంచి ఈ పోస్టు ఖాళీగా ఉంది. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అధ్యక్షత సమావేశమైన కమిటీ ప్రసారభారతి నూతన ఛైర్మన్‌గా నవనీత్ కుమార్‌ను ఎంపిక చేసింది.

## కేంద్ర ఎన్నికల సంఘానికి ఇద్దరు కొత్త కమిషనర్లు

- ✓ కేంద్ర ఎన్నికల సంఘానికి ఇద్దరు కొత్త కమిషనర్లు నియమితులయ్యారు. ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని కమిటీ పదవీ విరమణ చేసిన మాజీ ఉన్నతాధికారులు జ్ఞానేష్ కుమార్, సుఖ్బీర్ సింగ్ సంధులను కేంద్ర ఎన్నికల కమిషనర్లుగా ఎంపిక

చేసింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత అధీర్ రంజన్ చౌధరి సభ్యులుగా ఉన్న ఈ కమిటీ దిల్లీలో సమావేశమై ఈ నిర్ణయం తీసుకుంది. ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయల్ మార్చి 8న రాజీనామా చేయడం, మరో కమిషనర్ అనూప్ చంద్ర పాండే కాలపరిమితి ఫిబ్రవరి 14న ముగియడంతో ఎన్నికల సంఘంలో ఏర్పడిన రెండు ఖాళీలను కేంద్ర ప్రభుత్వం వీరిద్దరితో భర్తీచేసింది. గత డిసెంబరులో చేసిన ఎన్నికల కమిషనర్ల నియామక చట్టం ప్రకారం ఆ పదవులకు కేంద్ర ప్రభుత్వంలో సెక్రెటరీ స్థాయి హోదాలో పని చేసినవారు మాత్రమే అర్హులు.



## షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ ఛైర్మన్‌గా కిషోర్ మక్వానా నియామకం

- ✓ షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ కొత్త ఛైర్మన్‌గా కిషోర్ మక్వానా మార్చి 11న బాధ్యతలు స్వీకరించారు. అలానే యూపీ నుంచి లవ్ కుష్ కుమార్, తెలంగాణ నుంచి వడ్డేపల్లి రాంచందర్ కొత్త సభ్యులుగా నియమితులయ్యారు. ఇది 7వ ఎస్సీ జాతీయ కమిషన్.
- ✓ గత ఏడాది ఆగస్టులో అప్పటి ఛైర్మన్ విజయ్ సంప్లా ఎన్‌సిఎస్‌సికి రాజీనామా చేశాక, ఆ సమయంలో వైస్ ఛైర్మన్‌గా ఉన్న అరుణ్ హల్దర్ తాత్కాలిక ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. అరుణ్ హల్దర్ పదవీకాలం ముగిసే వరకు అంటే ఫిబ్రవరి 18 వరకు ఆయన ఈ పదవిలో ఉన్నారు. 6వ కమిషన్‌లోని మరో ఇద్దరు సభ్యుల పదవీకాలం కూడా ఫిబ్రవరి నెలలో ముగిసింది.

## పాకిస్థాన్ పంజాబ్‌లో తొలి సిక్కు మంత్రిగా రమేష్ సింగ్ అరోరా

- ✓ పాకిస్థాన్ పంజాబ్‌లో తొలి సిక్కు మంత్రిగా రమేష్ సింగ్ అరోరా చరిత్ర సృష్టించారు. భారత్, పాకిస్తాన్ విభజన తర్వాత మొదటిసారి ఒక మైనారిటీ సిక్కు కమ్యూనిటీ సభ్యుడు పంజాబ్ ప్రావిన్స్‌లో మంత్రిగా ప్రమాణం చేశారు. పాకిస్తాన్‌లోని ప్రావిన్షియల్ అసెంబ్లీ (ఎంపిఏ)కి మూడుసార్లు సభ్యుడిగా ఎన్నికైన సర్దార్ రమేష్ సింగ్ అరోరా, పంజాబ్ ప్రావిన్స్‌లో సిక్కు మైనారిటీ వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.
- ✓ పాకిస్తాన్ ప్రధాని నవాజ్ షరీఫ్ నేతృత్వంలోని పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్ పార్టీకి చెందిన అరోరా, ఇటీవలే జరిగిన ఎన్నికలలో మూడవ సారి గెలుపొందారు. 49 ఏళ్ల అరోరా ఇటీవలే పాకిస్థాన్ గురుద్వారా పర్బంధక్ కమిటీకి పర్ధాన్ (అధ్యక్షుడు)గా ఎన్నికయ్యారు. అలానే కర్తార్‌పూర్ కారిడార్‌కు ఆయన అంబాసిడర్ గా కూడా ఎన్నికయ్యారు.

## ఐర్లాండ్ ప్రధానిగా సైమన్ హారిస్ ఐర్లాండ్

- ✓ గత నెలలో ఐర్లాండ్ ప్రధానమంత్రి లియో వరద్కర్ రాజీనామా చేశారు. దీంతో ఇటీవల 37 ఏళ్ల సైమన్ హారిస్ ఐర్లాండ్ అత్యంత పిన్న వయస్కుడైన ప్రధానమంత్రిగా ఎన్నికయ్యారు. హారిస్, మాజీ ఆరోగ్య, ఉన్నత విద్యా మంత్రి, స్వతంత్ర చట్టసభ సభ్యులు, అలాగే అతని సంకీర్ణ భాగస్వాములు ఫియానా ఫెయిల్, గ్రీన్ పార్టీ నుండి మద్దతు మద్దతు పొందారు. ఐరిష్ పార్లమెంట్ దిగువ సభ అయిన డైల్‌లోని ఎంపీలు 88కి 69 మంది ఆయనకు ఓటేశారు.



- ✓ ఫైన్ గేల్ పార్టీలో హారిస్ ఎదుగుదల వేగంగా ఉంది. 16 సంవత్సరాల వయస్సులో దాని యువ శాఖలో చేరి, అతను 22 సంవత్సరాల వయస్సులో కౌంటీ కౌన్సిలర్ అయ్యాడు. 24 సంవత్సరాల వయస్సులో పార్లమెంటులో ప్రవేశించాడు. అతనికి "బేబీ ఆఫ్ ది డైల్" అనే మారుపేరును సంపాదించాడు.

## ఎన్ఐఏ చీఫ్‌గా సదానంద్ వసంత్

- ✓ జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) చీఫ్‌గా మహారాష్ట్ర తీవ్రవాద వ్యతిరేక దళం(ఏటీఎస్) చీఫ్ సదానంద వసంత్ నియమితులయ్యారు. 2026, డిసెంబర్ 31 వరకు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. ఎన్ఐఏ ప్రస్తుత చీఫ్ దినకర్ గుప్తా పదవీ కాలం మార్చి 31తో ముగిసింది.



## సీబీఎస్ఈ నూతన చీఫ్‌గా రాహుల్‌సింగ్

- ✓ సెంట్రల్‌బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) ఛైర్‌పర్సన్‌గా రాహుల్‌సింగ్‌ను కేంద్రం నియమించింది. ఆయన 1996 బ్యాచ్ బీహార్ క్యాడర్ ఐఏఎస్‌అధికారి. రాహుల్ ప్రస్తుతం డీఓపీటీ అదనపు కార్యదర్శిగా పని చేస్తున్నారు. రాహుల్ స్థానంలో ఏపీ దాస్ జోషిని డీఓపీటీ అదనపు కార్యదర్శిగా కేంద్రం నియమించింది.

## రష్యా రాయబారిగా వినయ్‌కుమార్

- ✓ విదేశీ వ్యవహారాల్లో నిపుణుడైన ఇండియన్ ఫారెన్ సర్వీస్ (ఐఎఫ్ ఎస్) అధికారి వినయ్‌కుమార్‌ను రష్యా రాయబారిగా కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు మార్చి 19వ తేదీ విదేశీ వ్యవహారాల శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. 1992 బ్యాచ్ ఐఎఫ్ఎస్ అధికారి అయిన వినయ్‌కుమార్ 2021 నుంచి మయన్మార్‌లో భారత రాయబారిగా విధులు నిర్వహించారు. ప్రస్తుతం రష్యా రాయబారిగా పనిచేస్తున్న పవన్‌కుమార్ ఇటీవలే విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శిగా నియమితులయ్యారు.




## తొలితరం టీవీ న్యూస్‌రీడర్ శాంతిస్వరూప్ మరణం

- ✓ టీవీ వార్తలు చదవడంలో ప్రత్యేక ముద్ర వేసిన తొలితరం తెలుగు న్యూస్ రీడర్ శాంతిస్వరూప్ (74) ఇక లేరు. గుండెపోటుతో హైదరాబాద్ మలక్‌పేటలోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. హైదరాబాద్‌లో పుట్టిపెరిగిన శాంతిస్వరూప్ గ్రాడ్యుయేషన్ పూర్తయ్యాక 1978లో దూరదర్శన్‌లో చేరారు. ఈయన తండ్రి ప్రముఖ శాస్త్రవేత్త శాంతిస్వరూప్ భట్నాగర్‌తో కలిసి పనిచేశారు. ఆయనపై ఇష్టంతో కుమారుడికి ఆ పేరే పెట్టారు. 1983 నుంచి శాంతిస్వరూప్ న్యూస్ రీడర్‌గా బాధ్యతలు చేపట్టారు. పదేళ్లపాటు టెలిప్రాంప్టర్ లేకుండానే స్క్రిప్ట్ పేపర్లను బట్టీ పట్టి వార్తలు వినిపించడంలో తనదైన శైలి చూపించారు. 2011లో పదవీ విరమణ చేశారు. 'రాతి మేఘం' 'క్రేజ్' , 'అర్థాగ్ని' పేరుతో రచనలు కూడా చేశారు. శాంతిస్వరూప్ సతీమణి రోజారాణి కూడా న్యూస్ రీడర్. ఆమె 2009లోనే మరణించారు.



## రామకృష్ణ మిషన్ అధ్యక్షుడి మరణం

- ✓ రామకృష్ణ మిషన్, రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి స్మరణానంద(95) కన్నుమూశారు. వృద్ధాప్య అనారోగ్య సమస్యల కారణంగా మార్చి 26న కన్నుమూసినట్లు రామకృష్ణ మిషన్ ఒక ప్రకటనలో తెలిపింది. రామకృష్ణ మిషన్, మఠానికి ఆయన 16వ అధ్యక్షులు. 2017లో ఆయన ఈ బాధ్యతలు స్వీకరించారు.



- ✓ రామకృష్ణ మఠం మరియు రామకృష్ణ మిషన్ ( RKM ) అనేది పశ్చిమ బెంగాల్‌లోని బేలూర్ మఠంలో ప్రధాన కార్యాలయం కలిగిన ఆధ్యాత్మిక మరియు దాతృత్వ సంస్థ .ఈ మిషన్‌కు భారతీయ హిందూ ఆధ్యాత్మిక గురువు మరియు ఆధ్యాత్మికవేత్త రామకృష్ణ పేరు పెట్టారు ఈ మిషన్‌ను రామకృష్ణ ప్రధాన శిష్యుడు స్వామి వివేకానంద మే1, 1897న స్థాపించారు. ఈ సంస్థ ప్రధానంగా వేదాంత – అద్వైత వేదాంత మరియు నాలుగు యోగ ఆదర్శాలు – జ్ఞాన , భక్తి , కర్మ , మరియు రాజయోగం యొక్క హిందూ తత్వశాస్త్రాన్ని ప్రచారం చేస్తుంది .

## భారత్ - పాక్ యుద్ధ వీరుడు లక్ష్మీనారాయణ్ మరణం

- ✓ భారత్ –పాక్ యుద్ధ వీరుడు, భారతదేశ పూర్వ నౌకాదళాధిపతి, రామన్ మెగసెసే, వీర్‌చక్ర పురస్కార గ్రహీత అడ్మిరల్ లక్ష్మీనారాయణ్ రాందాస్ (90) మరణించారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లోని ఆర్మీ ఆస్పత్రిలో తుది శ్వాస విడిచారు.



- ✓ ముంబయిలో 1933 సెప్టెంబరు 5న లక్ష్మీనారాయణ్, నారాయణి దంపతులకు రాందాస్ జన్మించారు. త్రివిధ దళాల్లో చేరాలన్న తపనతో 1949లో తన 16వ ఏటే డెహ్రాడూన్‌లోని సైనిక దళాల శిక్షణ అకాడమీలో చేరి అక్కడ క్యాడెట్‌గా తర్ఫీదు పొందారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక త్రివిధ దళాల శిక్షణలో చేరిన మొదటి బ్యాచ్‌లో ఆయన ఒకరు. 1953లో భారత నౌకాదళంలో చేరిన రాందాస్ అంచలంచెలుగా ఎదిగారు. 1971లో జరిగిన పాకిస్థాన్, భారత్ యుద్ధ సమయంలో బంగ్లాదేశ్ విమోచనకు తూర్పు నౌకాదళాన్ని ఏర్పాటు చేశారు. ఐఎన్ఎస్ బియాస్‌కు నాయకత్వం వహించారు. యుద్ధ సమయంలో 93 వేల మంది పాకిస్థాన్ సైనికులు తప్పించుకునేందుకు చేసిన పన్నాగాన్ని పసిగట్టి నిలువరించారు. పాకిస్థాన్ సముద్ర మార్గం గుండా పేలుడు పదార్థాలు, నిషేధిత వస్తువులను బంగ్లాదేశ్‌కు తరలిస్తున్న నౌకలను ఆయన సారథ్యంలోని ఐఎన్ఎస్ బియాస్ అడ్డుకుంది. నౌకాదళాధిపతిగా 1990 నుంచి 1993 వరకు పనిచేసి పదవీ విరమణ చేశారు.
- ✓ అనంతరం అణ్వాయుధాల తయారీకి వ్యతిరేకంగా ఉద్యమం చేశారు. రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య పరిరక్షణ, విద్య,

ఆరోగ్యం, పేదరికం, అంటరానితనం నిర్మూలనకు కృషి చేశారు. ఆయన చేసిన సేవలకు ప్రతిష్ఠాత్మక 'రామన్ మెగసెసే' పురస్కారాన్ని అందుకున్నారు. పదవీ విరమణ తర్వాత మహారాష్ట్ర ప్రభుత్వం అలీబాగ్‌లో అయిదెకరాల స్థలం ఇవ్వడంతో ఆయన అక్కడే స్థిరపడ్డారు.

## అల్‌ఖైదా ఉగ్రవాది అల్-బతర్ఫీ మరణం

✓ ఉగ్రవాద సంస్థ అల్‌ఖైదా యెమెన్ శాఖ నాయకుడు ఖలీద్ అల్-బతర్ఫీ మరణించాడు. ఈ విషయాన్ని ఉగ్ర సంస్థ స్వయంగా వెల్లడించింది. అల్-ఖైదా జెండాలో చుట్టి ఉన్న అల్-బతర్ఫీ మృతదేహాన్ని చూపుతూ ఓ వీడియోను విడుదల చేసింది. మరణానికి కారణాలను మాత్రం తెలియజేయలేదు. అల్-బతర్ఫీ వయసు 40 ఏళ్ల వరకు ఉంటుందని అంచనా. సౌదీ అరేబియాలో పుట్టిపెరిగిన అతడు.. 1999లో అఫ్గానిస్థాన్‌కు మకాం మార్చాడు. అక్కడ తాలిబన్లతో కలిసి అమెరికా సైన్యంపై దాడులకు పాల్పడ్డాడు. 2010లో అల్ ఖైదాలో చేరాడు. యెమెన్‌లోని అబ్యాన్ ప్రావిన్సు ఆక్రమణలో కీలక పాత్ర పోషించాడు. అతడి తలపై అమెరికా గతంలో దాదాపు రూ.40 కోట్ల రివార్డు ప్రకటించింది. అల్ ఖైదా వ్యవస్థాపకుడు ఒసామా బిన్ లాడెన్ మరణం తర్వాత అత్యంత ప్రమాదకర గ్రూపుగా యెమెన్ శాఖ (ఏక్యూఏపీ) అవతరించినట్లు చెబుతుంటారు. ఇకపై సాద్ బిన్ అతేఫ్ అల్-అవ్లాకీ తమ గ్రూపు నాయకత్వ బాధ్యతలు నిర్వర్తిస్తారని ఏక్యూఏపీ తెలిపింది. అల్-అవ్లాకీ గతంలో పలుమార్లు అమెరికాపై దాడికి పిలుపునిచ్చాడు. అతడి తలపైనా రూ.50 కోట్ల రివార్డు ఉంది.



## సంప్రదాయ నృత్య కళాకారుడు అమర్‌నాథ్ ఘోష్ మరణం

✓ భారత్‌కు చెందిన సంప్రదాయ నృత్య కళాకారుడు మరణించారు. కూచిపూడి, భరతనాట్యంలో ప్రవేశమున్న అమర్‌నాథ్ ఘోష్ (34)పై మిసోరి రాష్ట్రంలోని సెయింట్ లూయిస్ అకాడమి, సెంట్రల్ వెస్ట్‌ఎండ్ పరిసరాల వద్ద గుర్తుతెలియని వ్యక్తులు పలుమార్లు కాల్పులు జరిపారు. సాయంత్రపు నడకకు వెళ్లిన ఆయన అక్కడికక్కడే మృతిచెందారు. సెయింట్ లూయిస్ మెట్రోపాలిటన్ పోలీసులు దీన్ని ధ్రువీకరించారు. గత రెండు నెలల్లో అమెరికాలోని భారతీయ విద్యార్థులపై జరిగిన దాదాపు ఆరో అఘాయిత్యమిది. నృత్యంపై ఎన్నో కలలతో ఉన్న ఘోష్.. పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ వాషింగ్టన్ యూనివర్సిటీలో మాస్టర్స్ చేయడానికి గతేడాదే పశ్చిమబెంగాల్ నుంచి అమెరికాకు వచ్చారు. చెన్నైకు చెందిన 'కళాక్షేత్ర' పూర్వ విద్యార్థి ఈయన. చికాగోలోని ఇండియన్ కాన్సులేట్ ఈ ఘటనపై స్పందిస్తూ..“అమర్‌నాథ్ ఘోష్ కుటుంబానికి అన్నివిధాలా సహాయపడతాం. దీనిపై లోతుగా దర్యాప్తు చేయాలని స్థానిక పోలీసులను, యూనివర్సిటీ అధికారులను కోరాం' ' అని 'ఎక్స్ ' ద్వారా పేర్కొంది.

## భారత సంతతికి చెందిన ఐర్లాండ్ ప్రధాని రాజీనామా

✓ భారత సంతతికి చెందిన ఐర్లాండ్ ప్రధానమంత్రి లియో వరాద్కర్ (45) తన పదవికి రాజీనామా చేశారు. అలాగే పార్టీ అధ్యక్ష పదవి నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. వ్యక్తిగత, రాజకీయ కారణాలతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వరాద్కర్ తెలిపారు. ఏడేళ్లుగా ప్రధానిగా ఉన్నప్పటికీ ఆ పదవికి సరిపోయే వ్యక్తిని అనిపించడం లేదంటూ ఆయన తన రాజీనామా పత్రంలో పేర్కొన్నారు. కొత్తగా ఎన్నుకునే నాయకుడు తన కంటే ఉన్నతంగా ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. వరాద్కర్ తండ్రిది భారత్‌లోని ముంబయి కాగా, తల్లి ఐర్లాండ్ దేశస్థురాలు. ఆయన 2017 నుంచి ఫైన్ గాయెల్ పార్టీకి అధ్యక్షత వహిస్తున్నారు. 38ఏళ్ల వయసులోనే ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన వరాద్కర్ దేశంలోనే తొలి 'గే' ప్రధానమంత్రిగా రికార్డు సృష్టించారు.



## వియత్నాం అధ్యక్షుడి రాజీనామా

✓ వియత్నాం అధ్యక్షుడు వో వాన్ తుఓంగ్(54) తన పదవికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను కమ్యూనిస్టు పార్టీ ధ్రువీకరించింది. అవినీతికి వ్యతిరేకంగా తీవ్రమైన ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో వో వాన్ రాజీనామా చేశారు. వో వాన్ చేసిన ఉల్లంఘనలు పార్టీని అప్రతిష్ఠపాలు చేశాయని కమ్యూనిస్టు పార్టీ పేర్కొంది. ఆయన 2023 మార్చిలో అధ్యక్ష పదవి చేపట్టారు. అయితే వో వాన్ ఎలాంటి ఉల్లంఘనలు చేశారో పార్టీ స్పష్టంగా పేర్కొనలేదు.

## హైతీ ప్రధానమంత్రి ఏరియల్ హెన్రీ రాజీనామా

✓ హైతీలో గత కొంత కాలంగా నెలకొన్న సంక్షోభ పరిస్థితుల నేపథ్యంలో సాయుధ గ్యాంగులు, అంతర్జాతీయ ఒత్తిడికి ఆ దేశ ప్రధానమంత్రి ఏరియల్ హెన్రీ తలొంచారు. ప్రధాని పదవికి తాను రాజీనామా చేయనున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని ఆయన సలహాదారు జోసెఫ్ జూనియర్ ధ్రువీకరించారు. సరికొత్త తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడే వరకు హెన్రీ పదవిలో కొనసాగుతారని వివరించారు.






## సంతోషకర దేశాల సూచీలో 126వ స్థానంలో భారత్, మొదటి స్థానంలో ఫిన్లాండ్

✓ ప్రపంచంలో అత్యంత సంతోషకరమైన దేశాల్లో ఫిన్లాండ్ మరోసారి మొదటి స్థానంలో నిలిచింది. ఏడు దఫాలుగా అదే స్థానంలో కొనసాగుతుండడం విశేషం. 'అంతర్జాతీయ సంతోష దినోత్సవ' మైన (మార్చి 20న) యూఎన్ ఆధారిత సంస్థ తాజా ర్యాంకులను విడుదల చేసింది. ప్రపంచంలోని 143కి పైగా దేశాల ప్రజల మనోభావాలను తెలుసుకుని దీన్ని రూపొందించారు. సంతోష సూచీల్లో నార్డిక్ దేశాలైన ఫిన్లాండ్(1), డెన్మార్క్(2), ఐస్ లాండ్(3) వరుసగా తొలి మూడు ర్యాంకులను దక్కించుకున్నాయి. ఈ జాబితాలో భారత్ 126వ స్థానంలో నిలిచింది. చైనా (60), నేపాల్ (93), పాకిస్థాన్ (108), మయన్మార్(118) దేశాలు ఈ విషయంలో మనకన్నా మెరుగైన స్థితిలో ఉన్నాయని నివేదిక పేర్కొంది. తాలిబన్ల పాలనలోకి వెళ్లిన తర్వాత తీవ్ర సంక్షోభం ఎదుర్కొంటున్న అఫ్గానిస్థాన్ ఈ జాబితాలో అట్టడుగున నిలిచింది.



## ఐరాస మానవాభివృద్ధి సూచీలో భారత్ స్థానం 134

✓ ఐక్యరాజ్య సమితి మానవాభివృద్ధి సూచీ (హెచ్‌డీఐ)లో భారత్ స్థానం కాస్త మెరుగైంది. 2022 సంవత్సరానికి సంబంధించి ఈ సూచీలో మొత్తం 193 దేశాలకుగాను 134వ స్థానంలో నిలిచింది. గతేడాది ఇందులో 191 దేశాలకుగాను మన దేశం 135వ ర్యాంకులో ఉంది. మరోవైపు - లింగ సమానత్వ సాధన విషయంలోనూ భారత్ మెరుగైన ప్రదర్శన కనబరిచింది. లింగ అసమానత్వ సూచీ (జీఐఐ)లో 2021లో 122వ స్థానానికి పరిమితమైన మన దేశం.. 2022లో ఏకంగా 14 ర్యాంకులు ఎగబాకి 108వ స్థానంలో నిలిచింది. ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం (యూఎన్‌డీపీ) ఈ గణాంకాలను విడుదల చేసింది. ప్రపంచ చరిత్రలో అంతర్జాతీయ హెచ్‌డీఐ విలువ తొలిసారిగా వరుసగా రెండేళ్లు పడిపోయినట్లు అందులో తెలిపింది.

## టెక్నాలజీ పనోరమా ఫర్ ఆత్మనిర్భర్ భారత్ పేరున నివేదిక విడుదల

✓ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'టెక్నాలజీ పనోరమా ఫర్ ఆత్మనిర్భర్ భారత్' పేరిట తయారు చేసిన నివేదికను కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్ విడుదల చేశారు. "బలమైన, స్వావలంబన దేశాన్ని నిర్మించుకోవాలనే దృక్పథానికి 2047 వరకు రానున్న సంవత్సరాలు చాలా కీలకం. ఇందులో యువత ముఖ్యభూమిక పోషిస్తుంది. కృత్రిమ మేధ, సముద్ర, అంతరిక్ష అన్వేషణ, చంద్రయాన్-3, కరోనా మహమ్మారి సమయంలో వాక్సిన్ అభివృద్ధి చేయడంలో మన నాయకత్వం, పునరుత్పాదక ఇంధనాన్ని విస్తరించడం వంటి రంగాలలో పెట్టుబడులు మన దేశ స్వావలంబనకు నిదర్శనం'' అని ప్రధాని మోదీ అందులో పేర్కొన్నారు.

## భారత్‌లో పెరిగిన చేపల వినియోగం

✓ గత పదిహేనేళ్ల కాలంలో దేశంలో చేపల వినియోగం 81 శాతం పెరిగింది. 2005లో 4.9 కిలోలుగా ఉన్న వార్షిక తలసరి వినియోగం 2021 నాటికి 8.89 కిలోలకు పెరిగినట్లు ఓ అధ్యయనం వెల్లడించింది. భారత వ్యవసాయ పరిశోధన సంస్థ (ఐసీఏఆర్) వంటి ప్రభుత్వ విభాగాలతో కలిసి వరల్డ్ ఫిష్, ది ఇంటర్నేషనల్ ఫుడ్ పాలసీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎఫ్‌పీఆర్ఐ) ఈ అధ్యయనం చేసింది. 2005-06 నుంచి 2019-21 నడుమ జరిగిన ఈ అధ్యయనంలో దేశంలో చేపల ఉత్పత్తి కూడా రెట్టింపై 14.164 మిలియన్ టన్నులకు చేరినట్లు తేలింది. ఇందులో దేశీయ వినియోగం 2005-2006లో 82.36 శాతం ఉండగా, 2019-2020 నాటికి అది 83.65 శాతానికి చేరింది. మిగతా మొత్తం ఆహారేతర అవసరాలకు, ఎగుమతులకు ఉపయోగించారు. మరోవైపు స్థానిక వినియోగానికి చేపలు, చేపల ఉత్పత్తుల దిగుమతి కూడా గణనీయంగా పెరిగినట్లు అధ్యయనం పేర్కొంది. స్థానికంగా లభించే, దిగుమతి చేసుకున్న చేపలను పరిగణనలోకి తీసుకుంటే



దేశీయ మార్కెట్లో వినియోగించే చేపల మొత్తం పరిమాణం 120 శాతం పెరిగి 5.428 మిలియన్ టన్నుల నుంచి 11.924 మిలియన్ టన్నులకు చేరింది. అధ్యయనం ప్రకారం.. త్రిపురలో అత్యధిక చేపల వినియోగదారులు (99.35%) ఉండగా, హరియాణాలో అత్యల్పంగా (20.55%) ఉన్నారు.

- ✓ ఉత్తరాదిలో తక్కువ వినియోగం: తూర్పు, ఈశాన్య రాష్ట్రాలతోపాటు తమిళనాడు, కేరళ, గోవాలలో చేపలు తినే జనాభా 90 శాతానికి పైగా ఉంది. ఉత్తరాది రాష్ట్రాలైన పంజాబ్, హరియాణా, రాజస్థాన్‌లలో ఈ గణాంకాలు 30శాతం కంటే తక్కువగా ఉన్నాయి. కేరళ (53.5%), గోవా (36.2%) రాష్ట్రాల్లో నిత్యం చేపలే తినేవారు అత్యధికంగా ఉన్నారు. వారానికి ఒకరోజు చేపలు తినేవారు అస్సాం, త్రిపుర రాష్ట్రాల్లో అత్యధికంగా 69 శాతం చొప్పున ఉన్నారు. దేశంలో వార్షిక తలసరి చేపల వినియోగం 2029 - 2030 నాటికి 19.8 కిలోలకు పెరుగుతుందని ఈ అధ్యయనం అంచనా వేసింది. మొత్తానికి ప్రపంచవ్యాప్తంగా జనాభా వృద్ధి రేటు కంటే చేపల వినియోగం శరవేగంగా పెరుగుతున్నట్లు తెలిపింది. ఆదాయాలు పెరగడం, ప్రజల్లో ఆరోగ్యస్పృహ విస్తరించడం, పట్టణీకరణ ఇందుకు కారణాలుగా అంచనా ఉన్నట్లు వెల్లడించింది.

## కర్బన ఉద్గారాలతో తరుముకొస్తున్న ముప్పు

- ✓ 2023లో ప్రపంచవ్యాప్తంగా కర్బన ఉద్గారాల విడుదల అధికమైందని, భూమి, నీరు ఉపరితలాల్లో ఉష్ణోగ్రతలు ఎగబాకుతూ హిమానీనదాలు, సముద్రాల్లోని మంచు ఫలకలు వేగంగా కరిగిపోతున్నాయని 'ప్రపంచ వాతావరణ స్థితి' పేరుతో విడుదల చేసిన నివేదికలో యూఎన్ వాతావరణ శాఖ తెలిపింది. 2024లోనూ రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదు కాబోతున్నాయని అంచనా వేసింది. ముఖ్యంగా 2023 సంవత్సరంలో ఈ విపత్తులు గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిపోయాయని ఐక్యరాజ్యసమితి (ఐరాస) వాతావరణ విభాగం విడుదల చేసిన తాజా నివేదిక వెల్లడించింది.
- ✓ తరుముకొస్తున్న ముప్పును తప్పించుకోవాలంటే గతంలో నిర్దేశించుకున్న పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలను మరింత మెరుగ్గా సవరించుకుని కార్యాచరణకు పూనుకోవాలని నివేదిక పేర్కొంది.
- ✓ పారిశ్రామికీకరణ ముందునాటి కన్నా భూతాపం 1.5 డిగ్రీల సెల్సియస్‌ను మించి పెరగనివ్వరాదన్న లక్ష్యంలోనూ మార్పులు అవసరమని తెలిపింది. లక్షిత ఉష్ణోగ్రత స్థాయిని ఇంకా దిగువకే నిర్ణయించుకునేలా యావత్తు ప్రపంచం ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చింది.
- ✓ 2023 మార్చి నుంచి 2024 ఫిబ్రవరితో ముగిసిన 12 నెలల కాలంలో నిర్దేశిత 1.5డిగ్రీల సెల్సియస్‌ను మించి ఉష్ణోగ్రత పెరిగిందని తెలిపింది. సగటు ఉష్ణోగ్రత 1.56 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైందని పేర్కొంది. అంతకుముందు ఏడాది నమోదైన ఉష్ణోగ్రత 1.48 డిగ్రీల సెల్సియస్ మాత్రమే.
- ✓ 2023లో 90శాతం సముద్రజలాల ఉపరితలాలు ఒక్కసారైన వడగాలులను చవిచూశాయి.
- ✓ హిమానీనదాల్లో 1950 నాటికి ఇప్పటి ఎంతో వ్యత్యాసం. అప్పట్లో ఘనీభవించి ఉన్న మంచులో అత్యధిక శాతం ఇప్పుడు కనుమరుగైంది. అంటార్కిటికా సముద్రంలోని మంచు కనిష్ఠస్థాయికి పడిపోయింది.
- ✓ కర్బన ఉద్గారాల విడుదల అధికం కావడంతో భూతాపం కూడా పెరిగిపోతోందని, ఇది మనకు ప్రమాద హెచ్చరికేనని ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ తెలిపారు.
- ✓ అయితే, ఇంతటి విపత్కర స్థితిలోనూ ఆశావహమైన కాంతిరేఖ ఒకటి కనిపిస్తోందని నివేదిక వెల్లడించింది. 2022లో కన్నా పునరుత్పాదక ఇంధనాల ఉత్పత్తి సామర్థ్యం పెరగడమే దీనికి ప్రధాన కారణమని తెలిపింది. పవన, సౌర, జల విద్యుదుత్పత్తి 50శాతం మేర అధికమై 510 గిగావాట్లకు చేరిందని నివేదిక తెలిపింది.

## అరవై శాతం మంది పిల్లలకు డిజిటల్ వ్యసనం ముప్పు

- ✓ అరవై శాతం మంది పిల్లలు డిజిటల్ వ్యసనం బారిన పడే ప్రమాదం ఉందని తాజా సర్వే ఒకటి పేర్కొంది. ఇందులో 5 నుంచి 16 ఏళ్ల మధ్యనున్న వారే ఉన్నారని తెలిపింది. ఈ ప్రతికూల ప్రభావాన్ని తగ్గించడానికి తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరముందని సూచించింది. స్మార్ట్ పేరేంట్ సొల్యూషన్ కంపెనీ అయిన 'బాటు టెక్' వెయ్యి మంది తల్లిదండ్రులను సర్వే చేసి ఈ వివరాలు వెల్లడించింది. '70–80శాతం మంది పిల్లలు రోజూవారీ నిర్దేశిత స్క్రీన్ సమయాన్ని అధిగమించి ఉపయోగిస్తున్నారు. డిజిటల్ గేమ్స్, సామాజిక మాధ్యమాలనే ప్రధానంగా వాడుతున్నారు. ఈ విషయంలో 85శాతం మంది తల్లిదండ్రులు తమ పిల్లలను నియంత్రించడంలో ఇబ్బందులు పడుతున్నారు. కేవలం 10శాతం మంది మాత్రమే పేరేంట్ కంట్రోల్ సదుపాయాన్ని వినియోగిస్తున్నారు' అని సర్వేలో వెల్లడైంది.

## దక్షిణాది రాష్ట్రాల్లో తగ్గిపోతున్న యువ జనాభా

- ✓ దేశ అభివృద్ధిలో కీలకమైన యువ జనాభా దక్షిణాది రాష్ట్రాల్లో రానున్న రోజుల్లో భారీగా తగ్గనుందని తాజా అంతర్జాతీయ నివేదిక ఒకటి పేర్కొంది. ఇప్పటివరకు విద్యావంతులు, చదువుకున్న యువతతో మెరుగైన ఆర్థికాభివృద్ధి సాధిస్తున్న ఈ రాష్ట్రాల్లో భవిష్యత్తులో డిమాండ్‌కు తగినంత యువ కార్మిక బలగం అందుబాటులో ఉండదని హెచ్చరించింది. ప్రపంచ కార్మిక సమాఖ్య



(ఐఎల్‌వో) 'ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ డెవలప్‌మెంట్' తో కలిసి 'భారత ఉపాధి నివేదిక-2024'ను తాజాగా విడుదల చేసింది.

- ✓ తెలంగాణలో 15-29 ఏళ్ల వయసున్న వారిలో చదువుకున్న యువత 77.7 శాతం ఉన్నప్పటికీ వారికి సరిపడే సంఖ్యలో ఉద్యోగాల్లేవని, చాలా మంది ఉపాధికి దూరంగా ఉన్నట్లు ఈ నివేదిక వెల్లడించింది. రాష్ట్ర యువతలో నిరుద్యోగ రేటు 14.19 శాతం నుంచి 21.71 శాతానికి పెరిగిందని.. మహిళా కార్మిక బలగం వాటా తక్కువగా ఉన్నట్లు పేర్కొంది. యువకుల్లో నిరుద్యోగ రేటు 12.96 శాతం నుంచి 18.34 శాతానికి చేరితే.. యువతుల్లో ఏకంగా 17.65 శాతం నుంచి 30.35 శాతానికి పెరిగిందని నివేదిక వెల్లడించింది.
- ✓ 2039 నాటికి తెలంగాణలో 15-29 ఏళ్ల యువ జనాభా తగ్గనుంది. దక్షిణాది రాష్ట్రాల్లోనే ఈ తగ్గుదల ఎక్కువ. ఇప్పటికే తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో యువ జనాభాలో స్వల్ప తగ్గుదల నమోదైంది. రానున్న రోజుల్లో వృద్ధుల జనాభా పెరగనుంది. ఉత్తరాది రాష్ట్రాల్లో ప్రస్తుతానికి యువ జనాభా ఎక్కువగా ఉన్నప్పటికీ రానున్న దశాబ్దాల్లో అక్కడా ఈ జనాభా రేటు తగ్గనుంది.

**నివేదికలోని ఇతర అంశాలు**

- ✓ రాష్ట్రంలో పురుషుల ఉపాధి సూచీలో అభివృద్ధి కనిపించింది. 2005లో 11వ స్థానంలో ఉన్న తెలంగాణ.. 2022 నాటికి రెండో స్థానానికి చేరుకుంది. అయితే, మహిళా ఉపాధి సూచీలో నాలుగో స్థానం నుంచి ఏడో స్థానానికి పడిపోయింది.
- ✓ 15 ఏళ్ల పైబడిన పనివారల రేటు 69.40 శాతం నుంచి 56.31 శాతానికి తగ్గింది. 2005లో తొలిస్థానంలో ఉంటే.. 2022 నాటికి మూడో స్థానానికి దిగజారింది.
- ✓ ఉపాధి, విద్య, శిక్షణకు దూరంగా ఉంటున్న యువత సంఖ్య పెరుగుతోంది. 2005లో 17.91 శాతం ఉంటే.. ప్రస్తుతం 27.54 శాతానికి పెరిగింది.
- ✓ యువతలో కంప్యూటర్ నైపుణ్యాలు తక్కువగా ఉన్నాయి. సగానికిపైగా యువతకు కంప్యూటర్‌లో ఫోల్డర్‌లు క్రియేట్ చేయడం, ఈ-మెయిల్ అటాచ్‌మెంట్ చేయడం రావట్లేదు. 14.27 శాతం మంది మాత్రమే పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ తయారు చేసే నైపుణ్యాలు కలిగి ఉన్నారు.
- ✓ తాత్కాలిక కార్మికులకు వేతనాల్లో పెరుగుదల తక్కువగా ఉంది. పురుషులకు 2005లో నెలకు రూ.1,263తో జాతీయ స్థాయిలో 16వ స్థానంలో తెలంగాణ ఉండేది. 2019 నాటికి రూ.8,795తో ఆరో స్థానంలో నిలిచింది. ఆ తరువాత 2022లో నెలకు రూ.10,175తో పదో స్థానానికి పడిపోయింది. మహిళల వేతనాలు మరీ తక్కువగా ఉన్నాయి.

## బానిసల శ్రమతో అపార లాభాలు

- ✓ ప్రపంచవ్యాప్తంగా వెట్టిచాకిరీ ద్వారా లభించే అక్రమ లాభాలు 2021కల్లా ఏడాదికి 23,600 కోట్ల డాలర్లకు చేరాయని అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్‌వో) వెల్లడించింది. పదేళ్ల క్రితం నాటికన్నా ఇది 37 శాతం (6,400 కోట్ల డాలర్లు) ఎక్కువ. కార్మికులతో నిర్బంధంగా పనిచేయించుకుంటూ, వారి కడుపులు కొడుతూ సంపాదించిన అక్రమ ధనమిది. శ్రమ దోపిడీలో లైంగిక దోపిడీ కూడా అంతర్భాగమే. వెట్టిచాకిరీ బాధితుల్లో నాలుగో వంతు మంది లైంగిక దోపిడీకి ఎర అయ్యారు. వెట్టి చాకిరీ వల్ల లాభాల్లో నాలుగింట మూడు వంతులు (17,300 కోట్ల డాలర్లు) లైంగిక దోపిడీ ద్వారానే లభించాయి. లైంగిక దోపిడీకి గురైన ప్రతి అయిదుగురిలో నలుగురు బాలికలు, మహిళలే.
- ✓ **ఆసియా-పసిఫిక్ ప్రాంతానిదే మొదటి స్థానం:** లైంగిక దోపిడీ తర్వాత పరిశ్రమల్లో వెట్టిచాకిరీ రెండో స్థానం ఆక్రమిస్తోంది. 2021లో ఈ తరహా దోపిడీ ద్వారా 3,500 కోట్ల డాలర్ల అక్రమ లాభాలను గడించారు. సేవా రంగంలో 2,100 కోట్ల డాలర్లు, వ్యవసాయంలో 500 కోట్ల డాలర్లు, ఇంటి పనిలో 260 కోట్ల డాలర్ల లాభాలు వెట్టిచాకిరీ ద్వారా ఉత్పన్నమయ్యాయి. 2021లో ఏ రోజు చూసినా 2.76 కోట్ల మంది కట్టుబానిసల్లా పనిచేశారని, అయిదేళ్ల క్రితం కన్నా అది 10 శాతం ఎక్కువని ఐఎల్‌వో తెలిపింది. వెట్టిచాకిరీ చేయించుకోవడంలో ఆసియా-పసిఫిక్ ప్రాంతం అగ్రాసనం ఆక్రమించింది. తదుపరి స్థానంలో ఆఫ్రికా నిలుస్తోంది.

## మన బ్యాంకుల్లో రూ.5.3 లక్షల కోట్ల మోసాలు

- ✓ గత 10 ఏళ్లలో భారతీయ బ్యాంకుల్లో రూ.5.3 లక్షల కోట్ల మేర మోసాలు జరిగినట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వెల్లడించింది. '2013-14 నుంచి 2022-23 మధ్య ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకుల్లో మొత్తం మీద 4,62,733 మోసాలు జరిగాయి. అత్యధికంగా మహారాష్ట్రలో జరగ్గా ఆ తర్వాతి స్థానాల్లో దిల్లీ, హరియాణ, తమిళనాడు, ఉత్తర ప్రదేశ్ ఉన్నాయి. కర్ణాటక, గుజరాత్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్‌లలోనూ మొత్తం బ్యాంకు మోసాలు 8,000-12,000 వరకు జరిగాయ' ని సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) కింద ఆంగ్ల వార్తా సంస్థ 'మనీకంట్రోల్' దాఖలు చేసిన పిటిషన్‌కు స్పందనగా ఆర్‌బీఐ తెలిపింది.

## క్షయపై పోరులో భారత్ విఫలం: డబ్ల్యూహెచ్‌వో

- ✓ క్షయ మహమ్మారిని 2020 నాటికే అంతం చేయాలన్న లక్ష్యాన్ని చేరుకోవడంలో భారత్ విఫలమైందని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆక్షేపించింది. దేశంలో 2015-20 మధ్య టీబీ సంభావ్యత

0.5% మాత్రమే తగ్గిందని పరిశోధనా పత్రంలో పేర్కొంది. భారత్ లో టీబీ బారిన పడేవారి సంఖ్యను 2020 సంవత్సరానికి ప్రతి లక్ష మందిలో 171 మందికి పరిమితం చేయాలనేది డబ్ల్యూహెచ్‌వో లక్ష్యం కాగా అది 213గా నమోదైంది. ఆ వ్యాధి వల్ల సంభవించే మరణాలను 2.7 లక్షల నుంచి 3.2 లక్షలకు పరిమితం చేయాల్సి ఉన్నప్పటికీ 3.5 లక్షల నుంచి 5 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారని పేర్కొంది.

## నిరుద్యోగిత 3.1 శాతమే

- ✓ దేశంలో గత మూడేళ్లుగా నిరుద్యోగిత శాతం క్రమంగా తగ్గుతూ వస్తోందని కేంద్ర గణాంకాల మంత్రిత్వ శాఖ పరిధిలోని జాతీయ నమూనా సర్వే సంస్థ వెల్లడించింది. 15ఏళ్లు అంతకుమించిన వయసున్న శ్రామికుల్లో 2021లో 4.2శాతంగా ఉన్న నిరుద్యోగిత 2022కి 3.6శాతానికి దిగివచ్చిందని, 2023లో అది 3.1శాతంగా మాత్రమే ఉందని తెలిపింది. 2020లో కరోనా వ్యాప్తి తర్వాత దేశంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు క్రమంగా మెరుగుపడ్డాయని, ఆర్థిక కార్యకలాపాలు కూడా విస్తృతమయ్యాయని సంస్థ పేర్కొంది.

## ప్రపంచ రెండవ అతిపెద్ద మొబైల్ ఫోన్ ఉత్పత్తిదారుగా భారతదేశం

- ✓ ప్రపంచవ్యాప్తంగా మొబైల్ ఫోన్‌ల తయారీలో భారతదేశం రెండవ అతిపెద్ద ఉత్పత్తిదారుగా అవతరించింది. ప్రస్తుతం మొబైల్ ఫోన్‌ల ఉత్పత్తిలో చైనా తర్వాత ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఉత్పత్తిదారుగా భారత్ ఉంది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో $11 బిలియన్లు లేదా సుమారు ₹90,955 కోట్ల విలువైన మొబైల్ ఫోన్‌లను భారత్ ఎగుమతి చేసినట్లు నివేదికలు చెప్తున్నాయి. ఇది మొత్తం దేశీయ ఉత్పత్తిలో $44 బిలియన్లు లేదా ₹ 3.6 ట్రిలియన్లకు సమానం.



- ✓ ఈ ఆర్థిక సంవత్సరం చివరినాటికి భారతదేశ మొబైల్ ఫోన్ ఎగుమతులు ₹ 1.2 ట్రిలియన్లు దాటే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. మొబైల్ ఫోన్‌ల మొత్తం దేశీయ ఉత్పత్తిలో దాదాపు మూడింట ఒక వంతు ఎగుమతులు జరుగుతున్నాయి. భారతదేశం ప్రస్తుతం ఐదవ అతిపెద్ద మొబైల్ ఫోన్ల ఎగుమతిదారునిగా అవతరించింది.
- ✓ ఇటీవలే ఆపిల్ మరియు శాంసంగ్ వంటి ప్రముఖ ఫోన్ తయారీ సంస్థలు కూడా ఇండియాలో తమ తయారీ యూనిట్లు ప్రారంభించేందుకు సిద్ధమౌతున్నాయి. భారతదేశ మొబైల్ ఫోన్ తయారీ పరిశ్రమ గత 10 సంవత్సరాలలో సంచితంగా ₹ 19.45 ట్రిలియన్ల విలువైన 2.45 బిలియన్ పరికరాలను ఉత్పత్తి చేసిందని ఇండియన్ సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ అంచనా.
- ✓ 2014 నాటికి 78% మొబైల్ ఫోన్ల దిగుమతులపై ఆధారపడిన ఈ రంగం ప్రస్తుతం 97% స్వయం సమృద్ధికి మారింది. ఇది భవిష్యత్తు మొబైల్ ఫోన్ల ఎగుమతి వృద్ధికి దారి తీస్తుంది. చైనాకు ప్రత్యామ్నాయంగా గ్లోబల్ వాల్యూ చెయిన్‌లు లేదా జివిసిలకు ఎలక్ట్రానిక్స్ తయారీ సామర్థ్యాలను అందించడం ద్వారా భారతదేశాన్ని ప్రపంచ సరఫరా గొలుసులలో కీలకమైన భాగంగా చేయాలని ప్రభుత్వం ఇప్పుడు భావిస్తోంది.

## భారతదేశంలో 7,396 గోల్డెన్ లంగర్లు ఉన్నట్లు అంచనా

- ✓ భారతదేశంలో అంతరించిపోతున్న గోల్డెన్ లంగర్ జనాభా గతంలో 6,000గా అంచనా వేయగా ప్రస్తుత తాజా గణన ప్రకారం వీటి సంఖ్య 7,396 కి పెరిగినట్లు నివేదించబడింది. తాజా సర్వే మానస్ బయోస్పియర్ రిజర్వ్ మరియు ఉత్తర-పశ్చిమ అస్సాంలోని కొన్ని అడవులలో నిర్వహించబడింది.



- ✓ ఈ సర్వేను ప్రైమేట్ రీసెర్చ్ సెంటర్ ఎన్ఈ ఇండియా, బోడోలాండ్ టెరిటోరియల్ కౌన్సిల్, సలీం అలీ సెంటర్ ఫర్ ఆర్నిథాలజీ అండ్ నేచురల్ హిస్టరీ, కన్జర్వేషన్ హిమాలయాస్ మరియు మినిస్ట్రీ ఆఫ్ ఫారెస్ట్ సంయుక్తంగా రెండు దశల్లో నిర్వహించాయి.
- ✓ ఈ బృందం 706 ప్రత్యేక సమూహాలలో 7,720 గోల్డెన్ లంగర్లను మరియు 31 ఒంటరి మగ గోల్డెన్ లంగర్లను లెక్కించినట్లు నివేదించింది. 2008-09 అంచనా ప్రకారం భారతదేశంలో 6,000 గోల్డెన్ లంగర్లు ఉన్నాయి, అయితే ప్రస్తుత హెడ్-కౌంట్ ప్రకారం వాటి జనాభా పరిమాణంలో పెరుగుదలను సూచించింది.
- ✓ మానస్ బయోస్పియర్ రిజర్వ్‌లోని రిపు రిజర్వ్ ఫారెస్ట్‌లో గోల్డెన్ లాంగర్స్ ప్రధాన జనాభా కనుగొనబడింది. ఈ ప్రాంతంలో దాదాపు 2,847 గోల్డెన్ లాంగర్స్ లెక్కించబడ్డాయి, ఆ తర్వాత చిరాంగ్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో 2,000 గుర్తించబడ్డాయి. అలానే మానస్ నేషనల్ పార్క్ యందు 719 నివేదించబడ్డాయి. దక్షిణ అస్సాంలోని కోక్రాఝర్ జిల్లాలోని చక్రశిల వన్యప్రాణుల అభయారణ్యంలో 838, బొంగైగావ్ జిల్లాలోని కకోయిజానా రిజర్వ్ ఫారెస్ట్‌లో 464 గోల్డెన్ లాంగర్స్ గుర్తించారు.
- ✓ గోల్డెన్ లంగూర్ (ట్రాచిపిథెకస్ గీయి) భారతదేశంలోని పశ్చిమ అస్సాం మరియు భూటాన్ పర్వత ప్రాంతాలలో కనిపించే పురాతన కోతులు. గోల్డెన్ లంగర్ 1950లలో ప్రకృతి శాస్త్రవేత్త ఎడ్వర్డ్ ప్రిచర్డ్ గీచే పాశ్చాత్య ప్రపంచం దృష్టికి తీసుకురాబడ్డాయి. ఈ జాతిలో రెండు ఉపజాతులు ఉన్నాయి. 1. ట్రాచిపిథెకస్ గీ గీ ఖజురియా (1956), 2. ట్రాచిపిథెకస్ గీయ్ భూతానెన్సిస్ వాంగ్‌చుక్ (2003).

# కరెంట్ అఫైర్స్ ప్రాక్టీస్ ప్రశ్నలు

**1. మార్చి 2024లో ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ (MoHFW) విడుదల చేసిన "ఇండియా TB నివేదిక 2024" ప్రకారం, భారతదేశంలో క్షయవ్యాధి కేసుల సంఖ్య 2015 నుండి ________ తగ్గింది. మరియు మరణాలలో 18% తగ్గింపుకు తగ్గాయి.**

A. 16%

B. 13 %

C. 19%

D. 14%

**2. యునైటెడ్ నేషన్స్ ఎడ్యుకేషనల్, సైంటిఫిక్ అండ్ కల్చరల్ ఆర్గనైజేషన్ (యునెస్కో) గ్లోబల్ జియోపార్క్స్ నెట్‌వర్క్‌కు ఇటీవల (మార్చి' 24న) ఎన్ని సైట్‌లు జోడించబడ్డాయి?**

A. 15

B. 14

C. 22

D. 18

**3. విక్రమ్-1 అంతరిక్ష ప్రయోగ వాహనం 'కలాం-250' స్టేజ్-2ను ఇటీవల (మార్చి' 24న) ఏ కంపెనీ పరీక్షించింది?**

A. యాంట్రిక్స్ కార్పొరేషన్ లిమిటెడ్

B. అగ్నికుల్ కాస్మోస్ ప్రైవేట్ లిమిటెడ్

C. స్కైరూట్ ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్

D. హైయోరిస్టిక్ ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్

**4. వాతావరణం మరియు అంతరిక్ష వాతావరణాలను పర్యవేక్షించడానికి యున్‌హై-3 02 ఉపగ్రహాన్ని ఏ దేశం ఇటీవల (మార్చి' 24న) ప్రయోగించింది?**

A. ఫ్రాన్స్

B. చైనా

C. దక్షిణ కొరియా

D. జపాన్

**5. మార్చి 2024లో బ్రాండ్ ఫైనాన్స్ విడుదల చేసిన "ఇన్సూరెన్స్ 100 2024" నివేదిక ప్రకారం, _____ బ్రాండ్ విలువ 0.04% పెరిగి USD 9.8 బిలియన్‌లతో ప్రపంచంలోనే బలమైన బీమా బ్రాండ్‌గా అవతరించింది.**

A. యూనిపోల్‌సై ఇన్సూరెన్స్

B. క్యాథే లైఫ్ ఇన్సూరెన్స్

C. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

D. ఎన్ఆర్ఎంఏ ఇన్సూరెన్స్

**6. వికలాంగులకు (పిడబ్ల్యుడి) సులువుగా ఓటు వేయడానికి వీలుగా భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) ఇటీవల (మార్చి' 24న) ప్రారంభించిన పోర్టల్‌కు పేరు.**

A. సాక్షం

B. నిర్ణయ

C. సమర్థ్

D. సహయోగి

**7. ఈ క్రింది వారిలో గణిత శాస్త్రానికి సంబంధించి అబెల్ ప్రైజ్2024ని పొందిన వ్యక్తి ఎవరు?**

A. మిచెల్ పియరీ తలగ్రాండ్

B. లూయిస్ కాఫరెల్లి

C. డెన్నిస్ సుల్లివాన్

D. అవి విగ్డర్సన్

**8. మార్చి23, 2024న ప్రపంచవ్యాప్తంగా పాటించే ఐక్యరాజ్యసమితి (UN) ప్రపంచ వాతావరణ దినోత్సవం (WMD) 2024 యొక్క థీమ్ ఏమిటి?**

A.The Ocean, Our Climate and weather

B. Climate and Water

C. At the Frontline of Climate Action

D. Early Warning and Early Action

**9. భారతదేశం మరియు యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా (USA) మధ్య ద్వైపాక్షిక ట్రై-సర్వీస్ హ్యుమానిటేరియన్ అసిస్టెన్స్ అండ్ డిజాస్టర్ రిలీఫ్ (HADR) యొక్క 3వ ఎడిషన్, ఎక్సర్‌సైజ్ టైగర్ ట్రయంఫ్ – 24 మార్చి 2024లో ఏ నగరంలో నిర్వహించబడింది?**

A. విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

B. రాజ్‌కోట్, గుజరాత్

C. మహద్, మహారాష్ట్ర

D. బైందూర్, కర్ణాటక

**10. హైతీలో చిక్కుకుపోయిన భారతీయులను తరలించడానికి భారత ప్రభుత్వం (GoI) ఇటీవల (మార్చి' 24న) ప్రారంభించిన ఆపరేషన్‌కు పేరు?**

A. ఆపరేషన్ గంగా

B. ఆపరేషన్ రండోరి బెహక్

C. ఆపరేషన్ ఇంద్రావతి

D. ఆపరేషన్ రక్షక్ I

**11. S&P గ్లోబల్ మార్కెట్ ఇంటెలిజెన్స్ విడుదల చేసిన 'గ్లోబల్ ఎకనామిక్ ఔట్‌లుక్: మార్చి 2024' ప్రకారం, భారతదేశ స్థూల దేశీయోత్పత్తి (GDP) 2024-25 (FY25) ఆర్థిక సంవత్సరానికి _____కి సవరించబడింది.**

A. 10.11%

B. 9%

C. 7.8%

D. 6.8%

**12. ఇండియన్ స్టీల్ అసోసియేషన్ (ISA) అధ్యక్షుడిగా ఇటీవల (మార్చి '24లో) ఎవరు బాధ్యతలు స్వీకరించారు?**

A. ఆదిత్య మిట్టల్
B. నవీన్ జిందాల్
C. జతీందర్ మెహ్రా
D. కుమార్ మంగళం బిర్లా

**13. ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) ఇటీవల (మార్చి '24లో) "పుష్పక్" - పునర్వినియోగ లాంచ్ వెహికల్ అటానమస్ ల్యాండింగ్ మిషన్ (RLV-LEX-02)ని ఏ నగరంలో నిర్వహించింది?**

A. తిరువనంతపురం, కేరళ
B. తిరుచిరాపల్లి, తమిళనాడు
C. చిత్రదుర్గ, కర్ణాటక
D. మహేంద్రగిరి, ఒడిశా

**14. 2024 పారిస్ ఒలింపిక్స్‌కు భారతదేశ ఫ్లాగ్ బేరర్‌గా ఇటీవల (మార్చి 24న) ఎంపికైన క్రీడాకారుడు ఎవరు?**

A. ఆచంట శరత్ కమల్
B. శివ కేశవన్
C. గగన్ నారంగ్
D. రామనాథన్ కృష్ణన్

**15. విద్యుత్ మంత్రిత్వ శాఖ ఇటీవల ఏ కంపెనీని (మార్చి' 24న) మినీరత్న కేటగిరీ-I సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజ్ (CPSE) హోదా కల్పించింది?**

A. గెయిల్ ఇండియా లిమిటెడ్
B. RITES లిమిటెడ్
C. యాంట్రిక్స్ కార్పొరేషన్ లిమిటెడ్
D. గ్రిడ్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

**16. యునైటెడ్ నేషన్స్ ఎడ్యుకేషనల్, సైంటిఫిక్ అండ్ కల్చరల్ ఆర్గనైజేషన్ (UNESCO) వరల్డ్ హెరిటేజ్ సైట్స్ (WHS) తాత్కాలిక జాబితాలో ఇటీవల (మార్చి '24లో) ఏ రాష్ట్రంలోని ఆరు వారసత్వ ప్రదేశాలు చేర్చబడ్డాయి?**

A. ఆంధ్రప్రదేశ్  B. ఛత్తీస్‌గఢ్
C. తెలంగాణ  D. మధ్యప్రదేశ్

**17. మార్చి 2024లో తెలంగాణ గవర్నర్‌గా మరియు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ (LG)గా అదనపు బాధ్యతలు స్వీకరించిన జార్ఖండ్ గవర్నర్?**

A. CP రాధాకృష్ణన్
B. లా. గణేశన్
C. బిశ్వభూషణ్ హరిచందన్
D. రమేష్ బైస్

**18. భారతదేశంలోని మొట్టమొదటి లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ (LNG) ఆధారిత బస్సును మార్చి 24న ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?**

A. మహారాష్ట్ర  B. మధ్యప్రదేశ్
C. అస్సాం  D. పంజాబ్

**19. మార్చి 2024లో విడుదలైన 12వ ఎడిషన్ వరల్డ్ హ్యాపీనెస్ రిపోర్ట్ (WHR) 2024 ప్రకారం, భారతదేశం _____ ర్యాంక్‌ను పొందగా, ______వరుసగా 7వ సారి అగ్రస్థానంలో ఉంది.**

A. 132వ, ఇజ్రాయెల్
B. 126వ, ఫిన్లాండ్
C. 132వ, డెన్మార్క్
D. 126వ, స్వీడన్

**20. మార్చి 2024లో ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఓడించి మహిళల ప్రీమియర్ లీగ్ (WPL) 2024 టైటిల్‌ను గెలుచుకున్న జట్టు ఏది?**

A. గుజరాత్ జెయింట్స్
B. యుపి వారియర్జ్
C. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు
D. ముంబై ఇండియన్స్

**21. ఈ కింది ఏ స్టార్టప్ కంపెనీ ఇటీవల (మార్చి' 24న) 2024లో భారతదేశపు రెండవ యునికార్న్‌గా మారింది?**

A. అన్‌క్యాట్
B. పెర్ఫియోస్
C. బిక్స్‌ఫర్
D. మిక్స్‌డో

**22. ఇటీవల (మార్చి '24లో) ఏ కంపెనీ రూ. 14 అత్యాధునిక కమ్యూనికేషన్ మరియు ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ (EW) సెన్సార్లు మరియు సిస్టమ్‌లను సరఫరా చేయడానికి భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (BEL)తో 847 కోట్ల ఒప్పందాలు కుదుర్చుకుంది?**

A. మహీంద్రా ఏరోస్పేస్ లిమిటెడ్
B. లార్సెన్ & టూబ్రో లిమిటెడ్
C. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్
D. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్

**23. స్వీడిష్ థింక్ ట్యాంక్, స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (SIPRI) మార్చి 2023లో విడుదల చేసిన 'ట్రెండ్స్ ఇన్ ఇంటర్నేషనల్ ఆర్మ్స్ ట్రాన్స్‌ఫర్స్, 2023' ప్రకారం, 2019-23 కాలానికి ___________ (దేశం) ప్రపంచంలోనే అగ్రశ్రేణి ఆయుధాల దిగుమతిదారు.**

A. భారత్
B. సౌదీ అరేబియా
C. ఉక్రెయిన్
D. ఫ్రాన్స్

**24. కింది వ్యక్తులలో ఎవరు ఇటీవల (మార్చి '24లో) భారత ఎన్నికల సంఘం (ECI లో కొత్త ఎన్నికల కమిషనర్‌లుగా (ECలు) బాధ్యతలు స్వీకరించారు?**

A. జ్ఞానేష్ కుమార్
B. సుఖ్‌బీర్ సింగ్ సంధు
C. నాగేంద్ర సింగ్
D. రెండూ A & B

**25. ఇటీవల ఏ క్రికెట్ జట్టు (మార్చి '24లో) విదర్భను ఓడించి తమ 42వ రంజీ ట్రోఫీ టైటిల్‌ను గెలుచుకుంది?**

A. హర్యానా

B. సౌరాష్ట్ర

C. కర్ణాటక

D. ముంబై

**26. ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల (మార్చి '24లో) వరి సాగుదారులకు ఇన్ పుట్ సహాయం అందించడానికి 'కృషక్ ఉన్నతి యోజన'ని ప్రారంభించింది?**

A. పశ్చిమ బెంగాల్

B. ఒడిశా

C. ఛత్తీస్‌గఢ్

D. జార్ఖండ్

**27. మార్చి 2024లో, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ (MoHA) అధికారికంగా ప్రతి సంవత్సరం __________ని హైదరాబాద్ విమోచన దినంగా ప్రకటించింది.**

A. 16 ఆగస్టు

B. 17 సెప్టెంబర్

C. 15 మే

D. 17 మార్చి

**28. ఇటీవల (మార్చి '24లో) 71వ మిస్ వరల్డ్ పోటీలో మిస్ వరల్డ్ 2024 టైటిల్‌ను ఎవరు గెలుచుకున్నారు?**

A. క్రిస్టినా పిస్జ్కోవా (చెక్ రిపబ్లిక్)

B. మిరియా లాలాగునా (స్పెయిన్)

C. కరోలినా బిలావ్స్కా (పోలాండ్)

D. టోని-ఆన్ సింగ్ (జమైకా)

**29. మార్చి 2024లో ప్రకటించిన 96వ అకాడమీ అవార్డ్స్ (ఆస్కార్స్ 2024) విజేతలకు సంబంధించి కింద అంశాలలో ఏది సరైనది?**

1) క్రిస్టోఫర్ నోలన్ దర్శకత్వం వహించిన ఒపెన్‌హైమర్ చిత్రం "ఉత్తమ చిత్రం' అవార్డు, 'ఉత్తమ దర్శకుడు' మరియు 'ఉత్తమ నటుడు' సహా ఏడు ఆస్కార్‌లను గెలుచుకుంది.

2) బి) పూర్ థింగ్స్" ఉత్తమ నటి, ప్రొడక్షన్ డిజైన్, మేకప్ & హెయిర్‌స్టైలింగ్ మరియు కాస్ట్యూమ్ డిజైన్‌తో సహా నాలుగు అవార్డులను గెలుచుకుంది.

3) బిల్లీ ఎలిష్ మరియు ఆమె సోదరుడు ఫిన్నియాస్ ఓ'కానెల్ "వాట్ వాజ్ ఐ మేడ్ ఫర్?" కోసం ఉత్తమ ఒరిజినల్ సాంగ్ అవార్డును గెలుచుకున్నారు. బార్బీ చిత్రం నుండి.

A. 1 మాత్రమే

B. 1 &2 మాత్రమే

C. 2 &3 మాత్రమే

D. అన్నీ 1, 2 & 3

**30. ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల (మార్చి '24లో) 'ఇందిరమ్మ ఇండ్లు', ఇళ్లు లేని పేద ప్రజలకు ఇళ్లు అందించడానికి గృహనిర్మాణ పథకాన్ని ప్రారంభించింది?**

A. ఒడిశా

B. తెలంగాణ

C. ఆంధ్రప్రదేశ్

D. మహారాష్ట్ర

**31. మార్చి 2024లో, పనామా ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్ (ISA)లో __________ సభ్యదేశంగా చేరింది.**

A. 80వ

B. 97వ

C. 86వ

D. 90వ

**32. ఫ్రాన్స్‌లోని పారిస్‌లో జరిగిన యోనెక్స్ ఫ్రెంచ్ ఓపెన్ 2024 ఫైనల్స్ లో ఇటీవల (మార్చి '24లో) కింది భారతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారులు పురుషుల డబుల్స్ టైటిల్‌ను గెలుచుకున్నారు?**

A. లక్ష్య సేన్ మరియు శ్రీకాంత్ కిదాంబి

B. సాత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి మరియు చిరాగ్ శెట్టి

C. చిరాగ్ శెట్టి మరియు లక్ష్య సేన్

D. సాత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి మరియు శ్రీకాంత్ కిదాంబి

**33. మార్చి 2024లో, నయాబ్ సింగ్ సైనీ ______ (రాష్ట్రం) 11వ ముఖ్యమంత్రిగా (CM) ప్రమాణ స్వీకారం చేశారు.**

A. మధ్యప్రదేశ్

B. హర్యానా

C. రాజస్థాన్

D. జార్ఖండ్

**34. మార్చి 2024లో, పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (PFRDA) చైర్‌పర్సన్ దీపక్ మొహంతి, ఫైనాన్షియల్ ఇన్ క్లూజన్ కోసం నేషనల్ పెన్షన్ సిస్టమ్ (NPS) వెబ్ అప్లికేషన్‌ను ప్రారంభించారు.**

**NPS వెబ్ అప్లికేషన్‌ను ఏ కంపెనీ అభివృద్ధి చేసింది?**

A. Edelweiss Broking Ltd

B. Karvy Stock Broking Ltd

C. Zerodha Broking Ltd

D. Religare Broking Ltd

**35. మార్చి 2024లో, గుజరాత్‌లోని వడోదర మున్సిపల్ కార్పొరేషన్ (VMC) సస్టెయినబుల్ వాటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం ఆసియాలో మొట్టమొదటి సర్టిఫైడ్ గ్రీన్ మునిసిపల్ బాండ్‌ను జారీ చేయడం ద్వారా రూ. ____________ని సేకరించింది.**

A. 300 కోట్లు

B. 100 కోట్లు

C. 200 కోట్లు

D. 400 కోట్లు

**36. ఏ దేశం ఇటీవల (మార్చి '24లో) నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్ (NATO) కూటమి లో 32వ సభ్యునిగా చేరింది?**

A. కొసావో
B. జార్జియా
C. బెలారస్
D. స్వీడన్

**37. బిల్ & మెలిండా గేట్స్ ఫౌండేషన్‌తో పాటు కింద వాటిలో ఏ సంస్థ ఇటీవల (మార్చి '24లో) గర్భాశయ క్యాన్సర్‌ను నిర్మూలించేందుకు దాదాపు USD 600 మిలియన్లను ప్రతిజ్ఞ చేసింది?**

A. ప్రపంచ బ్యాంకు
B. యునైటెడ్ నేషన్స్ చిల్డ్రన్స్ ఫండ్
C. ప్రపంచ ఆరోగ్య సంస్థ
D. రెండూ A & B

**38. రెండు దేశాల స్థానిక కరెన్సీల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఏ దేశానికి చెందిన సెంట్రల్ బ్యాంక్ ఇటీవల (మార్చి '24లో) రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI)తో ఎంఓయూపై సంతకం చేసింది?**

A. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఆస్ట్రేలియా
B. బంగ్లాదేశ్ బ్యాంక్
C. బ్యాంక్ ఇండోనేషియా
D. బ్యాంక్ ఆఫ్ జపాన్

**39. ప్రిట్జ్‌కర్ ఆర్కిటెక్చర్ ప్రైజ్ 2024కి ఇటీవల (మార్చి '24లో) ఎవరు ఎంపికయ్యారు?**

A. జీన్-ఫిలిప్ వాసల్ (రష్యా)
B. అన్నే లకాటన్ (ఫ్రాన్స్)
C. రికెన్ యమమోటో (జపాన్)
D. డేవిడ్ చిప్పర్‌ఫీల్డ్ (యునైటెడ్ కింగ్‌డమ్)

**40. లక్షద్వీప్‌లోని దక్షిణ ద్వీపమైన మినికాయ్‌లో భారత నావికాదళం (IN) ఇటీవల (మార్చి '24లో) ప్రారంభించిన ఇండియన్ నేవల్ షిప్ (INS) పేరు?**

A. INS ట్రింకట్ B. INS కుంభీర్
C. INS నిశాంక్ D. INS జటాయు

**41. మార్చి 2024లో కేంద్ర పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రి భూపేందర్ యాదవ్ విడుదల చేసిన "భారతదేశంలో చిరుతపులి స్థితి" నివేదిక ప్రకారం, భారతదేశంలో చిరుతపులి జనాభా 2018 నుండి 2022 వరకు _______ పెరిగింది.**

A. 6% B. 8 %
C. 12% D. 5%

**42. 29 ఫిబ్రవరి 2024న కేంద్ర కేబినెట్ ఆమోదానికి సంబంధించి కింది వాటిలో ఏది సరైనది/సరైనవి?**

1) మొత్తం రూ. 76,000 కోట్లతో సెమీకండక్టర్స్ మరియు డిస్ప్లే మాన్యుఫ్యాక్చరింగ్ ఎకోసిస్టమ్ అభివృద్ధి కింద భారతదేశంలో మూడు సెమీకండక్టర్ యూనిట్ల నిర్మాణానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది.

2) కేంద్ర మంత్రివర్గం ప్రధానమంత్రి-సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజనకు ఆమోదం తెలిపింది, ఇది ఒక కోటి ఇళ్లలో రూఫ్‌టాప్ సోలార్ ప్యానెల్స్‌ను ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఉంది, దీని మొత్తం బడ్జెట్ రూ. 75,021 కోట్లు.

3) 12 కీలకమైన మరియు వ్యూహాత్మక ఖనిజాలకు రాయల్టీ రేటును పేర్కొనడానికి గనులు మరియు ఖనిజాల (అభివృద్ధి మరియు నియంత్రణ) చట్టం, 1957కి సవరణను కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది.

A. అన్నీ 1, 2 & 3
B. 1 & 2 మాత్రమే
C. 1 & 3 మాత్రమే
D. 2 & 3 మాత్రమే

**43. కింది వాటిలో ఏ దేశాలు ఇటీవల (ఫిబ్రవరి '24లో) ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO)లో సభ్యులుగా చేరాయి?**

A. యూనియన్ ఆఫ్ ది కొమొరోస్
B. డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ తైమూర్-లెస్టే
C. సావో టోమ్ మరియు ప్రిన్సిపే
D. రెండూ A & B

**44. భారతదేశంలోని ఈశాన్య ప్రాంతంలో జరిగిన 4వ ఎడిషన్ ఖేలో ఇండియా యూనివర్శిటీ గేమ్స్ (KIUG 2023) లో మొత్తం 71 పతకాలతో ఏ విశ్వవిద్యాలయం అగ్రస్థానంలో నిలిచింది?**

A. గురునానక్ దేవ్ యూనివర్సిటీ
B. లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ
C. పంజాబ్ యూనివర్సిటీ
D. చండీగఢ్ యూనివర్సిటీ

**45. ఐక్యరాజ్యసమితి (UN) ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం (WWD) 2024 ప్రపంచవ్యాప్తంగా ఎప్పుడు నిర్వహించబడింది?**

A. 3 మార్చి 2024
B. 1 మార్చి 2024
C. 4 మార్చి 2024
D. 29 ఫిబ్రవరి 2024

**46. ప్రో కబడ్డీ లీగ్ (PKL) సీజన్ 10ని ఇటీవల (మార్చి '24లో) ఏ జట్టు గెలుచుకుంది?**

A. తమిళ్ తలైవాస్
B. బెంగళూరు బుల్స్
C. గుజరాత్ జెయింట్స్
D. పుణెరి పల్టన్

**47. ఫిబ్రవరి 2024లో యునైటెడ్ స్టేట్స్ (యుఎస్) ఛాంబర్ ఆఫ్ కామర్స్ విడుదల చేసిన ఇంటర్నేషనల్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ (IP) ఇండెక్స్ (2024) యొక్క 12వ ఎడిషన్ ప్రకారం, భారతదేశం మొత్తం 38.64% స్కోర్‌తో _______ ర్యాంక్‌ను నిలుపుకుంది. అయితే _______ (దేశం) జాబితాలో అగ్రస్థానంలో ఉంది.**

A. 39వ; యునైటెడ్ కింగ్‌డమ్
B. 42వ; యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా
C. 39వ; ఫ్రాన్స్
D. 42వ; యునైటెడ్ కింగ్‌డమ్

**48. ఇటీవల (ఫిబ్రవరి 24లో) కింగ్ చార్లెస్ III హయాంలో నైట్ కమాండర్ ఆఫ్ ది మోస్ట్ ఎక్సలెంట్ ఆర్డర్ ఆఫ్ ది బ్రిటీష్ ఎంపైర్ (KBE) బిరుదు పొందిన మొదటి భారతీయ పౌరుడిగా ఎవరు నిలిచారు?**
A. సునీల్ భారతి మిట్టల్
B. రాజన్ మిట్టల్
C. రాకేష్ భారతి మిట్టల్
D. శ్రావిన్ మిట్టల్

**49. లోక్‌పాల్ చైర్‌పర్సన్‌గా ఇటీవల (ఫిబ్రవరి '24లో) ఎవరు నియమితులయ్యారు?**
A. అజయ్ మాణిక్రావ్ ఖాన్విల్కర్
B. ప్రదీప్ కుమార్ మొహంతి
C. అర్చన రామసుందరం
D. భరత్ లాల్

**50. ఈ క్రింది వారిలో డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో మొట్టమొదటి మహిళా ప్రధాన మంత్రి ఎవరు?**
A. జుడిత్ సుమిన్వ
B. జీన్-మిచెల్ సామా లుకొండే
C. ఫెలిక్స్ షిసెకెడి
D. ఇతరులు

**51. అదానీ గ్రూప్ ఇటీవల ప్రపంచంలోనే అతిపెద్ద సింగిల్-సైట్ 'రాగి తయారీ కర్మాగారాన్ని ఎక్కడ ప్రారంభించింది?**
A. మహారాష్ట్ర
B. పశ్చిమ బెంగాల్
C. ఉత్తర ప్రదేశ్
D. గుజరాత్

**52. ఇటీవల మరణించిన అప్లైడ్ ఎకనామిక్స్ మార్గదర్శకుడు మరియు నోబెల్ గ్రహీత 'డేనియల్ కాహ్నెమాన్' ఏ దేశానికి సంబంధించినది?**
A. బ్రిటన్
B. ఇజ్రాయెల్
C. జపాన్
D. ఫ్రాన్స్

**53. ఇటీవల చర్చలో ఉన్న 'ఫ్రాన్సిస్ స్కాట్ వంతెన కూలిన సంఘటన ఎక్కడ జరిగింది?**
A. USA
B. బ్రిటన్
C. ఇటలీ
D. జర్మనీ

**54. ఇటీవల, నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ, NIA డైరెక్టర్ జనరల్‌గా ఎవరు నియమితులయ్యారు?**
A. పీయూష్ ఆనంద్
B. సదానంద్ వసంత్
C. రీతు రాజ్ అవస్థి
D. రాజీవ్ కుమార్ శర్మ

**55. ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ 'భారత్ ఎంప్లాయ్‌మెంట్ రిపోర్ట్ 2024' ప్రకారం, భారతదేశంలో చదువుకున్న నిరుద్యోగ యువత ఎంత శాతం మంది ఉన్నారు?**
A. 45.7%
B. 55.7%
C. 65.7%
D. 75.7%

**56. ఇటీవల మరణించిన స్వామి స్మరణానంద ఎవరికి సంబంధించినవారు?**
A. రామకృష్ణ మిషన్
B. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్
C. ఇషా ఫౌండేషన్
D. పతంజలి

**57. ఇటీవల చైనాలోని వరల్డ్ బిలియర్డ్స్ మ్యూజియంలో 'బిలియర్డ్స్ హాల్ ఆఫ్ ఫేమ్'లో ఎవరు చేర్చబడ్డారు?**
A. ఆదిత్య మెహతా
B. పంకజ్ అద్వానీ
C. గీత్ సేథి
D. అనూజా ఠాకూర్

**58. ఇటీవల ఏ హైకోర్టు మదర్సా విద్యా చట్టం 2004ను రాజ్యాంగ విరుద్ధమైనదిగా ప్రకటించింది?**
A. న్యూఢిల్లీ
B. అహ్మదాబాద్
C. పాట్నా
D. అలహాబాద్

**59. ఇటీవల విడుదల చేసిన హురున్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ నివేదిక ప్రకారం, ఆసియా బిలియనీర్ క్యాపిటల్ టైటిల్‌ను కైవసం చేసుకున్న రాజధాని నగరం?**
A. జకార్తా
B. టోక్యో
C. బీజింగ్
D. ముంబై

**60. ఇటీవల భూమిపై అత్యంత రిమోట్ పాయింట్ అయిన 'నెమో'ను చేరుకున్న మొదటి వ్యక్తి ఎవరు?**
A. క్రిస్ బ్రౌన్ B. బీనా అగర్వాల్
C. జేమ్స్ బోయ్స్ D. సునీల్ భారతి మిట్టల్

**61. ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అవార్డ్స్ 2024లో 'ఎయిర్‌లైన్ ఆఫ్ ది ఇయర్'కి ఇటీవల ఎవరు నామినేట్ అయ్యారు?**
A. స్పైస్ జెట్
B. ఇండిగో
C. ఎయిర్ ఇండియా
D. విస్తారా

**62. హిందూ మహాసముద్ర ప్రాంతంలో భారత నావికాదళం ఇటీవల ఏ ఆపరేషన్ నిర్వహించింది?**
A. ఆపరేషన్ గంగా
B. ఆపరేషన్ ఇంద్రావతి
C. ఆపరేషన్ సంకల్ప్
D. ఆపరేషన్ కరుణ

**63. ఇటీవల 148వ ఇంటర్-పార్లమెంటరీ యూనియన్ సమావేశం ఎక్కడ జరిగింది?**
A. అంగోలా
B. స్విట్జర్లాండ్
C. కెనడా
D. దక్షిణాఫ్రికా

**64. ఇటీవల అంతర్జాతీయ ఖగోళ సంఘం ఒక గ్రహశకలానికి ఏ భారతీయుడి పేరు పెట్టింది?**
A. నీరజ్ చోప్రా
B. నరేంద్ర మోడీ
C. జయంత్ మూర్తి
D. సచిన్ టెండూల్కర్

**65.** ఇటీవలే భూటాన్ యొక్క 'ఆర్డర్ ఆఫ్ ది డ్రక్ గ్యాల్పో' అవార్డుతో సత్కరించబడిన మొదటి భూటానీయేతర వ్యక్తి ఎవరు?
A. నరేంద్ర మోదీ
B. రతన్ టాటా
C. రికెన్ యమమోటో
D. శ్రీనివాసన్ స్వామి

**66. రీసబుల్ లాంచ్ వెహికల్ (RLV) LEX 02ని ఏ పేరుతో ISRO విజయవంతంగా పరీక్షించింది?**
A. అగ్నిబాన్
B. సమర్
C. ప్రబల్
D. పుష్పక్

**67. ఇటీవల లెబనాన్ వరల్డ్ టేబుల్ టెన్నిస్ ఫీడర్ టోర్నమెంట్‌లో పురుషుల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకున్న మొదటి భారతీయుడు ఎవరు?**
A. మానవ్ ఠక్కర్
B. సత్యన్ జ్ఞానశేఖరన్
C. మనుష్ ఉత్పలభాయ్
D. శరత్ కమల్

**68. ఇటీవల, పారిస్ ఒలింపిక్ క్రీడల ప్రారంభ వేడుకలో ఏ దేశానికి చెందిన అథ్లెట్లను పరేడ్ ఆఫ్ నేషన్స్‌లో పాల్గొనకుండా IOC నిషేధించింది?**
A. రష్యా
B. బెలారస్
C. ఇజ్రాయెల్
D. A మరియు B రెండూ

**69. కేంద్ర ప్రభుత్వం ఇటీవల వేటిని ధరల స్థిరీకరణ నిధి కిందకు తీసుకువస్తున్నట్లు ప్రకటించింది?**
A. బియ్యం
B. గోధుమ
C. మిల్లెట్
D. A మరియు B రెండూ

**70. స్విస్ సంస్థ IqAir యొక్క గాలి నాణ్యత నివేదిక 2023 ప్రకారం, ప్రపంచంలో అత్యంత కలుషితమైన రాజధాని ఏది?**
A. కొలంబో
B. ఇస్లామాబాద్
C. ఢాకా
D. న్యూఢిల్లీ

## సమాధానాలు

| | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | A | 11 | D | 21 | B | 31 | B | 41 | B | 51 | D | 61 | B |
| 2 | D | 12 | B | 22 | B | 32 | B | 42 | A | 52 | B | 62 | C |
| 3 | C | 13 | C | 23 | A | 33 | B | 43 | D | 53 | A | 63 | B |
| 4 | B | 14 | A | 24 | D | 34 | C | 44 | D | 54 | B | 64 | C |
| 5 | C | 15 | D | 25 | D | 35 | B | 45 | A | 55 | C | 65 | A |
| 6 | A | 16 | D | 26 | C | 36 | D | 46 | D | 56 | A | 66 | D |
| 7 | A | 17 | A | 27 | B | 37 | D | 47 | B | 57 | B | 67 | B |
| 8 | C | 18 | A | 28 | A | 38 | C | 48 | A | 58 | D | 68 | D |
| 9 | A | 19 | B | 29 | D | 39 | C | 49 | A | 59 | D | 69 | D |
| 10 | C | 20 | C | 30 | B | 40 | D | 50 | A | 60 | A | 70 | D |

# TS SI ఫలితాలలో 116 ఉద్యోగాలతో IACE ప్రభంజనం

## ఎవ్వరికీ అందనంత ఎత్తులో...

| Name | Reg No | Zone | Post | Batch | D.O.E |
|---|---|---|---|---|---|
| PANDLA NAGARAJU | 1037116 | SURYAPET | DEPUTY JAILOR | OFFLINE FC | JAN 21st 2021 |
| DUDI KAVERI | 1157389 | Charminar, HYD | CIVIL SI | OFFLINE TS | MAR 11th 2023 |
| M KIRAN NANDITHA | 1284124 | Charminar, HYD | CIVIL SI | OFFLINE FC | FEB 21st 2021 |
| LENDUGURE MADHUKAR | 1100588 | Kaleshwaram | CIVIL SI | SCHOLARSHIP TS | MAY 15th 2022 |
| BURIGARI NAVEEN KUMAR | 1118769 | Charminar, HYD | AR SI | OFFLINE TS | NOV 14th 2022 |
| DAMARLA SAI SANDEEP | 1349821 | Charminar, HYD | CIVIL SI | OFFLINE FC | FEB 24th 2021 |
| NANDYALA NOELRAJ | 1264671 | Yadadri | CIVIL SI | ONLINE FC | JUN 22nd 2022 |
| MANKALA SUNIL KUMAR | 1062843 | Charminar, HYD | AR SI | OFFLINE TS | NOV 15th 2022 |
| BADAVATH HARI KRISHNA | 1424751 | Bhadradri | CIVIL SI | PRE FINAL TS | MAR 25th 2023 |
| IRENI AGASYA BHARGAVA GOUD | 1185053 | Rajanna | CIVIL SI | ONLINE TS | OCT 8th 2022 |
| KISHAN PATEL | 1063005 | Bhadradri | Deputy Jailer | OFFLINE FC | NOV 13th 2022 |
| UPPU RAKESH | 1109340 | Charminar, HYD | CIVIL SI | OFFLINE FC | SEP 16th 2021 |
| K MAHESH | 1213749 | Charminar, HYD | CIVIL SI | SCHOLARSHIP TS | MAY 15th 2022 |
| ZILLA RAJENDER | 1423637 | Bhadradri | CIVIL SI | YAGNAM | FEB 15th 2021 |
| RATHOD VINOD | 1114944 | Charminar, HYD | CIVIL SI | YAGNAM 2.0 | OCT 31st 2022 |
| MOHAMMED MOHSIN SHAREEF | 1091198 | Yadadri | CIVIL SI | OFFLINE TS | OCT 19th 2023 |
| PONNALA GOVARDHAN | 1130158 | Badradri | CIVIL SI | OFFLINE TS | JAN 26th 2022 |
| JAKKULA MAHESH | 1299348 | Kaleshwaram | CIVIL SI | SCHOLARSHIP TS | MAY 15th 2022 |
| KONDA SURESH | 1115797 | Badradri | CIVIL SI | YAGNAM 2.0 | OCT 19th 2021 |
| MARELLA MOUNIKA | 1207427 | Yadadri | CIVIL SI | YAGNAM 2.0 | OCT 19th 2021 |
| CHADA SAMATHA | 1423177 | Yadadri | CIVIL SI | PRE FINAL TS | OCT 19th 2021 |
| PATLORI RAGHAVENDRA | 1199699 | Rajanna | CIVIL SI | ONLINE TS | SEP 30th 2022 |
| BANOTHU VENKANNA | 1171396 | Bhadradri | CIVIL SI | ONLINE TS | MAR 9th 2022 |
| K BHASKAR | 1305407 | JOGULAMBHA | CIVIL SI | YAGNAM 2.0 | MAR 11th 2023 |
| DASI LIKHITHA | 1304321 | Charminar, HYD | CIVIL SI | OFFLINE FC | FEB 21st 2021 |
| ANAMALLA RAMESH | 1014207 | Charminar, HYD | TSSP SI | INTENSIVE BATCH ONLINE | MAY 24th 2022 |
| VEMULA LAXMAN | 1235735 | Rajanna | CIVIL SI | SCHOLARSHIP TS | MAY 15th 2022 |
| MANDALA ANIL KUMAR | 1075358 | Kaleshwaram | CIVIL SI | OFFLINE TS | JAN 4th 2022 |
| VEMPATI PAVAN | 1078512 | BHADRADRI ZONE-4 | CIVIL SI | YAGNAM 2.0 | OCT 19th 2022 |
| LINGALA DILEEP | 1104664 | Bhadradri | CIVIL SI | INTENSIVE BATCH | JUN 15th 2022 |
| PAWAR SHIREESHA | 1198516 | RAJANNA | CIVIL SI | INTENSIVE BATCH | OCT 12th 2022 |
| BANDARU YELLAKRISHNA | 1114804 | Charminar, HYD | CIVIL SI | SCHOLARSHIP TS | MAY 15th 2022 |
| KAVALI SAI KRISHNA | 1060541 | Charminar, HYD | CIVIL SI | INTENSIVE BATCH | SEP 22nd 2022 |
| ROHITH GUNDRAPALLY | 1028354 | Bhadradri | CIVIL SI | OFFLINE TS | JAN 17th 2023 |
| KURMA NAVEEN CHANDRA | 1120187 | Rajanna | CIVIL SI | PRE FINAL TS | MAR 25th 2023 |
| MACHENENI SIVA RAMAKRISHNA | 1108392 | Bhadradri | CIVIL SI | SCHOLARSHIP TS | MAY 15th 2022 |
| MD FAISAL AHMED | 1320331 | Yadadri | CIVIL SI | OFFLINE TS | JAN 23rd 2023 |
| MOOD AJAY | 1086244 | Basara | CIVIL SI | OFFLINE TS | JAN 17th 2023 |
| KADAMONI SHIVA | 1171155 | Charminar, HYD | CIVIL SI | YAGNAM 2.0 | OCT 19th 2021 |
| KASTHURI BIKSHAPATHI | 1426198 | Charminar, HYD | SFO SI | OFFLINE TS | JAN 25th 2023 |
| NEELAKANTAM MAHESH | 1095990 | Yadadri | AR SI | OFFLINE TS | NOV 19th 2022 |
| GADDAM VAMSHIKRISHNA | 1164273 | Charminar, HYD | CIVIL SI | OFFLINE TS | OCT 24th 2022 |
| RAJU RATHOD | 1115233 | Charminar, HYD | CIVIL SI | OFFLINE TS | JAN 5th 2023 |
| TALLURI KOTESWARARAO | 1146795 | Bhadradri | CIVIL SI | OFFLINE TS | NOV 14th 2022 |
| CHILUVERU ROHITH | 1299512 | Bhadradri | CIVIL SI | OFFLINE TS | JAN 17th 2023 |
| MD KHAJAMAINOODIN | 1393028 | Charminar, HYD | CIVIL SI | OFFLINE FC | FEB 24th 2022 |
| MOHD KAREEM | 1552628 | Bhadradri | CIVIL SI | ONLINE TS | JAN 1st 2023 |
| PEGADAPALLY KOTESHWAR | 1173305 | Charminar, HYD | CIVIL SI | YAGNAM | DEC 1st 2022 |
| KODELA SATHYANARAYANA | 1112395 | XXXXXX | TS SPF SI | OFFLINE FC | DEC 9th 2022 |
| SATLAPALLY POOJA | 1374312 | Basara | CIVIL SI | PRE FINAL TS | MAR 25th 2023 |
| M SAI VIGNESH | 1042559 | Charminar, HYD | CIVIL SI | OFFLINE TS | MAR 16th 2023 |
| GUNTI ARUN KUMAR | 1184667 | Rajanna | CIVIL SI | SCHOLARSHIP TS | MAY 15th 2022 |
| N VENUGOPAL | 1095014 | Jogulambha | CIVIL SI | SCHOLARSHIP TS | MAY 15th 2022 |
| DARA VENU | 1051338 | Charminar, HYD | CIVIL SI | OFFLINE FC | OCT 22nd 2022 |
| BANOTHU MOUNIKA | 1102235 | Bhadradri | CIVIL SI | OFFLINE FC | JAN 27th 2023 |
| MEGHAVATH RAMU | 1285433 | Yadadri | AR SI | ONLINE TS | JAN 3rd 2023 |
| ANANTHAGIRI MADHU | 1262290 | Bhadradri | CIVIL SI | SCHOLARSHIP TS | MAY 15th 2022 |
| KANNEBOINA SATHISH | 1300288 | Yadadri | CIVIL SI | YAGNAM 2.0 | OCT 19th 2022 |
| SHAIK ZUBER | 1070467 | Basara | CIVIL SI | OFFLINE TS | JAN 26th 2023 |
| B RAGHU BABU | 1110671 | Bhadradri | CIVIL SI | OFFLINE FC | MAR 9th 2022 |

"మీ విజయంలో
భాగస్వాములమైనందుకు గర్వపడుతున్నాము"



**మీ VINAY SIR**

MIND CALCULATION GURU

*FOUNDER & CHAIRMAN, IACE*

# BEST COACHING CENTRE FOR

## BANK
POs
Clerks

## SSC
CGL
CHSL

## RRB
TECH
NON-TECH

## S.I / కానిస్టేబుల్

- 24/7 Study Hall & Computer Lab
- Topic Wise Daily Tests
- 500+Hours Class Room Training
- Daily Home Assignments

# IACE
Indian Academy of Competitive Exams Pvt. Ltd.
(An ISO 9001 : 2015 Certified Institute)

9533 200 400 www.iace.co.in Toll Free No: 1800-270-9975

BRANCHES

| AMEERPET | DILSUKHNAGAR | KPHB | NELLORE | VIZAG | TIRUPATI | RAJAHMUNDRY |
|---|---|---|---|---|---|---|
| 97000 77411 | 97000 77422 | 89789 48855 | 97000 77433 | 91000 61891 | 9160 905 905 | 97049 55833 |